ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక.

కాకినాడ.

రెండు నెలల కొకసారి ప్రకటింపఁబడును.

సంపుటము ౧౯	ప్రమోదూతనామసంవత్సరము. శ్రావణభాద్రపదమాసములు.	సంచిక 3

పాలకురికి సోమనాథకవి; కులగోత్రప్రశంస.

—: బండారు తమ్మయ్యగారు, కాకినాడ. :—

ఉ. తేనియసోనలం జిలుకు తేటగు జాను తెనుంగుఁబల్కులన్
పీనులఁ దన్పు కబ్బముల నిక్కపు దేసి తెనుంగుఁగైతకుం
బ్రాణము వోసినట్టి బుధవంద్యుని శ్రీ బసవేశచింతనా
సూనృతచిత్తుఁ బాల్కురికి సోమకవీంద్రుని సంస్మరించెదన్.

మహాకవు లేకులమువా రయినను నేకాలమువా రయినను దేశకాల పాత్రవిభేదము లేక సర్వత్ర పూజింపఁబడుచుందురు. విదేశీయులగు షేక్స్పియ రాదులనే, వారి కవితాగౌరవమును బట్టి మనము పూజించునప్పుడు మనదేశీయకవులను గులవిభేదముతో నిమిత్తము లేకుండ మన మారాధించుట కభ్యంతర ముండరాదు. కవితారసజ్ఞులకుఁ గవుల కులము కాలము మొదలగు విషయములఁ గూర్చిన చర్చ లనావశ్యకములు. కొందఱ కది తలకంటగింపుగఁ గూడ నుండును. కాని "చరిత్ర చరిత్రకొఱకే" యను సూత్రము ననుసరించి చరిత్రాభిజ్ఞు లిట్టి చర్చలను గూడ నవసరముగనే పాటింతురు. వాని ప్రయోజనము చరిత్రోపయోగమాత్రమే యనుట నిక్కువము.

పాలకురికి సోమనాథుఁడు నన్నయకుఁ దిక్కనకు మధ్యకాలమునఁ బది రెండవశతాబ్దియందు వెలసిన ప్రఖ్యాతాంధ్రకవి. తెలుంగుకవిత జీవకళ నిక్కమయిన తెలుఁగుఁబలుకుబడులలోనే కల దని తలంచి, నన్నయ మార్గమునకు

వన్నియ వెట్టుచు జాను తెనుంగును దన కబ్బముల జాలువార్చి జాతీయకవితానిర్మాణమునకయి తిక్కనాదిమహాకవులకు మార్గమును దీర్చినవాఁడీ మహనీయుఁడే యనుట సత్యదూరము కాఁజాలదు. కాని యీతని కవితాప్రాశస్త్యము నాంధ్రలోక మిప్పు డిప్పుడించుక గ్రహించుచున్నదే గాని కొన్ని సంవత్సరముల క్రిందటివఱకీతఁ డించుమించుగ విస్మృతకవిగనే యుండె ననుట యబద్ధము కాదు. శ్రీవీరేశలింగముపంతులుగారీతనిని గవులచరిత్రమున కెక్కించినను, నీతని కవితాగౌరవము నొకించుకయు నుగ్గడింపరయిరి. శ్రీసీతారామాచార్యులుగారీతనిని సామాన్యకవులఁ బోలెఁ దమ నిఘంటువులో నయిదవతరగతిలోఁ జేర్చిరి. వేరికి మాత్రము పేర్కొన్నను వీరును వీరినింబోలు నితరులును నీతని గ్రంథములను సమగ్రముగ సవిమర్శముగఁ బరికించినట్లు కానరాదు. ఇందులకుఁ గారణములు లేకపోలేదు. ఈతఁడు వీరశైవుఁడు. ఈతని ప్రధాన గ్రంథములగు బసవపురాణ, పండితారాధ్యచరిత్రము లన్ననో, నేఁడాంధ్రదేశమునం దత్యంతదీనదశయందున్న వీరశైవమతమునకు సంబంధించినవి. అందునను నాంధ్రవాఙ్మయమున రానురాను నిరసనమునకు గుఱియైన ద్విపదయందుఁ గూర్పఁబడినవి. అవియైనను సరిగఁ బరిష్కరింపఁబడక యెప్పుడో యొకపరి గ్రంథ మచ్చుపడినఁ జాలు ననెడి యే వీరశైవమతాభిమానులచేతనో తప్పులతడికలుగ దరిద్రంపుఁ గాగితములపయి ముద్రింపఁబడినవి. ఇన్ని యొకచోఁ గూడినపు డీతఁడు నీతని కావ్యములు వెనుకఁ బడుటలో నబ్బురమేమి ?

ఈపరిస్థితుల నాలోచించి యీతని జీవితాదికమును గూర్చి నాకుఁ దెలిసిన విషయములను వివరించుచు, నీతని కవితాపాండిత్యవిశేషాదులను బ్రకటించుచు, నీతని బసవపురాణపండితారాధ్యచరిత్రాదులను జక్కగఁ బరిశోధించి పరిశుభ్రముగఁ బ్రకటించి వ్యాప్తికిం దెచ్చు నావశ్యకతను హెచ్చరించుచు, ఆంధ్రపత్రిక దుందుభిసంవత్సరాది సంచికలో నొక వ్యాసమును బ్రకటించి యుంటిని. దానిపయి నాంధ్రపత్రికాధిపతులు శ్రీదేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావుపంతులుగా రభిమానించి, బసవపురాణమును బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారిచేఁ బరిష్కరింపించి వారి విపులపీఠికతోఁ దమ యాంధ్రగ్రంథమాలలోఁ బరిశుభ్రముగఁ బ్రకటించి యాంధ్రసారస్వతమునకు మహోపకార మొనర్చిరి. శ్రీవారి ప్రయత్నమువలననే పం

డితారాధ్యచరిత్రము గూడ నిట్లే త్వరలో వెలువడు నని తెలియుట కెంతయు సంతసించుచున్నాను.

దుందుభిసంచికయందలి నాపూర్వోక్తవ్యాసములో నేను వ్రాసిన విషయములు చాలవఱకు జనానుమోదమును గాంచినను సోమనాథుని కులగోత్రములఁ గూర్చిన సంగతులు మాత్ర మించుక సంచలనము గలిగించుట శోచనీయము. సోమనాథుఁడు బ్రాహ్మణుఁ డని కొందఱు, ఆరాధ్యబ్రాహ్మణుఁ డని కొందఱు, జంగముఁ డని మఱికొందఱు లోకమునఁ దలంచుచుండిరి. అతఁడు బ్రాహ్మణుఁడు గాని యారాధ్యబ్రాహ్మణుఁడు గాని కాక, సహజవీరశైవుఁ డగు జంగముఁ డయి యుండు నని నాకుఁ దోఁచిన ప్రమాణములతో నేను నిరూపించి యుంటిని. అందుఁ గూర్చి విమర్శించుచు శ్రీనాగేశ్వరరావు పంతులుగారు తాము ప్రకటించిన వృషాధిపశతకపీఠికలో సోమనాథుఁడు మొదట నారాధ్యబ్రాహ్మణుఁడుగఁ బుట్టి తరువాత జ్ఞానము హెచ్చిన కొలఁది బసవేశ్వరుని వలె జంగములలోఁ గలిసి పోయియుండు నను నభిప్రాయమును దెల్పిరి. బసవపురాణపీఠికలో శ్రీప్రభాకరశాస్త్రిగారు నా నిర్ణయమును బూర్తిగ నిరసించుచు సోమనాథుఁ డాజన్మము బ్రాహ్మణుఁడుగనే యుండె నని నిశ్చయించిరి. అయినను నాయభిప్రాయము నామోదించిన పండితులు గూడ లేకపోలేదు. సికింద్రాబాదు హైస్కూలుపండితులు బ్రహ్మశ్రీ పెదగాడ గంగాచార్యులుగారు సోమనాథుని బ్రాహ్మణకవిగఁ దలంచువారు, నేఁజూపిన ప్రమాణముల గ్రహించి యిఁకనయిన నట్టి యభిప్రాయమును వదలు కొందురు గాక యని సమదర్శిని పత్రికలో నొకవ్యాసమున లోకమును హెచ్చరించి యున్నారు. "పండితులు చరిత్రాంశముల నిర్ణయమునందు కులాభిమానమును విడిచి సత్యాభిమానమును బూని సోమనాథుని కులగోత్రముల నిర్ణయించుట సమంజసము." అని శ్రీనాగేశ్వరరావుపంతులుగారు తమ విమర్శనము చివర నుపదేశవాక్యములఁ బలికి యున్నారు. పంతులుగారి హెచ్చరికనే లోకమునకు నేనుగూడ నొనర్చుచు సత్యనిర్ణయమునకై ప్రయత్నించు పండితులయుపయోగార్థము ప్రతివిమర్శనాంశములపయి నాకుఁ దోఁచిన సమాధానములను మనవిచేయుచున్నాను.

సోమనాథుఁడు జంగముఁ డనుటకు నావ్యాసములో నే నుదాహరించిన ప్రధానప్రమాణములు:—

(1) వీరశైవమతస్థాపకు లగు పంచాచార్యులకును దచ్ఛిష్యపరంపర కుం జెందు జంగములకు లింగాయతులకు గోత్రకర్తలుగా సుప్రభేదాదిశివాగమములలోఁ జెప్పఁబడిన వృష, నంది, భృంగి, వీర, స్కంధులను నయిదుగురిలో మూఁడవవాఁడగు భృంగిని (భృంగిరిటి) దన గోత్రకర్తగా సోమనాథుఁడు తన యనుభవసారములో,

క. భృంగిరిటిగోత్రుఁడను గురు,లింగతనూజుండ శివకులీనుఁడ దుర్వ్యా
సంగవివర్జితచరితుఁడ, జంగమలింగప్రసాద సత్ప్రాణుండన్.

అను పద్యమున వర్ణించి తాను శివకులీనుఁడ నని చెప్పుకొనుట-మఱియు నీతని ప్రశిష్యకోటిలోఁ జేరిన పిడుపర్తి సోమనాథాదులు "భృంగిరిటిగోత్రసంభవ'' యని యీతనిని దమకృతులలో సంబోధించుట-

(2) జంగముఁడగు బెలిదేవి వేమనారాధ్యుని మనుమని శిష్యుఁడ నని సోమనాథుఁడు పండితారాధ్యచరిత్రమునఁ జెప్పికొనుటయు, జంగమకులజులగు పిడుపర్తి సోమనాథాదు లీతనిని దమకులగురువుగా వర్ణించు కొనుటయు-

(3) బ్రాహ్మణుల నీతఁడు తన గ్రంథములలో, ప్రాటిమాల లని, పచ్చిమాల లని, కర్మచండాలు రని యతినీచముగ నిరసించుటయు, కొందఱు బ్రాహ్మణులుకూడ నీతనిని సమానార్థకముగ నట్లే పతితుఁ డని నిందించినట్లు పిడుపర్తి సోమన తన పద్యబసవపురాణావతారికలో నుగ్గడించుటయు-

శివుని పంచముఖములనుండి యుద్భవించిన పూర్వోదాహృతు లగు వృషనందీశ్వరాదు లయిదుగురే యనాదినుండియు వీరశైవమతస్థు లగు జంగములకు లింగాయతులకు గోత్రాధికారులుగా వ్యవహరింపఁబడుచున్నారు. ఈ గోత్రవ్యవహారము వీరిలోనే గాని మ తెవ్వరియందును గానరాదు. బ్రాహ్మణులు నారాధ్యబ్రాహ్మణులు నాఁటికి నేఁటికిఁగూడ గౌతమభారద్వాజాది ఋషీశ్వరులనే తమగోత్రకర్తలఁగా వ్యవహరించుకొనుచున్నారు.

సోమనాథుని కులగోత్రనిర్ణయమున కత్యంతోపయోగకర మగు నయి పద్యవిషయమున శ్రీ ప్రభాకరశాస్త్రిగారు చెప్పినసమాధానము పూజ్యము. సోమనాథుఁడు స్వయముగాఁ జెప్పికొన్న కులగోత్రప్రశంసను గూర్చి నేను జూపిన యీముఖ్యప్రమాణమును జల్లఁగా జాఱవిడిచి శాస్త్రిగా రావిషయమున మౌనము భజించిరి. ముఖ్యవిషయములయెడ మౌనభావము పూని తక్కిన స్వల్పసంగతులఁ గూర్చి యాఱు నంటక సోఁకను ముట్టక యేదియో

యిచ్చవచ్చినట్లు వ్రాసి సమాధానసంతృప్తినందుటలో శాస్త్రిగారి నైపుణ్యమగణ్యము. మఱియు ననుభవసారమును బూర్తిగఁ జదివియుండియుఁ దత్పద్యములఁ గొన్నింటిఁ దమపీఠికలో నుదాహరించియు, అందుండి పయి పద్యమును జూపిన నావ్యాసమును లెస్సగఁ జదివియుండియు "సోమనాథుఁడు బ్రాహ్మణుఁ డయినను శివదీక్షితుఁడగుటచేఁ దన కులగోత్రాదికమును జెప్పుకొనఁడయ్యెను" అను వాక్యమును వ్రాయుటకుఁగూడ వెనుదీయ రయిరి. పయిగా నాతఁడు కులగోత్రాదికము చెప్పుకొనని కారణమున నాతని జంగముఁ డని సాధింప నెంచితి నని నన్నాక్షేపించుచు, "సోమనాథుఁడు బ్రాహ్మణుం డయినను దీక్షితులసంప్రదాయము చొప్పున జన్మగోత్ర సూత్రాదికములను జెప్పుకొనక పోయెను; ఇతరవిధముల నాతని బ్రాహ్మణత్వము ప్రవ్యక్తమగుచున్నను నీయసమర్థసాధనమును గొని యాతఁడు బ్రాహ్మణుఁడు కాఁ డనుట యుక్తమా?" అనెడి యసంబద్ధవాక్యములఁగూడ లిఖించిరి. సోమన తనకులగోత్రాదికమును జెప్పుకొన లేదనియు నందుచే నాతఁడు జంగముఁ డని తలంపవలయు ననియు నే నెచ్చటను జెప్పియుండ లేదు. శాస్త్రిగారు మెల్లగ జాఱవిడిచి తమపీఠికలో వానిని గప్పిపుచ్చిరి, గాని, సోమనాథుఁడు తనకులగోత్రములఁ జెప్పికొనకేమి? జంగమకులజు లనాదినుండియుఁ జెప్పుకొనురీతినే తానుగూడ శివకులీనుఁడ నని భృంగిగోత్రుఁడ నని చెప్పుకొనియే యున్నాఁడు. ఇఁక నేమి కావలయును? అతని బ్రాహ్మణత్వమును బ్రవ్యక్తమొనర్చు నని శాస్త్రిగారు చెప్పెడి యీ యితరవిధముల పటుత్వమునుగూడఁ బాఠకులు ముందు చిత్తగింపఁగలరు.

అనుభవసారమునుండి శాస్త్రిగా రుదాహరించిన,

క. భవిలో శివదీక్షితులగు, శివభక్తులపూర్వజాతిఁ జింతించుట రౌ
రవనరకభాజనం బా,శివుఁ బాషాణంబుఁ గాఁగఁ జింతించు క్రియన్.

మున్నగు పద్యములభావము వీరశైవదీక్షను గ్రహించిన యితరమతస్థుల విషయమున, యతీశ్వరులందుఁ బూర్వాశ్రమవిషయములఁబోలె, వారి పూర్వమతవిషయకకులగోత్రములఁ జింతించుట తగ దనుటయే గాని, వే ఱొకటి కాదు. అట్లు క్రొత్తగ నీమతమునఁ జేరువారికి వారిదీక్షాగురువులు పంచాచార్యపీఠములలో వేనికిఁ జెందుదురో యాపీఠస్థుల గోత్రాదికమే సంక్రమించును. అనఁగా శిష్యులందఱు గురులింగతనూజులే కావున వారి కాగురుగోత్రమే వ్యవహరింపఁబడును. ఇది యీ మతాచారవ్యవహారము. సహజ

వీరశైవులకన్ననో వారికి వంశపారంపర్యముగ వచ్చు పూర్వోదాహృతగోత్ర వ్యవహారమే కలిగియుండును.

శాస్త్రిగారు వీరశైవము బసవేశ్వరోపజ్ఞమే గాని ప్రాచీనము గాద నియు లింగాయతులు జంగములు నను వా రాతని తరువాత వెలసిన వారే కాని తత్పూర్వ మున్నవారు కా రనియు నట్టి యపభ్రమలకు లోనయి యీ బసవపురాణపీఠికలో బహుప్రమాదములపాలయి వీరశైవమతవిషయముల నతివిపరీతముగ నిచ్చవచ్చినట్లు లిఖించి వైచిరి. పూర్వవీరశైవమతగ్రంథము లు వేనిని జూడకున్నను నెట్టివారయినను వీరశైవోత్కర్షప్రాచీనత్వములను బహు శ్రుతిస్మృత్యాదిప్రమాణములతో నముగ్గునకుఁ బ్రతిపాదించు సోమ నాథుని గ్రంథములను జదివిన మాత్రముననే వానిని సులభముగాఁ గ్రహింపఁ గల్గుదురు. కాని శాస్త్రిగారి కట్లు గోచరింపక పోవుట శోచనీయము. వీర శైవమునకుఁ బ్రధానాంగము లింగధారణ మని యంగీకరించి, తెలుఁగునాఁటి యారాధ్యులు వీరశైవులు కా రని, వారి పూర్వులు లింగధారులు కా రని, కృష్ణదేవరాయలకుఁ బూర్వము బ్రాహ్మణులలో లింగధారణ ముండె ననుట కాధారములు మృగ్యమనియు సిద్ధాంతమును నెలకొల్పి, సోమనాథుని బ్రా హ్మణుఁడని చెప్పుచు వీరశైవ దీక్షితుఁ డని యుగ్గడించిరి. కృష్ణరాయలకుఁ బూర్వము బ్రాహ్మణులలో వీరశైవము (లింగధారణము) లేనప్పుడు, సోమ నాథుఁడు బ్రాహ్మణుఁడయినచో వీరశైవదీక్షితుఁడగుట యెట్లు పొసంగునో? ఇట్టి స్వవచనవ్యాఘాతములు వీరి పీఠికలో ననేకములు. వీరు వ్రాసిన వీర శైవ మతవిషయక ప్రశంసను విమర్శించుట కిది యదను గాదు, దానిని శైవ రహస్యబోధిని (సం 5 సం॥ 1, 2, 3) లోఁ దత్సంపాదకులు శ్రీముదిగొండ నాగలింగశాస్త్రిగారు కొంతవఱకు విమర్శించి వీరశైవమతప్రాచీనత్వమును నిరూపించిరి. వారు విడిచిన యితరవిషయములఁ గూర్చి కూడ విమర్శించుచు నేఁ బ్రాయు మతవిషయక వ్యాసము లితరత్ర చిత్తగింపఁదగును.

బసవేశ్వరుఁడు వీరశైవమతస్థాపకుఁడు కాఁడు. అట్లని యేవీరశైవ గ్రంథములు నుగ్గడించి యుండలేదు. బసవపురాణమునఁ గూడ నందుల కెట్టి యాధారములును లేవు. జంగములు, లింగాయతులు బసవేశ్వరునకుఁ బూ ర్వమే యుండి యున్నారు. బసవేశ్వరుఁడు బ్రాహ్మణుల యింటఁ బుట్టి, జంగ ములకు శిష్యుఁడయి వీరశైవమతమునఁ గలిసి, కొన్ని నూత్నసంస్కారముల

వెలయించి మతమును సత్వరముగ విస్తరింపఁజేసిన మతోద్ధారకుఁడగు మహాభక్తుఁడే గాని తన్మతస్థాపకుఁడు మాత్రముకాఁడు. అసలు వీరశైవమతస్థాపకులు పైని జెప్పిన వృషనందీశ్వరాదులే. వారి సంతతివారే పంచాచార్యులు. వారు యుగభేదముల ననుసరించి నామభేదములతో వెలయుచున్నారు. కలియుగమున వారివ్యవహారనామములు (1) రేవణసిద్ధ (రేణుకాచార్య) (2) మరుళసిద్ధ (3) ఏకోరామ (4) పండితారాధ్య (పండితత్రయములోని వాఁడుకాఁడు) (5) విశ్వారాధ్య, అనునవి వీరి పీఠము లిప్పుడు క్రమముగ (1) కొలనుపాక (కొంతకాలమయి బాలేహాళికెఁదరలింపఁబడినది) (2) ఉజ్జని (బళ్లారి మండలములో నున్నది) (3) కేదారము (4) శ్రీశైలము (5) కాశి యను క్షేత్రములందు నెలకొని యున్నవి. సమస్తవీరశైవప్రపంచమునకు నివియే యాచార్యపీఠములు, అను ముఖ్యవిషయములమాత్ర మిచ్చట స్థూలముగఁ దెలుపుచున్నాను.

ఇఁక నీగోత్రప్రశంసావిషయమున శ్రీనాగేశ్వరరావుపంతులు గారు చెప్పిన సమాధానములు చిత్తగింపుఁడు.

"వీరశైవమతస్థులగు జంగములకును లింగాయతులకును గోత్రాధికారులు-బ్రాహ్మణులకు నారాధ్యబ్రాహ్మణులకు వలె గౌతమభారద్వాజాదిమునీశ్వరులు కాక శివుని ముఖములనుండి యుద్భవించిన వృష నందీశ్వర భృంగి (భృంగిరిటి)వీరస్కందులు అయి యున్నారు." అని వ్యాఖ్యానము చేయుచు సోమనాథుఁడు జంగముఁడని తమ్మయ్యగారు సమర్థించిరి. ఆరాధనసమయము నందు "ఓం ఓం శ్రీ నందిభృంగిరిటి వీరక వీరభద్రచండేశ్వర ప్రమథముఖ్య మహాగణేభ్యః...నమోమహద్భ్యః" అని చెప్పుటవలనను భృంగిరిటి గోత్రము జంగమకులనిర్ణయమును జేయఁజాలదు...సోమనాథుఁ డారాధ్యబ్రాహ్మణ కుల జుఁడుగఁ బుట్టినను కాలక్రమమునను అనుభవసారమును వ్రాసిన కాలమునకు బ్రాహ్మణకులగోత్రమోహమును వదలి శివభక్తుఁడై బసవకులమును బసవగోత్రమును స్వీకరించి ప్రమథగణపర మయిన భృంగిరిటిగోత్రమును స్వీకరించినటు లూహింపఁదగియున్నది." జంగములవలెనే యారాధ్య బ్రాహ్మణు లిష్టలింగమును ధరించి శివపూజ యొనర్తురు, కావునఁ దత్పూజాసమయమునఁ బ్రమథగణములను బేర్కొనవలసి యట్లొనర్చినంత మాత్రమునఁ దద్గోత్రజులు కానేరరు గదా. ఈ ప్రమథు లయినను నందులు గోత్రకర్తలు కారు. చండేశ్వరా

దుల నరయుఁడు, జంగములును నారాధన సమయముల-

శ్లో. దుర్వాస కశ్యప విరించి మృకండుపుత్ర
దేవేంద్ర బాణ హరిశక్తి దధీచి రామ
శ్రీ వామదేవకవికుంభజ గౌతమాదీన్
పుణ్యా నిమాన్ పరమపాశుపతాన్ స్మరామి॥

అని పరమశివభక్తులుగా గౌతమభారద్వాజాదిమునీశ్వరులనుగూడ స్మరింతురు. అంతమాత్రమున వారి నాఋషి గోత్రజులుగా సంభావింపఁదగునా? భారద్వాజగోత్రుఁడ నని చెప్పికొనిన శ్రీనాథుని నిట్టి యుక్తితో జంగములె వ్వరైనఁ దమకులజుఁడని వాదించిన లోకమంగీకరించునా. శివపూజాదికధర్మములు జంగములకు నారాధ్యబ్రాహ్మణులకు నించుమించుగ సమానము లయినను గోత్రవ్యవహారవిషయమున నిరువురకు విలక్షణత్వ మనుస్రుతముగ వచ్చుచునే యున్నది. కావున బంతులుగారు చెప్పిన యుక్తి నిలువఁ దగినది కా దని వేఱ చెప్పనక్కఱలేదు. ఇఁక వారి రెండవయుక్తి సోమనాథుఁడు మొదటఁ దన యితర గ్రంథములలో ఋషిగోత్రాదికమును జెప్పికొని యున్నచో గ్రాహ్యమగునే కాని యది లేనప్పుడు నిరుపయుక్తమే. సోమనాథుఁడు తన గోత్రాదికము నొక్క యనుభవసారముననే విస్పష్టముగఁ జెప్పి కొనినాఁడు గాని తక్కిన కృతులలో మఱెచ్చటను జెప్పి యుండలేదు. పండితారాధ్యచరిత్రములో "బసవనిపుత్త్రుండ బసవగోత్రుండ" ఇత్యాదికముగఁ జెప్పికొన్న వాక్యము లన్నియు బసవేశ్వరునందలి భక్తిపారవశ్యముననే గాని యాతనితో నాయా సంబంధములుండి కాదనియు నాతఁ డసలు బసవనికి సమకాలీనుఁడే కాఁడనియు నా మొదటివ్యాసములోనే నిరూపించియుంటిని. మఱియు బసవకులగోత్రము లనునవి యసలు వ్యవహారమున లేనే లేవు. వీరశైవు లెవరును బసవేశ్వరునిఁ దమగోత్రకర్తగాఁ జెప్పికొనుట లేదు. అదియు నుం గాక యనుభవసారము సోమనాథుని కడపటి కృతి యయినను శ్రీ పంతులుగారి వాదమునకుఁ గొంత యుపకరించు నేమో కాని యందులకుఁగూడ నవకాశములు గానవచ్చుట లేదు. ఈ గ్రంథ మీతని ప్రాథమికకృతులలో నొకటి కాఁ దగు నని నాయాశయము. సోమనాథునకు బసవేశ్వరునందుఁ గల భక్తి మేర యిడరాని దని యాతని బసవపురాణ, పండితారాధ్యచరిత్ర, వృషాధిపశతక, చతుర్వేదసారాదులఁ జదివినవారి కెల్లఁ దెల్లము గాక మానదు. ప్రభాకర

శాస్త్రిగారి యీ క్రింది వాక్యములు గూడ నిందులకు నిదర్శనములు. "పాల్కురికి సోమన తన బసవపురాణకథాసారము నెల్లఁ దెలుఁగున వృషాధిపశతకమనను, సంస్కృతమున బసవోదాహరణాదులయందును వెలయించినాఁడు. అతఁడు రచియించిన గ్రంథములెల్ల బసవస్తుతి రూపములే. బసవేశ్వరు నుపాస్యదైవతముగాఁ గొల్చిన వారిలోఁ దొల్లటివాఁ డాతఁడే. బసవేశ్వరుని యెడ నాతనికిఁ గల భక్తి యింతింతనరానిది." కాని యీయనుభవసారమున సోమనాథుఁడు మల్లికార్జునపండితుని మూఁడు పద్యములలోఁ బేర్కొనియు బసవేశ్వరుని పేరయిన నెత్తలేదు. బసవశబ్దశ్రవణమాత్రముననే మైమఱచు మహాభక్తుఁ డీగ్రంథమున నాతని పేరయిన నెత్తకుండుట యాశ్చర్యము గాక పోదు. ఇందులకుఁ గారణముల నారయుదము. సోమనాథుఁ డాంధ్రదేశమునఁ బాలకురికిలో జన్మించి నివసించిన యాంధ్రుఁడు. బసవేశ్వరుఁడు కర్ణాటుఁడు. అతఁడు రచించిన కృతులు కన్నడముననేగాని యాంధ్రమున నొకటియుఁ గానరావు. సోమనాథుఁడు తనబాల్యమున నాంధ్రమందు వెలసిన యాంధ్రదేశీయుఁడగు పండితారాధ్యుని శివతత్త్వసారాదుల మాత్రమే చదివి యాతని యందు భక్తి కుదిరియుండును. అప్పటి కాతఁ డష్టభాషాప్రవీణుఁడయి యుండఁడు. సంస్కృతాంధ్రములను, గొంతవఱకు వేదపురాణాదులను, వీరశైవమతగ్రంథములను మాత్రము చదివి యుండును. తరువాత వయస్సు వచ్చిన పిమ్మటఁ గర్ణాటాదిభాషల నభ్యసించి యష్టభాషాకవితాప్రావీణ్యము నంది యుండును. అప్పుడే బసవేశ్వరుని కర్ణాటకృతులను జదివి యాతని మహిమాదుల విని, యాతనియం దప్రమేయభక్తి ప్రతిపత్తులు గలిగి బసవస్తోత్రాదిరచనములకుఁ గడఁగి యుండును. అనుభవసారరచనమునాఁటి కీతనికి బసవనిసంగతి యంతగాఁ దెలిసి యుండుటగాని యాతనిపయి భక్తి కుదురుట గాని జరగినట్లు తోఁచదు. కావుననే యాతని నా గ్రంథమునఁ బేర్కొనఁడయ్యెను. అందుచే దీని నీతనిబాల్యరచనములలో గణింపఁదగునని నాయభిప్రాయము. సోమనాథస్తవము కూడ నిట్టిదే కాఁదగును. (ఈకృతి సోమనాథునిది కాదని ప్రభాకరశాస్త్రిగారు వ్రాసిరి. అందుఁగూర్చి ప్రత్యేకవ్యాసమునఁ జర్చించెదను.) అట్లగుట నీయనుభవసారమందుఁ జెప్పికొనిన భృంగిగోత్రప్రశంస సోమనాథుఁడు సహజవీరశైవుఁడగు జంగమకులజుఁడని తలంచుటకక్కువ యవకాశ మిచ్చుచున్నదని నేఁ దలంచుచున్నాను. మఱియు, అన్యవాదకోలాహలశతకకర్త యీతని సంబోధించుటలో "ఈహితానుషంగ !

యేకామ్రగురుచిత్త నలినభృంగ! సోమనాథలింగ !" అని తన శతకమునకు మకుటమును గూర్చికొనినాఁడు. సోమనాథుఁడు తనకృతులలోఁ బెక్కురు గురువుల నుదాహరించినాఁడు. కాని యందెక్కడను నీ యేకామ్రగురునామము గానరాదు. ఈతఁ డెవఁడయి యుండునని యాలోచింప నాకొక యూహ తోఁచినది. భృంగిగోత్రజులకెల్ల మూలాచార్యుఁడు పంచాచార్యులలో మూఁడవవాఁడగు ఏకోరామాచార్యుఁడు. ఈయాచార్యపీఠము హిమాలయ ప్రాంతమందలి కేదారములో నున్నది. ఈ యేకోరామశబ్దమునే గణమునకు సరిపడునట్లు ఏకామ్ర అని శతకకర్త స్వీకరించి యుపయోగించెనేమో ? ఇదికూడ సోమనాథుని జంగమకులజత్వమునకుఁ నుపకరింపనేర్చును.

ఇఁక సోమనాథుని జంగమశిష్యత్వాదికమును గూర్చి ప్రతివిమర్శకుల వాదములను జిత్తగింపుఁడు.

"వేమనారాధ్యుఁడు బ్రాహ్మణుఁ డనుటకుఁ బ్రబలనిదర్శనములు గలవు. బెలిదేవ వేమనారాధ్యుఁడు భూసురుఁడని పండితారాధ్యచరిత్రమున వర్ణింపఁబడినది." (శ్రీ॥ నా॥ పంతులుగారు) "పలువురు కర్ణాటాంధ్రకవులు సోమనాథుని నారాధ్యనామముతోఁ బేర్కొనిరి. పాల్కురికి సోమనాథపురాణ మాతఁడు బ్రాహ్మణుఁడని వేమనారాధ్యుని వంశమువాఁడని వాకొన్నది. శైవులయిన బ్రాహ్మణులకే యారాధ్యనామ మానాఁడు చెల్లినది. బసవపురాణ పండితారాధ్యచరిత్రాదులు పరిశీలింపఁ దగును. బెలిదేవి వేమనారాధ్యుఁడు జంగముఁడని (జంగమకులమువాఁ డను నర్థమున) వ్రాయుట యవిచారమూలకము. పండితారాధ్యచరిత్రమున బెలిదేవి వేమనారాధ్యచరిత్రము గలదు. వేమనారాధ్యున కొక భూవరుఁడు నమస్కరించెను. అతఁ డాశీర్వదింపఁడయ్యెను. అభూవరుఁ డన్నవాక్యము లిట్లున్నవి. "దండియై నృపకుమారుం డంతఁ బోక। కొంత భక్తియుఁ దోఁప సంతతాభ్యుదయ। కరులు మహాభక్తవరులు భూసురులు। హరవేషధరు లఘహరు లుచిత్పరులు। మీరని మ్రొక్కుడు మేలొందు మనక। యూరక యుండుట యుచితమే పెంపె" మీఁది ద్విపదలు వేమనారాధ్యుఁడు బ్రాహ్మణుఁడని చెప్పుచున్నవి గావా? "సోమనాథుని గురువునకుఁ దాతయైన వేమనారాధ్యుఁడు జంగముఁడు" అనియు, కావున జంగములకు శిష్యుఁడు" ...జంగముఁడు గాక మఱొక్కఁ డెట్లగును?" అనియుఁ గావించు నాక్షేపము నిలువఁగలదా ? వేమనారాధ్యుఁడు జంగముఁడగుట నిజము

కాదు గదా ? ఆకారణముచేఁ దత్పౌత్రశిష్యుఁడు సోమనాథుఁడును జంగముఁడగుననుటయు దబ్బఱయే గదా ! ఇది గజము మిథ్య; పలాయనము మిథ్య యన్నట్లున్నది గాదా ! జంగముఁడైన పిడుపర్తి సోమన పాల్కురికి సోమనకుఁ గృతిగా బసవపురాణమును జెప్పుటయు, ఆతఁడు సోమనాథునిఁ దనకులగురుఁడనుటయుఁ బాల్కురికి సోమనాథుఁడు జంగముఁడగు ననుట కెల్లు సాధకములో నే నెఱుఁగఁజాలకున్నాఁడను." (శ్రీ॥ ప్ర॥ శాస్త్రిగారు)

ఆరాధ్యనామ మారాధ్యబ్రాహ్మణులకే గాని జంగముల కెన్నఁడు చెల్లలేదని శ్రీనాగలింగశాస్త్రిగారుకూడ బసవపురాణపీఠికా విమర్శనములో వ్రాసినారు. కాని యిది కేవల మవిచారమూలకమని మనవి చేయుచున్నాను. జంగములకు లింగాయతులకు మతాచార్యులగు పంచాచార్యులందఱు నారాధ్యనామసంకలితులే గదా !! ఈయాచార్యపీఠముల కన్నిటికి నిప్పటికిఁ బారంపర్యముగ జంగమస్వాములే యధ్యక్షత్వమును వహించుచున్నారు. ఆరాధ్యబ్రాహ్మణు లెవ్వరు వీనికి గురుత్వము గాని శిష్యత్వము గాని నెరపుట లేదు. పంచాచార్యులసంప్రదాయమువారు జంగము లారాధ్యనామములతో నేఁటికిని గర్ణాటదేశమందున్నారు. కావున జంగముల కారాధ్యశబ్ద మనాదినుండియుఁ జెల్లె ననుట నిస్సంశయము. అందుచే సోమనాథునికిఁ గర్ణాటాంధ్రకవులారాధ్యవిశేషణమును జేర్చుట కాని, బెలిదేవివేమన యారాధ్యనామసంకలితుఁ డగుట గాని వారి యారాధ్యబ్రాహ్మణకులజత్వమును స్థాపింపఁజాలవు. ఆరాధ్యనామసంకలితులు, పంచాచార్యవంశజులు నగుజంగముల వీరశైవమతధర్మముల స్వీకరించిన బ్రాహ్మణులు. పూజ్యవాచకమగు నీశబ్దమును దాముఁగూడ ధరించి నిర్దేశపూర్వకముగ నారాధ్యబ్రాహ్మణనామమున వ్యవహరింపఁబడుచు వచ్చిరట్లు తోఁచుచున్నది. లేనిచో మామూలు బ్రాహ్మణులకు లేని యావిశేషణము వీరికిమాత్రము కలుగనేల ? జంగమకులజు లెవరికి నాకాలమున నారాధ్యనామము వ్యవహరింపఁబడ లేదనుట వట్టి కల్ల. పిడుపర్తిసోమన జంగముఁడని పయివాక్యములలో శాస్త్రిగారే యంగీకరించిరి కదా ? ఆతఁడు తనబావమఱఁదియగు పాల్కురికిసోమనకు (ఈతఁడు బహుశః మనసోమనాథుని వంశ్యుఁడే కాఁదగును) నారాధ్యవిశేషణమును జేర్చినాఁడు చూడుఁడు.

మ. స్మయమాయాదివికారదూరు, శివపూజామాతులున్, మాతులున్
బ్రియసంభాషణభూషణుల్, షడరిభీభిద్భాపురుల్, భావుకుల్

దయన న్నక్షరదక్షుఁ జేసిన మహోధన్యాత్ముల్గ భక్తితో
నయగారప్పయగారు పాల్కురికిఁ సోమారాధ్యులం గొల్చెదన్.

మఱియు నీసోమన తమ్మునికొడుకగు బసవప్పగూడఁ దాను రచించిన పద్యప్రభులింగలీలకుఁ గృతిపతియు భృంగిరిటిగోత్రుఁడు నగు చల్లపల్లి మల్లనార్యుని మల్లారాధ్యా యని సంబోధించినాఁడు. ఇట్టి వనేకములు గలవు. మఱియు, ఆరాధ్యుల, పరమారాధ్యుల యను గృహనామములే గల జంగము లిప్పుడుగూడ నాంధ్రదేశమున నుండియున్నారు. కావున నీవిషయము ప్రతిపక్షులవాదమున కేమియు నుపకరింపనేరదు. ఇఁక వేమనారాధ్యుని భూసుర విశేషణము గూడ నిట్టిదే యని నా యభిప్రాయము. జంగములకు భూసుర, భూ రుద్రేత్యాది విశేషణములు యౌగికముగ నుపయోగింపఁబడినతావు లనేకములు గలవు. "ద్విజకులదీపక" "వేదశాస్త్రవిశారద" "వేదఖని'' మొదలగు విశేషణములుగూడ వీరికిఁ బ్రయుక్తము లయిన శాసనము లున్నవి. "వీరశైవ మతప్రాచీనత'' అను నా వ్యాసమున నావిషయములు చూడఁ దగును. కాలాముఖశైవులు గూడ నిట్టి విశేషణముల నుపయోగించికొని యుండిరి. నన్నెచోడుఁడు తనగురు వగు జంగమమల్లికార్జునున కుపయోగించిన విశేషణములు చిత్తగించునది. (శ్రీ వంగూరి సుబ్బారావు గారు శతకకవులచరిత్రలో నీ జంగమ మల్లికార్జునుఁడు, మల్లికార్జునపండితారాధ్యుఁడే కాఁదగునని వ్రాసిరి. 'శివానుభవ' యను కర్ణాటకమాసపత్త్రికలో నావిషయములు శ్రీ చిదిరెమఠము వీరభద్రశర్మగారు "ఆంధ్ర వీరశైవులు" అనువ్యాసమున నన్నెచోడుఁడు నాతని గురువు వీరశైవు లని వ్రాసిరి. కాని, యివి సరికావు. పండితారాధ్యచరిత్ర మును బట్టి మల్లికార్జునపండితుఁడు గృహస్థుఁడుగాఁ గాన్పించును. నన్నెచోడుని గురు వగు మల్లికార్జునయోగి బ్రహ్మచర్యాశ్రమస్థుఁడు. కుమారసంభవమున కాలాముఖసంప్రదాయములగు మండలార్చన, శక్తిపూజాదుల ప్రశంస విపులముగాఁ గలదు. కావున నన్నెచోడుఁడు నాతని గురువు కాలాముఖులే యని నా యభిప్రాయము.) సురాధీశ్వరుండగు శివుని సంతతికిఁ జేరి భూమియం దవతరించి, శివకులీనుల మని చెప్పుకొను శివస్వరూపులగు జంగములకు భూసురశబ్దము యౌగికముగఁ బ్రయుక్త మగుటలో వైరుధ్య మేమియు లేదు. కావున నీ విశేషణ మొక్కటియే వేమనార్యుఁ డారాధ్యబ్రాహ్మణుఁడే యని నిరూపింపఁ జాలదు. సోమనాథుఁ డీతనిని "వీరమాహేశ్వరాచారవిస్తార।

సారగుణోదార చారువర్తనుఁడు। బసవపాదాంభోజ భాజనస్వాంతుఁ। దసమశాపానుగ్రహసమగ్రబలుఁడు। శరణపదాబ్జభాస్వరమకరందు। పరిశేషసర్వాంగు బసవాంతరంగు" అని బసవేశ్వరపాదసేవకుఁడగు వీరశైవునిగఁ గూడ వర్ణించినాఁడు. బసవేశ్వరు నింట జరగు జంగమారాధనయం దీతఁడు గూడ నుండి నటుల కాధారములు పండితారాధ్యచరిత్రమునఁ గలవు. ఇత్యాది కారణములచే నతనిని జంగమకులజుఁ డని నేఁ దలంచియుంటిని. ఆరాధ్య బ్రాహ్మణుల కానాఁడు బసవేశ్వరాదులతో సహపంక్త్యాదిసాహచర్య ముండెనా? వీరానాఁడు బ్రాహ్మణ్యంబుపైఁ బొత్తును బొత్తిగా విడనాడఁ జాలక పోయినను భక్తిమీఁదివలపునే మెచ్చునగఁ గలిగియుండి రనియు, నేఁటికాలపు ఆరాధ్యులవలె భవులగు బ్రాహ్మణులతో నెట్టి సంపర్కమును జెడక బసవేశ్వరాదివీరశైవులతోడనే మెచ్చున సాహచర్యమును గలిగియుండి రనియుఁ గొందఱు పెద్దలు చెప్పుచున్నారు. పండితారాధ్యచరిత్రమందలి సూరసానన్న మున్నగు వారిచరిత్రములు కూడ నిందులకు సాధకములు కాఁగల వని తలంతును. ఇంతకు వేమనారాధ్యుఁ డారాధ్యబ్రాహ్మణుఁ డయినను జంగమవంశజుఁ డయినను నది సోమనాథుని జంగమకులజత్వమునకు బాధకము కాఁజాలదు. ఆతని మనుమఁడు సోమనాథునకు విద్యాగురువే కాని దీక్షాగురుఁడు కాఁ డని నా తలంపు. ప్రభాకరశాస్త్రిగారు "సోమనాథుని గురువులు" అను శీర్షికక్రింద వ్రాసిన యీ దిగువవాక్యములలోఁ గొన్ని ప్రమాదములకు లో నయిరి.

"ఈతనికి శివదీక్ష నొసఁగిన గురుఁడు గురులింగార్యుఁడు. గురులింగవరకరోదరజనితుఁడ, గురులింగతనూజుండ, పేరెన్నఁబడిన శ్రీబెలిదేవి వేమనారాధ్యుఁడను పరమారాధ్యదేవు మనుమని శిష్యుండ, మద్గురులింగఘనకరుణాహస్తగర్భసంభవుఁడ—పయివాక్యముల వలన బెలిదేవి వేమనారాధ్యుల మనుమఁడయిన గురులింగార్యుఁ డీతని దీక్షాగురుఁ డని తెలియనగును. సంస్కృతపండితారాధ్యచరిత్రమునఁ గూడ నిట్లే కలదు.

"బెల్దేవి వేమనారాధ్య ప్రశిష్యస్య కృపానిధేః
గురులింగార్యస్య దయాహస్తగర్భసముద్భవః."

మనుమఁ డనఁగా నాచార్యవంశమున మనుమఁడని సంస్కృతగ్రంథకర్త గ్రహించెను. కావుననే "ప్రశిష్యస్య" అనెను.

సోమనాథుని ద్విపదపంక్తులను సంస్కృతీకరించుటలో సంస్కృతపండితారాధ్యచరిత్రకర్త గురురాజకవి కూడ ప్రమాదమును జెందినాఁడు. గురులింగమనునది దీక్షాగురువునకు వీరశైవులు సర్వసాధారణముగా నుపయోగించు విశేషణమే గాని యొకమనుజుని పేరు కాదు. గురు, లింగ, జంగమము లొకే రూపని వారి కభేద మని వీరశైవమతసిద్ధాంతము. "శ్రీగురులింగజంగమము చెప్పఁ ద్రిమూర్తినిగూఢమై చనుక, శ్రీగురులింగజంగమవిశేషము లేకముగాఁ దలంచి .." ఇత్యాద్యనుభవసారవాక్యములఁ జిత్తగించునది. సోమనాథుఁడు పలువురువీరశైవులను దన గ్రంథములలో గురులింగకరోదరజనితులుగ వర్ణించినాఁడు. అందుచే నా గురువులందఱపేరు గురులింగమే యని తలంపఁదగునా? 'గురులింగకరోదరజనితుండ' 'గురులింగతనూజుండ' అను శాస్త్రిగారు చూపిన మొదటి రెండు విశేషణములు సోమనాథుఁడు వరుసగ బసవపురాణ అనుభవసారములలోఁ జెప్పికొనినవి. "పేరెన్నఁబడిన ..." ఇత్యాది వాక్యములు పండితారాధ్యచరిత్రములోనివి. అంతియే గాని, యన్నియుఁ గలిపి వరుసగ నొకచోటనే చెప్పినవి కావు. 'వేమనారాధ్యుమనుమని శిష్యుండ' నని చెప్పిన తరువాత సోమనాథుఁడు వ్రాసిన "మద్గురులింగ ఘనకరుణాహస్తగర్భసంభవుఁడ" అను వాక్యముచేతనే వేమనారాధ్యుని మనుమని పేరు గురులింగార్యుఁడు కాఁడని స్పష్టము కాఁగలదు. గురురాజకవిమూలమును సరిగాఁ జూడక మనుమనిఁ బ్రశిష్యుఁ డని చెప్పి వేమనారాధ్యుని యా మనుమనిపేరు గురులింగార్యుఁ డను నర్థమిచ్చునట్లు 'ప్రశిష్యస్య' 'గురులింగార్యస్య' అని రెండు నొకే విభక్తిలోఁ గూర్చినాఁడు. సోమనాథుని మూలవాక్యముల నుదాహరించుచుఁ గూడ శాస్త్రిగారు గురురాజకవిపొరపాటును దాముగూడఁ గయికొని యా పాటనే పాడుట శోచనీయము. మన కీప్రమాదములతోఁ బని లేదు. సోమనాథుని స్వంతవాక్యములఁ బట్టి వేమనార్యుని మనుమనిపేరు గురులింగము కా దనియు నాతఁ డాతనికి దీక్షాగురువు కాఁ డనియు విశదమగుచున్నది. అతఁడు సోమనాథునకు విద్యాగురు వయినంతమాత్రమున నిరువురు నొక్కకులము వా రని తలంప నక్కఱలేదు. ఆనాఁడు జంగములు నారాధ్యబ్రాహ్మణులు నిష్పటికంబై నెక్కువగఁ బరస్పరాభిమానగౌరవములతోఁ బ్రవర్తించెడివారు గావున వా రొకరివద్ద నొకరు విద్యలను గ్రహించుటలో నెట్టి యాశ్చర్యమును లేదు.

జంగముఁ డైన పిడుపర్తి సోమన పాల్కురికి సోమునాథునిఁ దమ కులగురువుగాఁ జెప్పికొనుట సోమనాథుఁడు జంగముఁ డనుట కెట్లు సాధక మో యెఱుఁగకున్నాఁడ నని శాస్త్రిగా రాశ్చర్యమును సూచించుట వింతగా నున్నది. జంగమకులజుల కారాధ్యబ్రాహ్మణులు గాని బ్రాహ్మణులు గాని కుల గురువు లనఁగా మతగురువులుగా నుండుట శాస్త్రిగా రాంధ్ర దేశమునఁ గాని కర్ణాటదేశమునఁ గాని మఱెచ్చట నయినఁ గాని చూచి యుండిరా? చూడఁ గలరా? ఈ విషయమున బసవపురాణపీఠికావిమర్శకులు నారాధ్యబ్రాహ్మణ కులావతంసులు నగు శ్రీ నాగలింగశాస్త్రిగారి వాక్యము చిత్తగింపుఁడు. "జంగము లెందును నారాధ్యులశిష్యుల మని వ్రాసికొను సంప్రదాయము లేదు." (శైవరహస్యబోధిని సం 5 సం 3 పుట 8) బ్రాహ్మణులు పలువురు జంగములవద్ద దీక్షలం గొని వీరశైవమతములోఁ జేరినట్లు చూపుట కనేకా ధారము లున్నవి. బసవేశ్వరుని కాలమున బ్రాహ్మణాద్యష్టాదశవర్ణములు నీ మతమునఁ జేరిన సంగతి శ్రీప్రభాకరశాస్త్రిగారే తమ పీఠికలో వ్రాసి యు న్నారు కదా! కాని యారాధ్యబ్రాహ్మణులవద్ద జంగమకులజు లెవరును వీర శైవదీక్ష గొను నాచార మెప్పుడును లేదు. ఇట్టి ప్రత్యక్షప్రమాణములవిష యమునసే యూశ్చర్యోక్తులను బఱపు శాస్త్రిగారిఁక నప్రత్యక్షవిషయములఁ గూర్చి యిచ్చవచ్చినట్లు లసంగతములు వ్రాయుటలో నాశ్చర్య మేమి?

"బసవేశ్వరుని కాలమున వీరశైవమత మాంధ్రదేశమున వేరూనలేదు. బసవేశ్వరునికిఁ దరువాతఁ జాలఁగాలము గడచినతర్వాతనే యల్పాల్పముగా నది యాంధ్రదేశము నంటుకొన్నది. నేటి జంగమజాతివారు పాల్కురికి సోమ నాథునికాలమునఁ గూడ నాంధ్రదేశమునఁ గల రన్న నమ్మకముకల్గిని గాఁ బోలును దమ్మయ్యగారు పయివాదమును దెచ్చిపెట్టిరి. ఆకాలమున జంగమ పదము చరలింగ మనునర్థమునఁ గలదే కాని నేఁటి జంగమజాతికి వాచకము గా లేదు. ఈజాతి యప్పటి కింక నేర్పడలేదు." అని మొదటికే మోసము తెచ్చుచు శాస్త్రిగారు వ్రాసిన వాక్యము లాపాతరమణీయములు. జంగమ శబ్దము ప్రాచీనవాఙ్మయమునఁ జరలింగ మను నర్థమునఁ బ్రయుక్తమయినట్లు నేనుగూడ నంగీకరింతును. అంతమాత్రమున నేఁటి జంగమకులము బసవనికిఁ బూర్వము లేదనుట నేనే కాదు ప్రమాణబుద్ధిగలవా రెవరు నంగీకరింపఁ జాలరు. నేఁ జెప్పిన జంగములన్న శాస్త్రిగా రెవరిని గ్రహించుచున్నారో

తెలియదు. ఆంధ్రదేశమున నిప్పుడు జంగముల మని చెప్పికొను శాఖ లనేకము లున్నవి. వానిలో స్థలపతిజంగము లనుశాఖ తక్కినవానికంటె నించుక విస్తరించి యున్నది. ఈ శాఖలు వేఱు. వీరందఱు శిష్యకోటిలోఁ జేరు వారు. నే నుదాహరించిన జంగములు గురుపదస్థులు. అందులకనే నేను నా పూర్వవ్యాసములో వీరిని మఠస్థు లని, మాహేశ్వరు లని వ్యవహరించు చున్నా రని వ్రాసియుంటిని. లింగాయతులు, స్థలపతిజంగములు మున్నగువారి కెల్ల వారే మతగురువులు. వారు పంచాచార్యులసంప్రదాయమునకుఁ జెందిన సహజవీరశైవులు. పంచాచార్యపీఠము లిప్పటికి నీ శాఖవారి యాధీనముననే యున్నట్టు లిదివఱకే చెప్పియుంటిని. పాలకురికి సోమనాథుఁ డీసహజవీరశైవ శాఖకుఁ జెందినవాఁడనేనేను వ్రాయునది. ఏనామమున వ్యవహరింపఁబడుచు వచ్చినను నిట్టిశాఖ మొదటినుండియు వెలసియే యున్నది. బసవేశ్వరునకుఁ బూర్వము జంగములు లింగాయతులు నుండి రనుటకు శాసనాదిప్రమాణము లను "వీరశైవమతప్రాచీనత" యను వ్యాసమున నుదాహరింతును. ఏయితర ప్రమాణము లక్కఱలేకయే బసవపురాణమును సవిమర్శముగఁ జదువు బుద్ధి మంతులుగూడ నీవిషయము నంగీకరింపక తీఱదు. అందులకుఁ గారణములు చిత్తగింపుఁడు. బసవేశ్వరుఁడుపనయనము నొల్లక తల్లిదండ్రులను దాను బుట్టిన కులమును విడిచినవాఁ డనుట నిర్వివాదము గదా! కావున నాతఁ డారాధ్యబ్రాహ్మణసంప్రదాయమునకుఁ జెందినవాఁడు కాఁ డనుట విస్పష్టము. (ఇట్టి బ్రాహ్మణశాఖ యా కాలమున లేనేలే దని శాస్త్రిగారి యూహ.) ఇట్టి పరిస్థితులలో సహజవీరశైవశాఖ యొకటి యదివఱకె దేశమున లేకున్నచో నితఁడు తలిదండ్రులను విడిచిన వెంటనే మతెందులోఁ జేరి యుండును? నూతనమతమును దన్మతస్థులను నుత్పత్తిగ నొక్కనాఁడు సృజించుట యెట్టి యవతార పురుషున కయినను నలవి యగునా? మఱియు నీతఁడు భవి (లింగధారి కాని వాఁడు) సంపర్కము నొల్లనివాఁడు గదా! అట్టిచో సహజవీరశైవు లగు జంగములు లింగాయతులు నదివఱ కున్న నే వారితోఁ జేరి వారిమతమును స్వీకరించి యటుతరువాతఁ గ్రమముగ నూత్నసంస్కరణములతో దానిని విస్తరించుట కవకాశ మేర్పడును గాని లేనిచో నట్లు పొసఁగనేరదు. ఉపనయనము చేసికొనన నని తండ్రితో వాదించి యాతనితో విడిపోయినప్పు

పెద్దన—నీతిపరుఁడు.

(న్యాపతి కృష్ణారావుగారు, బి.ఏ., బి.ఎల్., అడ్వొకేటు, అమలాపురము.)

ప్రాచీనులను నిర్లక్ష్యముసేయుట యభినవాంధ్రలోకమునం దనేకులకు సామాన్యముకదా. ప్రాఁదెనుఁగు కబ్బములన్న నసూయతోఁ జూచువ్యక్తులు వాని ఘనత నామోదించుటకు వెనుదీయుచు వానికర్తలను పలుతెఱఁగుల గౌరవహీనులని కూడ నిరూపించుటకు సిద్ధులైయున్నారు. మఱియు సువచన రచనాఘనత కల్గిన దేశభాషనైలిబిగితోఁ బ్రవడి గ్రామ్యాదివాదములలోఁ బఱట గ్రామ్యకవులందు నభ్యాసముగా నున్నది. అట్టిచోఁ బూర్వపుకవులు మర్యాద హీనులయి కన్పట్టుట యచ్చెరువుగాదు. పెద్దనామాత్యుఁ డవినీతిపరుఁ డని యూహించుచున్నారు. శృంగారసమస్యలను విరాళముగఁ బూరించెను. ఆత్మానుభవము కాకున్నచో నట్టివి దుర్లభము. మఱియు వేశ్యను కథానాయికగ వర్ణించెను. కాన నతనికి కావ్యలక్షణలక్ష్యము కొఱఁతపడెను. వరూథిని లేని ప్రకరణములు పసచెడినవి” అని యవినీతిపరుఁ డనెడివాదము. పూర్వపు కవుల నీతిబోధ నెఱుఁగక నవినీతిపరులని వారిని నిందపాలు సేసిరి కొందఱాధునికులు. శృంగార రసవిజృంభణమే యీవాక్యమునకుఁ గారణమై యుండనోపు. కావ్యమునందుఁ గన్పఱచిన మార్పుల వలన దోషారోపణము సేయుట విమర్శకనీతికి సునీతియై యుండవచ్చును. కృతికర్తనె నిందించినచో విమర్శకనీతి కొఱవడును గాదె. మాసముల పూర్వము, ఆంధ్రసాహిత్యపరిషత్పత్రికయందు పెద్దనకావించిన యనుచితపు మార్పు లని యొకవ్యాసమును గంటిని. తదుపరి కావ్యపునఃపరిశీలనకుఁ గడంగితిని. “అల్లసానివానియల్లిక బిగి”చే నాతని నీతిబోధ యాడంబరరహితమై గోప్యముగఁ గన్పట్టెను. అతఁడు మహానీతిబోధకుఁ డని యెంచి కావ్యశరీరమం దున్న నీతిచ్ఛాయలను విశదీకరింప నెంచితిని.

ప్రవరుని పాత్రమందు పెద్దన నీతిపరుఁడుగాక మఱియొకం డని యెట్లు తెలియనగును? నవీన యువకులకును, నైష్ఠికబ్రహ్మచారులకు నది యొక నీతిబోధక మగు నుపన్యాస మని యెంచెదను. విషయము తరగతులందు ముఖ్యముగ పఠింపవలసినదని యభిప్రాయము. ప్రవరునిసౌశీల్యమునకు నెచ్చట నైన కళంకముండునే. అతని గుణవర్ణనమందే యాతనినీతి వెల్లడియగుచున్నది.

"ఉ. ఆపురిఁ బాయకుండు మకరాంకశశాంకమనోజ్ఞమూర్తి భా
షాపరశేషభోగి వివిధాధ్వరనిర్మలధర్మకర్మదీ
క్షాపరతంత్రుఁ డంబురుహగర్భకులాభరణం బనారతా
ధ్యాపనతత్పరుండు ప్రవరాఖ్యుఁ డలేఖ్యతనూవిలాసుఁడై".

ఉత్తమ పురుషుల లక్షణములేవియో పెద్దన యిందు కనఁబఱిచినాఁడు. పెద్దనామాత్యుని భావము మేటిగుణముల ప్రోదికై చూచెనుకాని హీనస్వరముల వినిపించుకొనలేదు. తదుపరి, సద్బ్రాహ్మణులు చేయవలసిన విధులన్నియు ప్రవరునిచేఁ జేయించి యుత్తమబ్రాహ్మణప్రకటనయందు నిగ్గుతీసెను.

"మ. అకలంకౌషధసత్త్వముం దెలియ మాయాద్వారకావంతికా
శి కురుక్షేత్ర గయాప్రయాగములు నే సేవింప కుద్దండ గం
డక వేదండ వరాహనాహరిపుఖడ్గవ్యాఘ్ర భీష్మంబుఁ గొం
డకు రాఁ జెల్లునె బుద్ధిజాడ్యజనితోన్మాదుల్ గదా శ్రోత్రియుల్."

ఇప్పద్య మమాయకపు బ్రాహ్మణుని మనోనిరూపణము. ఇంచుక సంఘమును సంస్కరింపవలెనను నభిలాష కనుపడెడిని. ఊరక విద్యయే లోకజ్ఞానము చేకూర్ప దని ధ్వని. శ్రోత్రియులు బుద్ధిజాడ్యజనితోన్మాదు లని ప్రశంసించుటకు పెద్దన పన్నిన యుపాయము మనోహరము. నిర్మలబుద్ధిమంతులు ముక్కుకు సూటిగఁ బోదురు గాని వక్రత నెఱుఁగరు. చూడఁదగిన ప్రదేశము లన్నిటిలో హిమాలయము మేటి. తూర్పునుండి పడమరవఱకు నావరించిన నగము; మహాత్తుకలిగిన పర్వతము; దేవతలకు నిలయము; ఋషులకు స్థానము; ఓషధులకు నాటపట్టు; పత్రసంపదలకు నిధి; మృగజాతులనివాసము; అట్టిచో నింక నమ్మహాద్రిని చూడకున్న జీవితమేటి కని యాతఁడెంచి యచటికిఁ బయనమయ్యెను. పాదలేపము కరఁగిపోయి గృహముచేర నుపాయము కానక చింతించుచుఁ బల్కినమాటలు బ్రాహ్మణుని యమాయకపు శీలమును, పెద్దనయొక్క సానుభూతియు విశదీకరించుచున్నవి. "బుద్ధిజాడ్యజనితోన్మాదులు" పెద్దనయొక్క వేదాంతవిస్మయమును గనుపఱుచుచున్నది.

"కుందనమువంటి మేను మధ్యందినాతపోష్మహతిగం దెవడదాఁకెనొప్పులొలుకు
వదనమస్మద్గృహంబు పావనముచేసి, బడలికలువాసి చనుమన్న బ్రాహ్మణుండు."

ప్రవరుని మేనియందము మెచ్చుకొనుచుఁ దనయింట సేదఁదేఱి పొమ్మని వరూథిని నిజాభిలాషను చూపఁగా బ్రాహ్మణుఁ డనంగాంకితుఁడు కాక,

"ఉ. అండజయాన నీ వొసఁగునట్టి సపర్యలు మాకువచ్చె నిం
దుండఁగరాదు పోవలయు నూరికి నింటికి నిప్పుడేను రా
కుండ నొకండు వచ్చిమఱి యొంకునె భక్తియుచాలు సత్క్రియా
కాండము దీర్పవేఁగఁ జనఁగావలయుం గరుణింపు నాపయిన్."

అని బదులుచెప్పెను. పరాంగనల యెడ్ల నెటులు వర్తింపవలెనో పెద్దనయెఱుంగును. "రాకుండ నొకండువచ్చి మఱియొంకునె భక్తియెచాలు" సాధారణముగ గృహస్థులయాతిథ్యసమయములందు వినఁబడు వాక్యము. మధురములగు రిత్తవాక్యములుకాక భక్తియె ముఖ్యము. లోనిగుణము సరిగ నున్నపైని వినఁబడు మాటలొక్కచో నపశబ్దములైన నేమి. "కరుణింపు నాపయిన్" అండజయానకు టంకముపోసినవలె నున్నది. ఆధునికులు "క్షమింపుము" అనెదరు. ఇంతకన్నను మృదువై, యనన్యమై, సాధువై, యొప్పునట్టిదై "కరుణింపుము" వెలసెను.

"క. అనుటయుఁ బ్రవరుం డిట్లను, వనజేక్షణ యిట్లుపలుక వరుసయె వ్రతులై
దినములు గడపెడు విప్రులఁ, జనునే కామింప మది విచారము వలదే."

వ్రతులై దినములుగడపెడు విప్రులఁ గామించిన నసభ్యమని పెద్దనభావము. అటులున్నచో రెండుపక్షములకుఁ దృప్తి చేకూరక మన్మథపీడితులగుదురని యాతని యభిప్రాయము. ఆత్మానుభవమో, లేక కాలపరిస్థితుల నిరూపణమో తెలియకున్నది. ఔచిత్యము నెఱిఁగి పురుషులఁ గామింపవలెఁ గాని యందఱ నొక్కరీతినె మెచ్చరాదు.

త్రయీధర్మములు పాపంబులు, రతిపుణ్యమని వక్కాణించు వరూథినికిచ్చిన ప్రత్యుత్తరము వేనోళ్లఁబొగడఁదగియున్నది. "మోక్షలక్ష్మీపథ్యాగమ సూతపంక్తికివె పో మీ సంప్రదాయార్థముల్" అను విమర్శన పెద్దనదియె. "ఇట్టి తుచ్ఛసుఖముల్ మీసాలపై తేనియ"లని ప్రవరునిచే, మరల వరూథిని నోరెత్తకుండ, పెద్దన పలికించెను. తుదకు వరూథిని యాతనిం గౌఁగిలింపఁబోవ నాపె నాతఁడు పొమ్మంచుఁ ద్రోసివైచెను. ధీరచిత్తులను సతులమాయలు కలంచునాయని విమర్శనపూర్వకమగు వీక్షణ.

"చ. తరుణి ననన్యకాంత నతిదారుణ పుష్పశిలీముఖవ్యథా
భర వివశాంగి నంగభవుబారికి నగ్గము సేసి క్రొవ్వుఁడై

యరిగె మహీసురాధముఁ డహంకృతితో నని రోషభీషణ
స్ఫురణ వహించెనో యన నభోమణి దాల్చెఁ గషాయదీధితిన్."

ఈపద్యముకతన మనుచరిత్ర నీతిబోధకము కాదనియు, వేశ్యనుగూడుట అంకుకాదని పెద్దన యభిప్రాయ మనియుఁ గొందఱ మతము. ఒక్కొక పద్యమువలన వ్యక్తులయభిప్రాయములను నిర్ణయించుట సరికాదు. కావ్యమంతయు పరిశీలించినచోఁ గర్త యభిప్రాయము లెటులున్నవో గ్రహింపనగును. అప్పుడె కవినైజమును విశదమగును. ఇట్టి సందర్భములవలన నీపద్యమును రచింపవలసి వచ్చెను. వరూథిని ప్రవరుని వియోగమువలనఁ బరిభవమొంది వివిధదశల వేగుచున్న సమయంబున సూర్యుఁడు గ్రుంకెను. యౌవనవతి యొకపురుషుని ప్రేమించి యాతనిని బడయలేక చింతాకులచిత్తయై మన్మథావస్థలోఁ దపించుట యెవ్వనికైన జాలి కలిగింపక మానదు. యువతిప్రేమను దిరస్కరించిన పురుషునిపై సహజమగు కోపము పుట్టును. అస్తమించుచున్న సూర్యునకుఁ జూపఱపాత్ర నిచ్చి భావము ప్రకటించిన మాత్రమున నె కవి నిజోద్దేశమది యని యనఁజెల్లునె. "అంగభవు బారికినగ్గముసేసి" యనువాక్యము లతాంగిపైఁ గల విచారభావము ప్రకటించును. "క్రూరుఁడై యరిగె మహీసురాధముఁ డహంకృతితో" ననునది ప్రవరునిపై కోపమును వెల్లడించినది. ఒకవేళ 'అవినీతి' వాదము నంగీకరించినను పెద్దన మహీసురులపట్ల నెక్కుడు నీతి లెక్కింపుచుండెను. మహీసురులచే నధమకార్యములను పెద్దన చేయింప నొల్లఁడ. బుద్ధిజాడ్యజనితోన్మాదులకు నిట్టి కార్యము లధమములై, క్రౌర్యమును గన్పఱుచుచు, వారిబుద్ధి యహంకారమునకు వెగటుగఁ దోఁచినవి. తదితర వర్ణములపట్ల పెద్దన యిన్నివిశేషణము లుపయోగింపక పోవచ్చును; బ్రాహ్మణుఁ డగుటవలన నత్యంతమైన నీతి ప్రబోధించెను. ఇంక వేశ్యనుగూడుట అంకుకాదన్న వార్త యిందించుకేనియుఁ గనుపడునె. ఎంతటి విశాలదృక్పథముతోఁ జూచినను తరుణిని, ననన్యకాంతను, అతిదారుణపుష్పశిలీముఖవ్యథాభరవివశాంగిని, అంగభవు బారికి నగ్గము సేసిపోవుట క్రూరత్వమును నైచ్యమును అహంకారమును వెలిబుచ్చు ననెడు నర్థము తప్ప పెద్దన వేఱొకవిధమున యోజించియుండునె! పెద్దన వేశ్యనూటయె చేకొనలేదు. తరుణి, అనన్యకాంత, యీరెండు నాతని మనసునం జొచ్చెను. అట్టిస్థితిలో నష్టపడుచును విడుచుట కఠినమని యొకవేళ నెంచెనేమొకాని వేశ్యనుగూడుట అంకుకాదని యెన్నఁడైన

వ్యంగ్యముకలదె. లేనిపోని వింత యర్థములు తెచ్చి కవి సౌశీల్యమునకు భంగముకలిగించుట విమర్శకలక్షణమునకుఁ దగదు. పెద్దన యొకానొకస్థితిని గడునేర్పుతో వర్ణించెను గాని తనయుద్దేశమే యందిముడ్చలేదు. దీనికిఁ దార్కాణము కావ్యమున నుండు తదితరపద్యములే.

“ఉ. ఎవ్వఁడు మీఁదెఱుంగక యథేచ్ఛసుఖైకరతిం జరింపఁగా
నవ్వల వంశహాని వ్రతహాని యశోధనహాని పుట్టుఁ దా
నవ్విధిఁ గష్టమనుష్యపశు వయ్యవివేకి చెడున్ జగంబునన్
నవ్వఁగఁబాలు కారణమునన్ బడఁ బాలును నిందపాలునై.”

లోకజీవన మంతయు తిమిరంపువయసుగుబ్బ లనియే మెంచు వ్యక్తులెందఱనుగానము? ధనవంతులందైనను, సాధారణులందైనను బెక్కురు రతిలోలురై యశోధనములఁ బోఁగొట్టుకొనుట దినమును వినుచుందుము. పెద్దనకాలమునఁ గూడ నట్టిపరిస్థితు లుండుకతన నిట్టినీతిబోధనలం దాతఁడు పాల్గొనవలసివచ్చె. ఇహపరలోకములం దట్టివానికి నెలవులేదని నొక్కివక్కాణించెను. మీఁదెఱుంగక సుఖైకరతిని చరించు ద్విపాదపశువు, జగంబున నవ్వఁగఁబాలు, నిందపాలు నగునని తీవ్రఖండనమునం బలికినకవి నీతిపరుఁ డగునో కాదో గ్రాహ్యము.

“చెలికత్తెలు వనటఁ గుందుచుండఁగా దాను భోగముల ననుభవింపఁజాలనని పెండ్లికొడుకుతోఁ బలుక లేదనియు, తనతండ్రితో ముచ్చటించె ననియు నట్లు తండ్రితో సంభాషించుటకు సిగ్గుపడ నవసరము లేదనియు గర్భాధానపు గదిలో నాథుఁడు పాన్పుఁ జేర్చి కౌఁగిలించికొని ముద్దిడి మహోద్రేకము నందికవయఁ దమకించు సమయమున నదియే తన యభీష్టము ప్రియునిచేఁ దీర్పించుకొనుటకుఁ దగు తఱియని భావించి సంభోగము నరికట్టెననుట నవోఢయు, కులసతియు నగు మనోరమకుఁ దగదనియు, నయ్యవి వేశ్యాకృత్యములనియు” కాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రిగారు ఆంధ్రసాహిత్యపరిషత్పత్రికయందు వ్రాసిరి. పెద్దన కావించిన యనుచితపుమార్పు లను వ్యాసమున నీమార్పు నౌచిత్యమును పాటింప దనియు బ్రహ్మయ్యశాస్త్రిగారు వచించిరి. అభిప్రాయభేద మొక్కటియె కాక యీ విమర్శన సరియగు లక్షణములచేఁ గావింపఁబడ లేదనియు నెంచి మనోరమవృత్తము నింక విశదీకరింతును.

"కవియుం దమకించి త్రస్తరులఁ గుస్తరింప నింపు గలిగియు మును మున్న మనంబునం బొడమి యుండు వడ లజ్జాకు తలంపునం బొలసి......
.........నవోఢగావున మాటలం దేటపడంజెప్ప శంకించి స్త్రీస్వభావంబు నం దొరఁగు కన్నీరు కంకణక్రేంకృతులు మీఱ గోరఁ బాఱ మీటుచు నూఱక యున్న" అనిమూలము. మనోరమ కిదివఱకే తన చెలికత్తెలు క్షయ బాధలవలనఁగృశించుచుండిరని విచారముగనుండెను. ఇంతలోఁ దన తండ్రియే రాక్షసుఁడై తన్ను మ్రింగఁ బోవ నాపె స్వరోచి శరణుఁజొచ్చె. తదనంతరము మనోరమా స్వరోచులకు వివాహమయ్యెను. ఈవివాహమునకుఁ బూర్వమే తన చెలికత్తెలఁ గూర్చి తండ్రికినైన భర్తకునైనఁ జెప్పుట కవకాశము చిక్క లేదు. స్థితిగతు లేమియు నామెకు సాయము చేయలేదు. స్వరోచిచేఁ బరాజితుఁడై నిజవేషంబును బడసిన యనంతరంబ తానారాక్షసవేషధారణకారణ మంతయు నిందీవరాక్షుఁడు సవిస్తరముగఁ దెల్పి యాయుర్వేదమును, మనోరమను స్వరోచి కిచ్చెను. తన యభీష్టమును నెఱవేర్చినఁ గాని తాను వివాహమాడనని తెల్పుటగాని, తనవివాహమునకు నెచ్చెలులరోగ నివారణము ప్రతిఫలముగ నుంచుటగాని యాసమయమున నిందీవరాక్షునకు మనోరమకై విరసన భావము కలిగియుండెడిది. కారణము కృతజ్ఞతకు మఱియొకఫలము ను గూడఁ గోరుట తన రాక్షసాకారమును బోఁగొట్టిన స్వరోచి నభినందించుచు వాని ఘనకార్యము నామోదించి వందనపూర్వకముగఁ గానుక లర్పించుచోఁ దన కన్యయే వచ్చి కోఁడొక యభీష్టము నెలివుచ్చుట యౌచిత్యమును బాటింపదు. ఇందీవరాక్షుఁడు కానుకలిచ్చెడి సమయమున మనోరమకుఁ జెలులరోగము జ్ఞప్తికి వచ్చెను కాని తండ్రిచేసిన యేర్పాటునకు మాఱుపలుకరా దని వారి మాటను హృదయములో నణఁచుకొనియుండెను. ఆమెకు సౌఖ్యము హెచ్చుగ నున్నసమయముల నెల్లఁ దన చెలుల బాధలు జ్ఞప్తికి వచ్చుచుండెను. ఇయ్యది సహజమే. మహానందతరుణములలో నొక వ్యక్తికి విషాదము గూడఁ గలుగవచ్చును. ఇటులు గర్భాధానము వఱకుడావకొనియుండె. ఆ సమయమునఁ జెలుల బాధలు తన పుంసవంధానమును మఱపింపఁ జేయునట్టి శక్తి కలిగియుండెను. వెంటనే యామెకు దుఃఖ మతిశయించెను. వారి స్థితి యోర్చుకొనలేక కంట నీరుపెట్టెను. ఇ దంతయు నైజము. తన మనఃస్థితి విభున కెఱింగించినం గాని యామెకు శాంతి చేకూరలేదు. "తన యభీష్టసిద్ధికై సంభోగము నరికట్టె ననుట

కులసతియగు మనోరమకుఁ దగదనుట” సరియగు విమర్శన కానేరదు. ఈవిమర్శన కతమున నామె వేశ్యవలె వర్తించె నన్న యర్థము స్పష్టము. కులసతి పాత్రౌచిత్యమున కపుడు భంగము కలుగును. రంగము మొత్తమును విచారించి, సందర్భములఁ బరీక్షించి మనోరమ యుద్దేశము గ్రహింపవలెఁ గాని “సమర్థుండగు నతనిచే నది తీర్పించుకొనం గలయదివై” యను వాక్యములందు వేశ్యాపరముగ నర్థముచేయఁ దగునె. వేశ్యజిత్తులను కులసతియైన మనోరమకుఁ బెట్టెను. అందుచేత మనుచరిత్ర నీతిబోధకము గాదని శ్రీకాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రిగారి వాదము. గర్భాధానపుగదిలో గ్రహింపవలసిన ముఖ్యవిషయము నెచ్చెలుల రోగమును నివారించుటయ కాని సంభోగము నరికట్టుట కాదు. అపుడు మనోరమ శీలము పొగడ్తకు పాత్రతఁ బడయును. అపుడు మనోరమను నపోఢయు, కులసతియు స్వార్థపరిత్యాగినియు నని శ్రీబ్రహ్మయ్యశాస్త్రిగారు వచింతురేమొ. అపుడు మనుచరిత్ర నీతిదాయకమై తీరును. పెద్దన గొప్ప నీతిబోధకుఁడగును.

షష్ఠాశ్వాసమున హంసాంగన చక్రవాకాంగన సంభాషణ మెంతయు నీతిదర్శకమై యున్నది. హంసాంగన స్వరోచి చేష్టలఁ బెద్దచేసి పలుకఁగఁ జక్రవాకి “మదివివరించి రోయకభిమానము దక్కిన వీరి కూరుముల్ వదలక పెద్ద సేసెదవు వందిగతిన్ తగవీవిచారముల్” అనెను. స్వరోచి క్రీడావృత్తిని నిరసించుచు నాతనికి నంతమంది భార్యలపైఁ గాని, వారికి నాతని యందుఁగాని యగ్గలమైన ప్రేమ యుండనేరదనియు నాతని విద్యానైపుణ్యముచే నాస్త్రీలు దొరకిరనియు, నందుచే వారిగొప్పలు చెప్పుట యుచితముకాదనెను.

“ఆ. తగులు నెవ్వఁ డొక్క తరుణికి నొకనిని, మెలఁత వలచు నదియ మేలనంగ
వచ్చుఁగాని పెక్కువనితలపైఁ గూర్మి, గలుగుననుట బొంకుగాదె తరుణి.”

అని చక్రవాకి సంభాషణముముగించెను. ఈపద్యము వేమనగ్రంథము నుండి చదివితిమో యని తోఁచుచున్నది. పెద్దనయెంత నీతిపరుఁడైనచో నిట్టి పలుకులఁ బ్రయోగించును! స్వరోచి పెక్కండ్రభార్యలను బెండ్లాడుట పెద్దనకు రుచింపలేదు. అయ్యది నీతి బాహ్యమనితోఁచెను. అట్టివి లోకమునఁ బ్రచురింపకూడ దని యెంచెను. లోకమున నట్టికార్యములు జరుగకూడ దను నాశతో నీ సంభాషణ నిర్మించెను. చక్రవాకి స్పష్టముగ స్వరోచి చేసిన పనులను విమర్శించెను. స్వరోచికి సిగ్గువచ్చెను.

క. "తలవాంచి యున్న రని మదిఁ, దలపోయుచు మానరాని తమకంబున"

... ...

పెద్దన స్వారోచియొక్క నిజస్థితి గ్రహించెను. చక్రవాకి మాట లాతని హృదయమున నాటెను గాని యువతులం జూచుటతోడనే యాఁపరాని మోహముకలిగెను. మొత్తముమీఁద స్వారోచిచేసిన కార్యము సత్ప్రవర్తనముకాదని స్ఫురించుచున్నది. పెద్దన క్రమముగ నా యభిప్రాయములోనికి దింపెను.

"శా. హుంకారం బొనరించి వే తలఁగుఁడో హో నేను స్వారోచినే
పంకేజాక్షులతోడ నెల్లప్పుడు దర్పస్ఫూర్తిఁ గ్రీడింప ల
జ్జాంకూరం బడఁగించినారు తలపోయన్ నాకు రోఁతయ్యె మీ
రింకం బోయి వరింపుఁ డొక్కరుని భోగేచ్ఛన్ నివారించితిన్.

చ. బహువన కింతులన్ దనకుఁ బల్వురఁ గూర్చుట భోగవాంఛఁగా
కరయఁగ నోంపు గాదు ధనమన్న ధ్రువంబుగ నంగనా జనో
త్తరసముపార్జితం బటులు గావున వీనికి లేదిహంబునున్
బరమును నన్ను నట్ల పఙుపం బనిలే దిది చెప్పనేటికిన్.

క. వీని విధంబున వనితా, ధీనుఁడనై పెంపుదక్కి తిరుగుచు నుండం
గా నేవెత్తిన తమకము, మాని చనుండన్న నవియు మసలక చనియెన్.

ఆ. అన్యసతులయందు నాసక్తుఁ డగువానిఁ
దమక మెడలి కూడఁ దలఁచుకంటె
మరణమైన మేలు మది వితర్కింపంగ
ననుచుఁ బలుకుటయును నవని విభుఁడు."

నీతిపాఠమునందలి యొక ప్రకరణమనం గన్పడుచున్న వీపద్యములు. మొదటనుండి నీతి మార్గావలంబకుఁడైన పెద్దన కథాంతమున మాత్రము నీతి దూరుఁడయ్యె ననుటకు సందేహము లేకుండగ స్వారోచి బహుళపాణిగ్రహణమును తీవ్రముగ ఖండించెను. పెద్దనకాలమం దట్టి వివాహములు విపరీతముగ జరిగెడి వేమొ. ఈపద్యములు పెద్దనయొక్క సంఘసంస్కారసూచనము లేమొ. పంకేజాక్షులతో దర్పస్ఫూర్తిఁ గ్రీడించువానిని, అంగనాజనోత్తరసముపార్జితంబైన ధనమున్నవానిని, అన్యసతులందు నాసక్తుఁ డగువానిని పెద్దన మన్నింపలేదు. ప్రాజ్ఞు లట్టివి మెత్తురా? పెద్దన గ్రుక్కత్రిప్పక తనపూర్ణనిరసనము కనుపఱిచెను. అట్టిచో మనుచరిత్ర నీతిబోధకము కాదా? పెద్దనామాత్యుఁడు నీతిపరుఁడు కాఁడా.

ఉత్తమకావ్యములందు వేశ్య కథానాయికగ నుండరాదు. మనుచరిత్రయందు వరూథిని కథానాయిక యగుటచే నిది నీతిదాయకము కాదని శ్రీ బ్రహ్మయ్యశాస్త్రిగారి తీర్పు. వేశ్య కథానాయికగ నుండరాదను లక్షణము అంగీకారమే. కాని మనుచరిత్రయందు కథానాయిక యెవ్వరు ? ఒక కావ్యమునందు కథానాయికపాత్ర యాదినుండి యంతమువఱకుఁ బోషింపఁబడవలెను. ఆపాత్రను నాయిక లక్షణములతో నలంకరింపవలెను. అట్టినాయికకుఁ బ్రాధాన్య మీయవలెను. అటులుగాక యొకానొక నాయికకు నొక కావ్యములో రెండుమూఁడు ప్రకరణముల వఱకే ప్రాముఖ్యము నొసఁగి తదుపరి యాపాత్రను మూలఁద్రోయుటవలన నాపాత్రకుఁ గావ్యశేషమునఁ బ్రాధాన్య ముండదు. అపుడాపాత్రను నాయికపాత్ర యందురా? వరూథినిపాత్ర నిక్కముగ నట్టిదియే. తృతీయాశ్వాసానంతరము పెద్దన మఱి వరూథిని పేరెత్త లేదు. ఉత్తరకథకు వరూథిని యక్కఱ లేకపోయెను. అందుచే వరూథినిని కథానాయిక యని చెప్ప సాహసింప లేకున్నాను. యోజించి చూడ నీ కావ్యమునకు నిక్కముగ నాయికా నాయకులు లేరని తలంచెదను. కావ్యమునందు రెండు కథలుండుటవలన నొకే నాయకుఁ డుండుటకు వీలుకలుగ లేదు. ఉత్తర కథ పూర్వకథయొక్క ఫలితము కానేరదు. అందుచే కథావసరమును బట్టి పెద్దన కావ్యమును మార్పు చేయవలసివచ్చె. నాయికయే లేనిచో నిఁక నవలక్షణమునకుఁ దావెయ్యది. అందున, పెద్దన "వేశ్యను గథానాయికగ నిర్మించె న"న్న వాక్యము దోషము.

ఇన్ని సాదృశ్యముల కతన పెద్దనామాత్యుఁడు నీతిపరుఁ డని చదువరికి గోచరమగును. ఒక వ్యక్తి యొక కావ్యమును విమర్శించుతఱి కావ్యమునంతను విశాలదృక్పథముతోఁ జూచి యందుండు పాత్రల పోషణ, యౌచిత్యమును, పాటించి శీల ప్రకటన సమయముల నవలోకించి, ప్రకరణము గుర్తెఱింగి, పాత్రల యవలోకన విస్తారముల నిశ్చయించి, కవి నైజమును, నీతిని వెల్లడిచేయవలెను. అటులు చేయనిచో విమర్శన లక్షణహీన మగును; ఏకగ్రీవ మగు భావములకు నెల వుండదు. అదియునుగాక ప్రాచీనకావ్య విమర్శనము పట్ల మఱింత జాగరూకత యుండవలెను. కారణము, కవియొక్క కాలపరిస్థితులు తెలియకుండుటయు. చరిత్రాత్మక విమర్శనము లిక్కాలమున నవసరము. కవియొక్క కాలమున విమర్శకుఁడు జీవించియున్నాఁడని యెంచి విమర్శింపవలెను.

ఇట్టి విమర్శనము ఆంగ్లేయ విద్యాధికులకుఁ దెలియునుగాని తెలుఁగువిద్య నభ్యసించిన వారికిఁ దెలియుట దుష్కరము. విమర్శన కొఱకు విమర్శింపరాదు. విమర్శకు వలసిన విషయమున్నంగాని విమర్శన పస చెడును. విమర్శకులకు గౌరవము కలుగదు. సహృదయులు శాంతచిత్తముతో నీభావముల నన్వయించుకొనెదర నెడు నభిలాషతో దీనిని వ్రాసితిని.

నొకఁడును, గాళిదాససమకాలీనుఁడును, దత్ప్రతిస్పర్థి యని జనశ్రుతి గలవాఁడు నగు "ఘటకర్పరుఁడు" రచించిన 'యమకకావ్యమే' కాళిదాసుని మేఘదూత కుపజీవ్య మని కొందఱయభిప్రాయము. ఒకానొకతరుణీమణి యత్యంతదుర్భర మగుభర్తృవిరహవేదనముచే దోదూయమానమానస యై, వర్షాకాలమారంభ మగుడు, తా ననుభవించు నతివేలవిభువిరహమును దనప్రియుని కెఱింగించి పుణ్యముఁబొందని యియన్మార్గవిహార మొనరించు మేఘముల నభ్యర్థించినట్టులు, ఘటకర్పరకావ్యమున [8—13 శ్లో] వర్ణింపఁబడియున్నది. కాని విక్రమాదిత్యుని 'నవరత్న' వృత్తాంతమునకుఁ జారిత్రకప్రమాణము లేకపోవుటచే, 'యమకకావ్య' 'మేఘదూత'లసంబంధమును నిర్ణయించుట దుశ్శకము.

*ఆచార్య 'అర్థర్ బెరిడేల్ కీత్' మహాశయుఁడు [Dr. Prof. A B Keith] ఈనడుమను బ్రచురించిన [September, 1928] "సంస్కృతసారస్వతచరిత" మను బృహద్గ్రంథరాజమున నిట్టులు వ్రాసియున్నాఁడు.

" That the work of Ghatakarpara is carleir than Kalidasa is deduced by Jaccbi [Ramayani ? P. 126] from the fact of Ghatakarpara's boast, which later was not justified; if however, the poem when first written set a model in this form of composition, then it might be preserved when it had ceased to be pre-eminent on the score of its originality. This conjecture seems wholly implausible, example of a text being preserved as a literary curiosity is unknown, and Ghatakarpara evidently was ranked higher by Indian taste than by modern opinion, for he was made one of the nine jewels of Vikramaditya's court as contemporary of Kalidasa"*

[Prof. Keith's 'History of Sanskrit Literature. P. 201]

కాళిదాస 'మేఘదూత'కుఁ గలజనానుమోదము.

అభిప్రాయభేదము లెట్టులున్నను, 'దూతకావ్యముల'కుఁ గాళిదాసుఁడు పెట్టినది భిక్ష. యని దృఢముగా విశ్వసింపనగు. ఈనవ్యకావ్యకల్పనము సంస్కృతకవితాచరితమున నత్యంతగణనీయాంశము. ఈనూతనకావ్యసృష్టి యత్యంతము జనానుమోదముం బడసినది. అఖిలైరోపాఖండసారస్వతములలోఁ గలకరుణరసాత్మకకావ్యములలో [Elegaic Literature] నొకటి యైనను గాళిదాసుని "మేఘదూత"తోఁ దులతూఁగునది లేదని పాశ్చాత్యవిద్వాంసుఁ డొకఁడు(1) [M. Hippotyte Fanche] నొక్కి వక్కాణించి యు

1. ఆచార్య ఫౌదాజీ; 'కాళిదాసు'నుగూర్చిన యుపన్యాసము 1 వ పుట.

న్నాఁడు. దూతకావ్యములలోని కెల్లఁ బ్రాచీనతమ మగుసీ "మేఘదూత" ప్రాచీనకాలమునుండియు సార్వజనీన మై భాసిల్లెను. అర్వాచీనకవు లనేకులు దీని ననుకరించి కావ్యముల రచించుటయే, తత్సార్వలౌకికానుమోదమున కుజ్జ్వలోదాహరణము. రచనాకాల మిదమిత్థ మని నిర్ణయింపఁగూడిన కాళిదాస "మేఘదూతా"నుకృతులలో నెద్దియు, క్రీ. శ. 12 వ శతాబ్దమునకుఁ బూర్వము నిర్మింపఁబడి యుండలేదు. అట్లు లనుటచేఁ దత్పూర్వము "మేఘదూత"కుఁ బ్రచుర ప్రచారము లేదని యెంచఁ జనదు. అలంకారికసార్వభౌముఁ డగుభామహుని 'కావ్యాలంకారము'నందలి [1 పరి 42-44 శ్లో] వాక్యములంబట్టి యాతనికాలముననే "మేఘదూత"కుఁ బ్రతిబింబము లున్నట్లు లెంచఁదగును. కేవల వాదాభిలాషతో నీవాక్యమును నిరసించినను, క్రీ. శ. 8 వ శతాబ్దిలోని, జినసేనుని "పార్శ్వాభ్యుదయ"మంత ప్రాచీనకాలముననే "మేఘదూత"కు సార్వజనికామోదము గల దని యుద్ఘోషించుచున్నది. "పార్శ్వాభ్యుదయము" మేఘదూతసమస్యాపూరకకావ్య మని యివలనే వ్రాసియుంటిమి. [ఇట్టివి-చూ XIII చేతోదూత; XVI నేమిదూత; XXXIII మేఘదూతసమస్యాలేఖ; XXXVI చారిత్రసుందరగణికృత "శీలదూత"] ఆకాలముననే "మేఘదూత" ప్రచుర ప్రచారముం బడసి యుండినఁగాని, జినసేనుఁడట్టులు "మేఘదూత"లోని తురీయపాదముల సమస్యాపద్ధతిం దనకావ్యములోఁ జొప్పించి యుండఁడు. ఈపద్ధతి నర్వాచీనకవులు "మేఘదూత" ననుకరించినట్టులు వ్రాసి యుంటిమి. అందువలన నాకావ్యము నెడల సర్వజనులకుఁ గలయనుమోదము కరతలామలకీకృతము. 'సింహాలి, టిబెటాన్' [Simhalese and Tibetan] భాషలలో నుపలబ్ధము లగు ప్రాచీనతరము లగుమేఘదూతానువాదములవలనఁగూడ నాకావ్యము సర్వజనమనఃపీఠికల నెట్లు లధివసించియున్నదో తెలిసెడిని.(2)ఈకావ్యమునకుఁ గలవ్యాఖ్యానసంఖ్య యసామాన్యము. ఆఫ్రెట్

2. గుణతిలకునకు (W. Gunatilaka) 'కాండీ' (Kandy) లో సింహాళీభాషలో "మేఘదూత"కు దండాన్వయ (Paraphrase) గ్రంథ మొకటి దొరకినది. సంస్కృతకావ్యముతోఁ జేర్చి దీనిని "పెన్‌బోక్" (The Hon. T. B. Panbokke) కొలంబో లో 1893 సం. ప్రచురించెను. తంజాపూరులో "మేఘదూత"కు "టిబెట్" భాషానువాద మొకటి కలదు. దీనిని దీనికి "జర్మన్" భాషాంతరీకృతితోఁ జేర్చి 'బెర్లిన్'నగరమున 'బెక్' (Dr. Beck) అనువాఁడు 1907 సంగునఁ బ్రచురించెను.

—"ఫాల్టెన్" పండితప్రచురిత మగు 'మేఘదూత' యొక్క పీఠిక (VIII పు) నుండి,

పండితుని "ముద్రితాముద్రితసంస్కృతగ్రంథసూచిక" [Prof. T. Aufrechts, 'Catalogus Catalogorum"]లో నీకావ్యమున కేఁబదివ్యాఖ్యానము లున్న ట్లులు వ్రాయఁబడియున్నది.

ఈఖండకావ్యమున కింతమందిపండితులు వ్యాఖ్యానములొనర్చుటయే జనులమనంబుల నీకావ్య మెట్టులరికట్టినది చెప్పక చెప్పుచున్నది. ఏకావ్యమునకు నింతటిజనానుమోద మున్నటు లశ్రుతదృష్టపూర్వము. సుప్రాచీనకాలముననే యీకావ్యమునకుఁ గలిగిన జనానుమోద మిన్నిశతాబ్దములనుండి నిరంతరముగా నీభారతవర్షముననే కాక యావత్ప్రపంచమున నేఁటిదనుక విలసిల్లియున్నది.

సంస్కృతదూతకావ్యపరిణామచరిత్రము.

సంస్కృతదూతకావ్యవికాసము నారయునప్పుడు కాళిదాసుని "మేఘదూత"కుఁ బ్రతిబింబకల్పము లగుప్రాచీనదూతకావ్యముల మొదటఁ బరిశీలింపవలెను. 'మేఘదూత' లోని యితివృత్తముయొక్క ఛాయ భవభూతి మహాకవి కృత "మాలతీమాధవము"నఁ గానవచ్చుచున్నను, నంతకంటె నర్వాచీనమగు ధోయీకవిరాజకృత మగు "పవనదూత"మే 'మేఘదూతా'ను కృతులలోఁ బ్రాచీనతమ మని చెప్పనగు. "మాలతీమాధవము"న నాయకుఁ డగుమాధవుఁడు తా ననుభవించు విరహవేదనను దనప్రాణేశ్వరితోఁ జెప్పవలయు నని మేఘుని బ్రార్థించినట్టులు వర్ణింపఁబడియున్నది.

"మాధవః:—.........ఆకర్ణ్య, అయం ప్రతిరవభరితకన్దరానన్దితో ష్ణాకలకేకానుబన్ధినా హుఙ్కృతేన, మా మనుమన్యతే, యావ దర్థయే భగవన్! జీమూత!"

శ్లో. దైవా త్పశ్యే ర్జగతివిచర న్నిచ్ఛయా మత్ప్రియశ్చే
దాశ్వాస్యాదౌ తదనుకథయే ర్మాధవీయా మవస్థామ్
ఆశాతన్తు ర్నచ కథయతా త్యన్తముచ్ఛేదనీయః
ప్రాణత్రాణం కథమపి కరో త్యాయతాక్ష్యాః స ఏకః.

[మాలతీమాధవము 9 అఙ్కము 162 పుట. జీవానన్ద విద్యాసాగరపరిశోధితప్రతి. 1876]

మేఘదూతానుకృతులలోఁ 'బవనదూత' కంటెఁ బ్రాచీనతరము మృగ్య మనవచ్చును. ఉపలబ్ధదూతకావ్యముల రచనాకాలము చాలవఱకు మనకుఁ దెలియుచున్నవి నాయా కావ్యములు "పవనదూత" కంటెఁ బ్రాచీనము

లని సిద్ధాంతీకరించుట దుశ్శకము. ధోయీ "పవనదూత" కంటెఁ బ్రాచీనము లగు మేఘదూతప్రతిబింబము లనఁదగు కావ్యము లనేకము లుండియుండు ననుటకుఁ బ్రబలప్రమాణములు లేకపోలేదు. ప్రాచీనభారతీయకవుల గ్రంథములవలె నీకోమలకావ్యకన్యలు కాలదండప్రఘాతమువలన నంతరించియుండును. లేక, యాలంబనాభావముచే నేమూలనో యసూర్యంపశ్యము లై యుండి, ప్రత్నతత్త్వాన్వేషణదత్తమనస్కుఁ డగు నేరసికశిరోమణికొఱకో, యుభయతారకముగ నిరీక్షించుచున్నవో!

ప్రాచీనాలంకారికుఁ డగు నాచార్యభామహుఁడు [క్రీ. శ. 7 వ శతాబ్దాంతము—8 వ శతాబ్దాది] "కావ్యాలంకారము" లో నయుక్తిమద్దోషమును విచారించుచు నిట్లులు వ్రాసియున్నాఁడు:—

1 "శ్లో. అయుక్తిమ ద్యథా దూతా జలభృన్మారుతేన్దవః
తథా భ్రమర హారీత చక్రవాక శుకాదయః. 42

2 శ్లో. అవాచోఽవ్యక్తవాచశ్చ దూరదేశవిచారిణః
కథం దూత్యం ప్రపద్యేర న్నితి యుక్త్యా నయుజ్యతే. 43

3 శ్లో. యది చోత్కణ్ఠయా యత్తదు న్మత్తఇవ భాషతే
తథా భవతు భూమ్నేదం సుమేధోభిః ప్రయుజ్యతే! 44

['కావ్యాలంకారము' I పరి. 42—44 శ్లో 15—16 పు;
P. V. Naganatha Sastri's Edition 1927]

మేఘము, వాయువు, చంద్రుఁడు, భ్రమరము, హారీతము, చక్రవాకము, శుకము—వీనిని దూత్యకార్యమునకు నియోగించినట్లులు వర్ణించిన నయుక్తిమద్దోషము సంభవించును. ఇందుఁ గొన్ని వాగ్విహీనములు, కొన్ని యవ్యక్తవాగ్యుతములు. ఇవి దూతకార్యము నెట్లులు నిర్వహించునో యోజింప నలవికాకున్నది. విరహోత్కంఠచే నున్మత్తప్రాయు లగువా రట్టిదూత్యకల్పనకుఁ బాల్పడుదురుగాక! దృఢవ్యుత్పన్ను లగు కవికుంజరులు కూడ నచేతనదౌత్యకల్పన నవలంబించియున్నారు.

భామహశ్లోకములవలన నప్పటికే మేఘదూత, వాతదూత, ఇన్దుసన్దేశము, భ్రమరదూత, హారీతదూత, రథాఙ్గదూత, శుకసన్దేశము, మొదలగు నామములు గలదూతకావ్యములు విశేషప్రచారముం బడసిన వనియు, నవి కాళిదాస "మేఘదూత" కుఁ బ్రథమానుకృతు లనియు నిస్సందేహముగఁ బ్రతిపాదింపవచ్చును.

ఆచార్య "ఆర్థర్ బెరిడేల్ కీత్" మహాశయుఁడు కాళిదాసుని 'మేఘదూత' ధోయీకృత "పవనదూత"కుఁ బూర్వమే వత్సభట్టిచే ననుకరింపఁ బడిన దని వ్రాసియున్నాఁడు.

"The poem (Meghaduta) is already imitated by Vatsabhatti and it produced a crop of feeble attempts, the earliest perhaps the Pavanaduta of Dhoyika (12th century)"

—Prof A B Keith's "Classical Sanskrit Literature" P. 36.

ఇది కేవలము భ్రమవిజృంభిత మని చెప్పక తప్పదు. ఏలన, మన కుప లబ్ధ మగు "దశపురశాసన మొక్కటియే వత్సభట్టిప్రణీత మగుగ్రంథ మని సారస్వతలోకమున నెంచఁబడుచున్నది. నేఁటి వఱకు దీనికి భిన్నవాదము లేదు. ఈశాసనమునందలి వర్షర్తువర్ణనమునకుఁ గాళిదాసున కారోపిత మగు "ఋతుసంహారము" నందలి వర్షర్తువర్ణనమునకు సాదృశ్యము కానవచ్చెడిని. కాళిదాసుని "మేఘదూత" లోని భావములు కొన్ని యీశాసనమున ననుకరింపఁబడియున్నవి.

* I "మేఘదూత" II స. 1 శ్లో.

శ్లో. విద్యుత్వంతం లలితవనితాః సేన్ద్రచాపం సచిత్రాః
సంగీతాయ ప్రహతమురజాః స్నిగ్ధగంభీరఘోషమ్
అన్తస్తోయం మణిమయభువస్తుఙ్గ మభ్రంలిహాగ్రాః
ప్రాసాదా స్త్వాం తులయితు మలం యత్ర తైస్తై ర్విశేషైః.

ఈశ్లోకము నకు మెఱుఁగుపెట్టఁదలఁచియే వత్సభట్టి తన శాసనమున నీక్రిందిశ్లోకముల రచించె నని నిర్వివాదముగఁ జెప్పనగు. వత్సభట్టి కాళిదాసునికంటె నర్వాచీనుఁ డని గీర్వాణవిద్వల్లోకము సిద్ధాంతీకరించియే యున్నది.

శ్లో. చలత్పతాకా న్యబలాసనాథా న్యత్యర్థశుక్లా న్యధికోన్నతాని
తడిల్లతాచిత్రసితాభ్రకూట తుల్యోపమానాని గృహాణి యత్ర.

శ్లో. కైలాసతుఙ్గశిఖరప్రతిమాని చాన్యా న్యాభాన్తి దీర్ఘవలభీనిసవేదికాని
గాన్ధర్వశబ్దముఖరాని నివిష్టచిత్రకర్మాణి లోలకదలీవనశోభితాని.

[Fleet: "Corpus Inscriptions in India"—Vol. III Pp 81 ff]

II "హంసశ్రేణీరచితరశనా నిత్యపద్మానలిన్యః"　　[మేఘదూత]

"యత్రసరాంసి.........................

విలోలవీచీచలితారవిన్దపతద్రజః పిఞ్జరితైశ్చ హంసైః"—వత్సభట్టిశాసనము.

[Fleet: "Corpus Inscriptionum Indicarum"—Vol. III P 81 ff]

III "యత్రోన్మత్తభ్రమరముఖరాః పాదపా నిత్యపుష్పాః [మే. దూ.]

"స్వపుష్పభారావనతైర్నగేన్ద్రైర్మదప్రగల్భాలికులస్వనైశ్చ"

—వత్సభట్టి.

[పై నుదాహరించిన కాళిదాసవత్సభట్టికవితాసామ్యమును, యస్. సి. డేపండితుని "కాళిదాసవిక్రమాదిత్య" విచారమను గ్రంథము (40-42 పు) నుండి స్వీకరించితిని. Principal, Prof. S. C. De, M. A., I. E. S. (Rtd) "Kalidasa and Vikramaditya."—March 1928.] "మేఘదూత" లోని కొన్ని భావముల వత్సభట్టి పరిగ్రహించి తన "దశపురశాసనము" లో ననుకరించినంతమాత్రమున నాతఁడు "మేఘదూతా"నుకృతికర్త యెట్లగును? "మేఘదూత" లోని యితివృత్తము వేఱు, వత్సభట్టిశాసనములోని యితివృత్తము వేఱు. దూతకావ్యమున కుండవలసిన ముఖ్యలక్షణము లీశాసనమునఁ గానరావే! వత్సభట్టి ధోయీ "పవనదూత" వలెఁ గాని, వేదాంతదేశికుల 'హంససందేశము' వలెఁ గాని దూతకావ్యమును వ్రాయలేదే! అపుడు గదా వత్సభట్టిని మేఘదూతానుకృతికారులలోఁ జేర్పఁదగును. కావునఁ బ్రకృత పరిశోధనలవలన మనకుఁ దెలిసినంతవఱకు ధోయీకృత 'పవనదూత'యే సముపలబ్ధదూతకావ్యములలో 'మేఘదూత'కుఁ బ్రాచీనప్రతిబింబము.

శ్లేషయమకచక్రవర్తి యగు వేంకటాధ్వరి మహాకవి నిర్మిత మగు "విశ్వగుణాదర్శము" లోఁ గాళిదాసుని 'మేఘదూతా'నుకరణచ్ఛాయలు గానవచ్చెడి నని హుల్ట్‌ష్ (Dr. Hultzsch) పండితుఁడు వ్రాసియున్నాఁడు. (3) కాని యిది మాకు సమంజసముగాఁ జూపట్టదు. (4) కృశానునిశ్వాసను

3 'హుల్ట్‌ష్' పండితప్రకటిత 'మేఘదూత'—పీఠిక IX పు.

4. 'హుల్ట్‌ష్' పండితుని యభిప్రాయము నాకు సమంజసముగాఁ జూపట్టుచున్నది. 'విశ్వగుణాదర్శము' దూతకావ్యము కాదు; కాని తద్రచనావసరమున వేంకటాధ్వరి దృష్టిపథమునఁ గాళిదాసమేఘదూత యున్నట్టులే తోఁచెడిని. లోకజ్ఞానమున దేశజ్ఞానమునఁ గాళిదాసుఁ డద్వితీయుఁడు. దేశమునందలి దర్శనీయప్రదేశముల యభివర్ణనము కావ్యమున కౌన్నత్యాపాదకము. అందుచేఁ బూర్వమేఘమున "వక్రః పన్థా" (28 శ్లో) అనుశ్లోకమున 'నీవు చుట్టుత్రోవ నైనను లోచనలోభనీయ మగునుజ్జయినీనగరము విడువకుగా వెడలుము. అయాసంబాతిరేకము ననుభవింపుము. లేనిచో నీజీవితము నిష్ఫలము సుమీ' యని మేఘునికి దేశదిదృక్షం గలిగించి, అవన్తి, మహాకాళము, దేవగిరి, దశపురము, బ్రహ్మావర్తము, గంగానది, కనఖలగిరి, క్రౌంచము, కైలాసము, మానససరోవరము, అలకానగరి మొదలగు దేశముల, నగరముల, క్షేత్రముల, పర్వతముల, నదుల

లను నిరువురు గంధర్వులు విశ్వావలోకస్పృహచే నొకానొకవిమానముమీఁద నాసేతుసీతాచలము ప్రయాణముచేయుట విశ్వగుణాదర్శమున వర్ణింపఁబడియున్నది. అకృశాసూయుఁ డగుకృశానుఁడు దోషైకదృక్కగుటచేఁ బ్రతివిషయమునఁ గేవలరంధ్రాన్వేషణపరాయణుఁడై యీకావ్యమునఁ బురోభాగిపదము వహించును. విశ్వావసుఁడు విశ్వగుణగ్రహణకౌతుకి యగుటచే క్షీరనీరవివేచనముగల హంస క్షీరమునే స్వీకరించినట్లు, ప్రతివిషయమునందలి గుణమునే పరిగ్రహించును. ఈచంపువునందలి విమానయానము కేవలము కవిమనీషామహత్త్వోద్భూతము.

కాళిదాసునకుఁ బిమ్మట రచింపఁబడిన దూతకావ్యము లన్నిటికి నాతని మేఘదూతయే యుపజీవ్యము. ఈకావ్యములలోఁ బ్రతిపదమున (At every step) ననఁగాఁ బ్రతివిషయమునఁ గాళిదాసానుకరణము సుస్ఫుటముగా గోచరించుచుండును. ఈయనుసృతి ఛందోవిషయమునఁ గూడఁ గాననయ్యెడిని. కాళిదాసుని మేఘదూతలో మన్దాక్రాన్త ముపయోగింపఁబడుటచే సాధా

నభివర్ణించి, తనదేశజ్ఞానమును బూర్వమేఘమున విశదీకరించెను. ఈవిషయములకుఁ బ్రతిబింబము విశ్వగుణాదర్శమున గానఁబడుటలేదా! వియన్మార్గవిహారి కావున మేఘునకు దేశము చూచుటకు విమానాపేక్షలేదు. కృశానువిశ్వావసులు మానవమాత్రులు గాన దేశమును విహంగమదృష్టి(Birds eye view) నవలోకింపవలె ననిన విమానసాహాయ్య ముండితీరవలెను. ఇందౌచిత్యభంగము కానేరాదు. 'మేఘదూత'లో మేఘునకు యక్షుఁడు దేశావలోకనాపేక్షం గలిగించినట్లులు వర్ణింపఁబడెను; 'విశ్వగుణాదర్శము'లో విశ్వావలోకస్పృహచేతనే యీగంధర్వయుగ్మము విమానయానమునకుఁ బూనినట్లులు "విశ్వావలోకస్పృహయా" అనుశ్లోకమువలనఁ దెలియఁబడిని. పూర్వమేఘములో వలె నిందును, నదులు, గిరులు, క్షేత్రములు, నగములు, దేశములు, దేశాచారములు, మొదలగునవి వర్ణింపఁబడినవి. 'మేఘదూత' దీని కుపజీవ్య మైన దనుట యసమంజసము కానేరదు. పూర్వోక్తరీతి నీరెండుకావ్యములకు సామ్యము గాననయ్యెడిని. విశ్వగుణాదర్శము దూతకావ్యము కాదు. అందుచేతనే వేంకటాధ్వరిని, మేఘదూత ననుకరించి దూతకావ్యములు రచించినకవులలోఁ జేర్పలేదు. 'శీలదూత'లో దూతప్రసక్తియే లేదు, అయినను మేఘదూతనామగంధ ముండుటచే, ప్రకృతవ్యాసమునఁ దత్ప్రసంగముచెప్పక తప్పినదిగాదు. రావణసంహారానంతరము శ్రీరామచంద్రుఁడు పుష్పకవిమానారూఢుఁడై యయోధ్యానగరమునకు వచ్చుచు నడుమ ననేకదర్శనీయప్రదేశముల సందర్శించినట్లులు, భవభూతి "మహావీరచరితము"లోను, భట్టమురారి "అనర్ఘరాఘవము"లోను వర్ణించియున్నారు. ఇవికూడ వేంకటాధ్వరి దృక్పథమున నుండె ననవచ్చును. 'ప్రద్యుమ్నానంద'నాటకములో (V అంకము) వేంకటాధ్వరి, ప్రద్యుమ్నాదులు విమానము మీఁద మధురానగరమునకు వచ్చుచు, నడుమ ననేకప్రదేశముల సందర్శించినట్లులు వర్ణించియున్నాఁడు. [E. R] #

రణముగా నన్నిదూతకావ్యములలో నిదియే యుపయోగింపఁబడెను. ఈసూత్రమున కొండుకెం డపవాదములు (Exceptions) లేకపోలేదు. ఉదాహరణకు రూపగోస్వామి "హంసదూత"లో శిఖరిణీవృత్తమును, విష్ణుదాసుని "మనోదూత" యందు వసన్తతిలకము నుపయోగింపఁబడినవి. మేఘదూతలోని యితివృత్తమువలెనే, ప్రియుఁడు ప్రియురాలికిఁ గాని, ప్రియురాలు ప్రియునికిఁ గాని మదనసందేశముసంపుటయే యీకావ్యములన్నిటియందలి యితివృత్తము. వీనిలోఁ జాలవఱకు మేఘదూతపదభావానుకరణములు రెండును జూపట్టెడిని. మేఘదూతలోని భావములో లేక తాదృశభావము లించుకమార్పులతోనో యీప్రతిబింబకావ్యములలో గోచరించెడిని. కొన్నియెడలఁ గాళిదాసుని పదములును బదబంధములు నట్టులే యీకావ్యములలోఁ బరిగ్రహింపఁబడియున్నవి. *క్షేమేంద్రుఁడు "కవికంఠాభరణము"లో [I సంధి; 3-4 శ్లో] వివరించిన ఛాయోపజీవి, పదకోపజీవి, పాదోపజీవి, సకలోపజీవుల కీదూతకావ్యకవులను లక్ష్యీకరింపనగును. ఈకవితానుకరణమునకుఁ గొన్నియుదాహరణములంజూపెద.

I 'కామార్తాహి ప్రకృతికృపణాశ్చేతనాచేతనేషు'

—కాళిదాసుని "మేఘదూత" I స. 5 శ్లో.

(1) 'యుక్తాయుక్తం సమదమదనావేశతోఽవిన్దమానా'

—జైనమేఘదూత I స. 9 శ్లో.

(2) విశ్లేషేణక్షుభితమనసాం మేఘశైలద్రుమాద్యా
యాచ్ఞాదైన్యం భవతి కిముతత్వాపిసంవేదనార్తే.

—వేదాంతదేశికులు; "హంససన్దేశము." I ఆ. 5 శ్లో.

(3) "దూతం మోహాత్పవనమహ్రుదంప్రాహిణో దస్రునేత్రః,
ప్రాయో మోహో భవతి భవినాం బోధశూన్యత్వహేతుః'

—వాదిచంద్రుఁడు: "పవనదూత" 1 శ్లో.

(4) 'నతస్యాద్దోషోఽయం యదిచవిహగంప్రార్థితవతీ.
నకస్మిన్ విస్రంభం దిశతి హరిభక్తిప్రణయితా ?

—రూపగోస్వామి : 'హంసదూత ? 8 శ్లో.

(5) "క్వాయంప్రాయః పవనసలిలజ్యోతిషాం సన్నికాయః
క్వార్థశ్చాయం ప్రవణకరణైర్యోవిధేయః సమర్థః

హార్షోత్కర్షా దితి స సహసా౽చిన్తయ న్మానవిహాం స్తం
కామార్తాహి ప్రకృతికృపణా శ్చేతనాచేతనేషు'

—మేఘవిజయుఁడు : 'మేఘదూతసమస్యాలేఖ' 5 శ్లో.

II. "యాచ్ఞామోఘావరమధిగుణే, నాధమేలబ్ధకామా'

—కాళిదాసుని 'మేఘదూత' 1 స. 6 శ్లో.

"నయాచ్ఞాసత్పతే ప్రజతిహి కదాచిద్విఫలతామ్"

—రూపగోస్వామి : 'హంసదూత' 9 శ్లో.

III. ["గుర్వపి విరహదుఃఖ మాశాబన్ధః సాహాయతి" శాకుంతలము IV అ. 16 శ్లో.

"ఆశాబన్ధః కుసుమసదృశం ప్రాయశో హ్యంగనానాం
సద్యఃపాతి ప్రణయిహృదయం విప్రయోగేరుణద్ధి"

—కాళిదాస 'మేఘదూత' 1 స. 10 శ్లో.

(1) 'ఆశాపాశః కిలచలదృశా మాశ్రయఃపోషితానాం'

—లక్ష్మీదాసుని "శుకసందేశము' 12 శ్లో.

[(2) "ఆశాతన్తు ర్నచకథయతా త్యక్తముచ్ఛేదనీయః
ప్రాణత్రాణం కథమపికరో త్యాయతాత్ముః సపకః'

—భవభూతి : 'మాలతీమాధవనాటకము' IX అ.]

(3) 'ఆశాపాశైః సఘనవనవైః కుర్వతీప్రాణబన్ధమ్'

—'ఉద్ధవసన్దేశము' (రూపగోస్వామి?) 83 శ్లో.

(As quoted by Prof. Nandargikar)

IV. 'స్థిత్వాతస్మిన్వనచరవధూభుక్తకుఞ్జేముహూర్తం'

పూర్వమేఘము. 19 శ్లో.

'హిత్వా కాఞ్చీ మవినయవతీ భుక్తరోధోనికుఞ్జాం'

—ధోయీ : 'పవనదూత' 15 శ్లో.

V, 'సంసర్పన్త్యాః స్థలితసుభగం దర్శితావర్తనాభేః'

—పూర్వమేఘము. 29 శ్లో.

'సంసర్పన్తీ ప్రకృతికుటిలాం దర్శితావర్తచక్రాం'

—ధోయీ : 'పవనదూత' 34 శ్లో.

VI. 'నిత్యజ్యోత్స్నాః ప్రతిహతతమోవృత్తిరమ్యాః ప్రదోషాః'

—ఉత్తరమేఘము. 3 శ్లో.

'ప్రత్యాసన్నోత్తాస్న మంద మవిరళం కుర్వతేయ శ్రేయూనామ్'
—ధోయీ : "ప. దూ." 42 శ్లో.

VII. "విద్యుద్గర్భ స్తిమితనయనాం"—మేఘదూత II. 37.
"ఆసాద్యైతాః కమపిసమయం" ధోయీ. "ప. దూ" 61.

VIII. "శ్రోష్యత్యస్మాత్"—ఉత్తరమేఘము. 36.
త్వత్తః శ్రోష్యత్యవహితమనాః" "ప. దూ" 96.

IX. ["ప్రజాగరాత్ ఖలీభూత' శాకుంతలము. IV. 22.]
"కష్టావస్థం" ప. దూ' 84.

X. "గత్యుత్కమ్పాత్? "ఉ. మే' 11.
"భామస్త్రీనాం' "ప. దూ' 49

XI. "దీర్ఘీకుర్వన్" "పూ. మే" 32.
"కంపాపాథః కమలవనికా' : వేదాన్తదేశికులు : "హం. స'

XII. "ఆపృచ్ఛస్వ"—"పూ. మే' 12.
"ప్రక్షీణాంత్వద్విరహసమయే' 'హం. స."

XIII. "పాదన్యాసైః' 'పూ. మే." 38.
"స్రస్తాపీడ ప్రచలదలకం" "హం. స."

XIV. "అన్తఃశుద్ధ స్త్వమపి" పూ. మే. 52.
"వక్ష్యస్సర్బహిరపిపరాం" హం. స.

XV. 'విద్యుత్వన్తం' ఉ. మే. 1.
'లీలాఖేలం' హం. స. II ఆ.

XVI. 'జాతామన్యే' ఉ. మే. 23, 24.
'ఇన్దోర్దైన్యం' ఉ. మే. 23, 24.
'వర్షాకీర్ణా మివకమలినీం' హం. స.

XVII. "భర్తుర్మిత్రం" ఉ. మే. 39.
"పత్యుస్సఖి" హం. స.

ఇంకను గవితానుకరణమునకు లక్ష్యముల బహూకరింపవచ్చును.

జార్మన్య (Germany) దేశీయుండును, సనుత్తమకావ్యనాటక నిర్మాతయునగు 'షిల్లర్' Schiller—1759—1805 A. D) మహాకవి "మేరీస్టుఅర్ట్" 'Mary Stuart') అనునాటకములో నొకానొకఘట్టమున మేఘదౌత్యము నవలంబించెననియు, సింహాళని యా చిలీసంపద శిరద మగుచున్నదనియు

ఏ. బి. కీత్ పండితుఁడు వ్రాయుచున్నాఁడు: "Schiller, who in his '*Maria Stuart,*' makes the captive queen bid the clouds as they fly south, greet the land of her happy youth, uses the motif in more effective guise; the hapless queen is well aware that for her, there is no more chance of seeing again the fair land of France and her position evokes true pathos"

—Prof. A. B Keith : 'Cl Skt. Lit ? P. 35

'మేరీస్టుఆర్టు' అను స్కాట్లాండు రాణి శత్రువులచేఁ గారాగారమున నుంపఁబడెను. తనకీ కారాగృహబంధమునుండి విమోచనము లేదనియు, నిఁక నెన్నఁటికిఁ దనకుఁ బ్రియమైన తన "ఫ్రాన్సు" (France) దేశమును సందర్శించుభాగ్యము లభింపఁదనియు నామెదృఢముగా విశ్వసించి, వియన్మార్గమున విహరించు మేఘములం జూచి, తాను శత్రుమధ్యమునఁ బడుకష్టములఁ దన ప్రజలకుఁ దెలుపవలె నని యభ్యర్థించెను. ఈపట్టు మత్యంతకరుణరసోత్పాదనక్షమమై యున్నది. కుసుమసుకుమార మైనను "మేఘదూత" యందాశాబంధము నాయికానాయకప్రాణత్రాణహేతు వగుచున్నది. ("Ef. Hope to enjoy is better than hope enjoyed") "మేరీస్టుఆర్టు" నకు స్వదేశసందర్శనభాగ్య మెన్నఁటికిని లభింప దని తెలియుటచే నిట నాశాపాశప్రసక్తియే లేదు. కావున "మేఘదూత" కంటె నిందు విశేషముగాఁ గరుణరస మొలుకుచున్నదనుట వాస్తవమే.

ఈపట్టున కాంగ్లభాషానువాదముం జూపెద :—

Mary :—" Fast fleeting clouds ! Ye meteors that fly ;
Could I but with you sail through the sky !
Tenderly greet the dear land of my Youth !
Hear I am capture ! Oppresse'd by my foes,
No other than you may carry my woes
Free thro' ether your pathway is seen,
Ye own not the power of this tyrant queen."

—(Schiller's Works). " Mary Stuart.". III Act i sc. (Page 270.

కాళిదాసుని 'మేఘదూత' మనసునం దుంచుకొనియే 'షిల్లర్' ఈ వాక్యముల రచించె నని, ఆచార్య "మెక్డానెల్" పండితుఁడు వ్రాసియున్నాఁడు. 5.

---

5. Dr. Prof. Aurthur A. Macdonell, M. A. Ph.D , "History of Sanskrit Literature " XII Chapter P. 335 ; 1913 Edition.

గతశతాబ్దిలోని యాంగ్లకవిసార్వభౌముఁ డగు (Poet Laureate) 'అల్ఫ్రెడ్ టెన్నిసన్' (Alfred Tennyson) మహాకవి 'రాజపుత్త్రి' (The Princess) అను తనకావ్యములో నొకచోటఁ జాతక (Swallow) దౌత్యము నవలంబించియున్నాఁడు. ఒకానొకరాజకుమారుఁడు "ఇళ" (Ida) యను రాజకుమారికొఱకుఁ జాతకమును మదనదూతగాఁ బంపుట యా 'చాతకగీతము' (చాతకదూత) లో వర్ణింపఁబడియున్నది. ఇందు 8 "త్రిపదలు" (మూఁడుపాదములపద్యములు) 24 పాదములుఁ గలవు. టెన్నిసన్ మహాకవి కీచాతకసందేశరచనావసరమున సంస్కృతదూతకావ్య ముపజీవ్య మైన దని నిస్సందేహముగఁ జెప్పనగును. ఈగీతము నించుక యుదాహరించెదను.

I "O Swallow, Swallow, flying, flying South,
Fly to her, and fall upon her gilded eaves,
And tell her, tell her what I tell to thee

IV O were I thou that she might take me in,
And lay me on her bosom, and her heart
Would rock the snowy cradle till I died

V Why lingereth she to clothe her heart with love,
Delaying as the tender ash delays
To clothe herself, when all the woods are green?

VI O tell her, brief is life but love is long

* * * *

VIII O Swallow, flying from the golden woods
Fly to her, and pipe and woo her, and make her mine
And tell her, that I fallow thee."

—From the "Golden Treasury"- P. 364 Ed. Palgrave]

దూతకావ్యపరిణతి :—ప్రపంచమునందలి నిఖిలవస్తుజాతమును గాలసాహచర్యముచే నేవిధముననో పరివర్తనాదికము నొందుట సామాన్యనియమము. దూతకావ్యవిషయంబునంగూడఁ దద్వ్యతిక్రమము లేశమైనం జూపట్టదు. కాళిదాస 'మేఘదూత' యే యర్వాచీనదూతకావ్యము లన్నిటికి నుపజీవ్యము. ఇతివృత్తమునం దేమి, శయ్యాసంపదయం దేమి 'మేఘదూత' కు నీయర్వాచీనదూతకావ్యములకు నతిమాత్రసామ్యము గానన య్యెడిని. కాలక్రమమునఁ గాళిదాసానుకృతు లగు నీదూతకావ్యము లన్నిటియందుఁ గూడ బరివర్తనము స్ఫుటముగా గోచరించెడిని. అర్వాచీన దూతకావ్యములలో రసవిష

యాదికమునఁ గొన్నిమార్పులు చూపట్టెడిని, కాని యీమార్పులు కవితౌన్నత్యపోషకము లని ప్రతిపాదింపఁజాలము. ప్రాచీనదూతకావ్యప్రపంచమున నచేతనము లైనప్పటికి గమనశీలము లగు మేఘపవనాదులకు దూత్యము కల్పింపఁబడుచుండెడిది. ఈకల్పన మనుత్తమకవితాసురభిళ మని నిశ్శంకనీయముగఁ జెప్పవచ్చును. పిమ్మటఁ జేతనములయ్యును మానవభావానభిజ్ఞము లగుశుకచాతకాదులు దౌత్యకృత్యనిర్వహణమునకు నియోగింపఁబడినవి. తరువాత దౌత్యకర్మకుశలు లగు మానవులవలెఁ, గతిపయకావ్యములలోఁ బురుషుఁడు గాని స్త్రీ గాని దయితాన్తికమునకు దూతగాఁ బంపఁబడినట్లు వర్ణింపఁబడుచుండెను. [ఉదా : ఉద్ధవదూత ; శుకసన్దేశము ; విప్రసన్దేశము.] పిమ్మట నీకల్పనము పరిణతినందఁ, జలనరహితములు, మానసైకగోచరములు నగు ‘భక్తి’ “శీలము”, “మనస్సు” మొదలగునవి దౌత్యమునకు నియుక్తములు కాఁజొచ్చెను, [ఉదా : భక్తిదూతి ; శీలదూత ; మనోదూత] దూతకావ్యము లిట్టులు కాలక్రమమున నంతరార్థగర్భితకావ్యములు (Allegorical Poems) గాఁ బరిణమించెను.

ప్రాచీనములు నవీనములు నగు ననేకదూతకావ్యకల్పలతలు శృంగారరసకల్పద్రుమము నుపాశ్రయించియుండఁ గతిపయనవీనకవులు దూతకావ్యములమున ‘శివేతరక్షతిం’ బడయఁ గోరియు, ధర్మోపదేశం జూపఁగోరియు నింతవఱకు విప్రలంభశృంగారసుగ్రనుము నాశ్రయించిన దూతకావ్యకల్పలతలకు శాన్తరసకల్పభూరుహము నాలంబనముగా నొసఁగిరి. దీనికిఁ బ్రథమసూచన మదూతకావ్య మైనప్పటికి జినసేనుని “పార్శ్వాభ్యుదయము”న గోచరించుచున్నది.

కొందఱు కవిదార్శనికులు [Poet-philosophers] శాన్తరసప్రధానము లగునీదూతకావ్యములద్వారమున మతవిషయములను [Religious tenets] వేదాన్త విషయములను (Philosophical doctrines) సర్వజన సుబోధములుగఁ జేసిరి. (ఉదా : “శీలదూత”) ఇట్టులు మతధర్మప్రకటనాభిలాష, దూతకావ్యపరిణతి కత్యంతము హేతుభూత మైనది.

జైనమతప్రచారకులు సుదూరస్థు లగు తమతమమతాచార్యులకుఁ దమమతప్రచారమునకై తాము చేసినకృషిం దెలిపెడి “విజ్ఞప్తిపత్రము”లనఁబడునుత్తరములు వ్రాయుచుండెను. ఇట్టి ప్రచారకులలోఁ గవనసామర్థ్యసంపన్నులగు

ననేకులు దూతకావ్యరూపమున విజ్ఞప్తిపత్రముల రచించిరి. [ఉదా- చేతో దూత; ఇన్దుదూత].

"భక్తిదూతా"దులందు దూతకావ్యవ్యాజమున మానసోత్కర్షవిధాయకములగు గుణవిశేషముల సమాలోచన మొనరింపఁబడియున్నది. ఔరా! శృంగారరసాత్మకములును, శృంగారాంగీభూతములును, దూతప్రేషణప్రధానములునగు దూతకావ్యముల పరిణామ మెంతవిచిత్రముగా నున్నది! దూతకావ్యములయందుఁ గలిగినయామాధుర్యమే యవి సార్వజనీనాభినందనముం బడసె ననుటకుఁ బ్రబలోదాహరణములు. ఈకావ్యములు సార్వజనీనము లగుటం జేసియే దార్శనికులును, వివిధమతాచార్యులును సామాన్యజనుల కనాస్వాద్యములు ననభిరంజకములు నగు తమతమదార్శనికమతప్రసంగముల నీన నీనదూతకావ్యద్వారమున సర్వజనాభిగమ్యములుగ నొనరించిరి.

దూతకావ్యవైశిష్ట్యము:— గీర్వాణదూతకావ్య పఠనావసరమునఁ బాఠకుల కొకవిశేషము తప్పకస్ఫురించును. దూతకావ్యములు చాలవఱకుఁ బురాణాదితేతివృత్తాత్మకములు. కవులు హిందువులైనచో హిందూపురాణోపవర్ణితము లగు సీతారామ, రాధాకృష్ణుల చరితము నధికరించి యు, జైనులైనచో జినపురాణోదితము లగు నేమినాథ, పార్శ్వనాథ, స్థూలభద్రాదుల చరితముల నధికరించి యు, దూతకావ్యములు రచింపఁబడుచుండెడివి. ఈకావ్యములు సామాన్యముగా విప్రలంభశృంగారరసాత్మకములు. అర్వాచీనములగు 'నేమిదూత' మొదలగు కొన్నికావ్యములు మాత్రము శాన్తరసప్రధానములు. శృంగారము రసములలో నగ్రగణ్య మని యనేకాలంకారికుల యభిమతము. శృంగారము రసరాజ మని యాలంకారికశిరోమణి యగుభోజదేవుఁడు 'శృంగారప్రకాశ' మను బృహద్గ్రంథమునఁ బ్రతిపాదించి యున్నాఁడు. కావునఁ గృష్ణగోపికాలీలల నధికరించి యనేకకవులు "శృంగార" దూతకావ్యముల రచించుట వింత కాఁజాలదు. హిందూకవులు వియోగావస్థయం దున్న రాధాకృష్ణులకు, సీతారాములకుఁ దమదూతకావ్యములలోఁ బ్రాముఖ్య మొసంగియున్నారు. అర్వాచీనకవులలో నొకఁడును జర్వితచర్వణప్రాయ మగు రామకృష్ణులకథనే మఱలమఱలఁ దమదూతకావ్యములకు వస్తువుగాఁ గైకొనుట తప్ప, దూతకావ్యమున కత్యంతోచితమును, సర్వజనవిదితమును, నిఖిలలోకాభిరంజకము నగు నలదమయంతుల ప్రేమకథం గాని, తత్సదృశము లగు

పౌరాణికగాథలం గాని తమదూతకావ్యముల కితివృత్తముగా స్వీకరింపరైరి.
వంగదేశసంస్కృతకవులందఱు సాధారణముగాఁ దమదూతకావ్యముల రాధా
కృష్ణ గాథాసుధాపరిషిక్తములుగాఁ జేసిరి. శ్రీరామచన్ద్ర యశోఘనసార
సురభీకృతము లగుదూతకావ్యములు స్వల్పసంఖ్యాకములు మాత్రమే కలవు.
(ఉదా: భ్రమరదూత XXIV చన్ద్రదూత IX.) అర్వాచీనదూతకావ్యముల
లో రామకృష్ణచరితామృతమునకే ప్రాముఖ్య మొసంగఁబడుటకు, బహుశః,
క్రీ. శ. 14, 15 వ శతాబ్దులలో భారతవర్షమున నందు ముఖ్యముగా వంగ
దేశమున వైష్ణవమత మత్యంతప్రాబల్యము వహించి యుండుటయే కారణ మని
తోఁచెడిని. ధోయీ "పవనదూత" 'విజ్ఞప్తి' పత్త్రాత్మకము లగుదూతకావ్య
ములం దక్క, పురాణప్రసిద్ధి నొందని యైతిహాసికపురుషుని గాని, కాల్పనిక
పురుషుని గాని యధికరించి వ్రాయఁబడినదూతకావ్యములు స్వల్పముగా మా
త్రము చూపట్టెడిని.

దూతకావ్యములలో మఱొకవిశేషము. సాధారణముగా దూతకావ్య
విరచకు లందఱు ఛందోఽన్తరమును విడచి, మందాక్రాంతమునే యాశ్రయిం
చిరి. విప్రలంభశృంగారాభివర్ణనమునకు మన్దాక్రాన్తావృత్తము పరమోప
యోగ మని మొదటఁ గాళిదాసకవీన్ద్రుఁ డుపయోగింప, నించుమించుగా
నర్వాచీనకవు లందఱు గతానుగతికముగ, వృత్తాంతరము నవలంబింపక తమ
తమకావ్యములలో నీవృత్తమునే వినియోగించినట్టులు గానవచ్చెడిని. కాళి
దాసాదులు చేతనదాత్యముం గల్పింపక, యచేతనములనే దూత్యకార్యనిర్వ
హణమునకు నియోగించియుండిరి. ఈవైశిష్ట్యమే దూతకావ్యములకు రామ
ణీయకాతిరేకము నాపాదించుచున్నయది. పురుషులు చేతనజ్ఞానసంపన్ను
లైనను, బురుషదూత్యపరికల్పనవిషయకము లగుకావ్యములు రసికమనముల
నరికట్టఁజాలవు. కాళిదాసాదులకావ్యము లందుచేతనే యచేతనదూతప్రేషణ
విషయకములు గా నిర్మింపఁబడినట్టులు రసికచూడామణులు నుడువుదురు.

దేశభాషావాఙ్మయములలోని దూతకావ్యములు:— దూతకావ్యము
వలె నేశ్రవ్యకావ్యము గాని, దృశ్యకావ్యము గాని, రసికమనంబుల నరికట్టం
జాలదయ్యె. సంస్కృతదూతకావ్యబాహుళ్య మొక్కటియే దీనికిఁ బ్రబలలక్ష్య
ము గాదు; అర్వాచీనకవులు కొందఱు దేశభాషలలోఁ గూడ 'దూతకావ్య
ముల' రచించియుండిరి. సింహళసారస్వతము (Sinhalese Literature) లో

దూతకావ్యము లసంఖ్యాకములుగానున్నవి.(ఉదా, 'మయూరసన్దేశము.' (6) 'కోకిలసన్దేశము' (7) మొద.) క్రీ. శ. 17 వ శతాబ్దిలో నరసింహదాసుఁ డనుకవి ప్రాచీనవంగభాషలో నొక 'హంసదూత'ను రచించెను. రఘునాథదాసుఁ డనుకవి (8) రచించిన సంస్కృత 'హంసదూత' [LVI సం.] కిది యనువాద మని ప్రతీతి. 'హంసదూత' యను నామముతో మాధవగుణాకరుఁడు, కృష్ణచన్ద్రుఁడు (9) నను నిరువురుకవీంద్రులు వంగభాషలో రెండుకావ్యముల రచించినట్లు గ్రంథములవలనఁ దెలియుచున్నది.

*కాళిదాసుని 'మేఘసందేశ'మున కాంధ్రీకృతులఁగూర్చి యిటఃపూర్వమే ప్రసంగించియుంటిమి. వేదాంతదేశికుల "హంససందేశము" పూర్వభాగము విద్వాన్ అభినవపండితరాయ మాడభూషి వేఁకటాచార్యులవారిచేతను, ఉత్తరభాగము శ్రీమత్తి కొంబి వేంకటవరదాచార్యులవారిచేత నాంధ్రీకరింపఁబడియున్నది.(10) తక్కినప్రాచీనసంస్కృతదూతకావ్యము లెవ్వియు నాంధ్రీకరింపఁబడలే దనవచ్చును. (11) *

6. Prof. Geiger in his '*Litteratur und sprache der Singhalessen*' mentions a good many *Duta Kavyas* at Pp. 9, 10, 11, 12, 15, 17.

7. *Ceylone Antiquary* Vol. III pp. 13 ff.

8. "వంగసాహిత్యపరిచయము" 850—60 పుటలు. డి సి. సేన్ పండితప్రణీతము (కలకత్తా విశ్వకళాపరిషత్ప్రకటితము)

9. 'వంగభాషాసాహిత్యచరిత్ర' (D. C. Sen's *History of Bengali Language and Literature.* 225 పు.

10. వైజయన్తీయంత్రాలయము, చెన్నపురి. 1901.

* 11. ప్రకృతము బరంపురనివాసు లగు శ్రీ సేమాని నరసింహశాస్త్రిగారు రమారమి రెండు పుష్కరముల క్రిందట 'భూసురసందేశము'ను సంస్కృతకావ్యము రచించిరి. దీనిని 19 సం. ల క్రిందట భమిడిపల్లి సీతారామయ్యగారు (ఆత్రేయపురము) తెలిఁగించి 'కళావతి'లోఁ బ్రచురించిరి. మూలము నాంధ్రీకరణముగూడ నాకులభింపలేదు. ఆంధ్రీకృతి విమర్శము మాత్రము పీఠాపురములోఁ బ్రచురింపఁబడుచుండెడి 'కవిత'యను మాసపత్త్రికలోఁ జూచితిని. ['కవిత' II సంపు. 2. సంచిక; జూలై 1911-2 పు];—ఈనడుమ, శ్రీకాకుళనివాసు లగు శ్రీసోమంచి వాసుదేవరావుగారు "సమీరసందేశ" మనుస్వతంత్రాంధ్రకావ్యమును రచించి ప్రచురించుట్టులు, దీనిపీఠికను రచించిన శ్రీవల్లూరి వేంకటవిశ్వనాథకవిరాజుగారివలనఁ దెలిసినది. ఇందు రమారమి, 150 పద్యములుగల వంట.విశ్వామిత్రతపోభంగము నొనరించుట కేగినరంభ యొద్దకు నలకూబరుఁడు 'సమీరము'ను దూతగాఁ బంపుట యిందలి యితివృత్తమఁట.

*రామకథాసుధామయ మగు ప్రత్యాంధ్ర ప్రబంధమునను హనుమత్సందేశము వర్ణింపఁబడియే యున్నది. నలచరితాత్మకము లగుభట్టహర్షుని 'నైషధీయచరితము' కృష్ణానందుని 'సహృదయానందము' [III సర్గ. హంససందేశము], మొదలగుసంస్కృతమహాకావ్యములయందును, శ్రీనాథుని 'శృంగారనైషధము' మొదలగునాంధ్ర ప్రబంధములయందును హంసదూత్య మభివర్ణింపఁబడి యున్నది. పింగళి సూరనార్యుని 'ప్రభావతీప్రద్యుమ్నము'నఁ గూడ నిట్టి చమత్కృతిం గనఁదగు. (12)

ఎలకూచి బాలసరస్వతిమహోపాధ్యాయుఁడు 'చంద్రికాపరిణయము' లో భృంగసందేశముం గల్పించియున్నాఁడు. (13) *

"ఉ. అక్కమలేక్షణ న్నవినయంబుగఁ గాంచుము నాదుమాటుగా
మ్రొక్కుము సేమమా భువనమోహిని నీ కని పల్కు మార్తిచేఁ
జిక్కితి వేగఁ బ్రోవు మని చెప్పుము పో మ్మిఁకఁ దేఁటిరాయ నీ
వక్కలమాటున న్నను భరించి లభింపుము కీర్తిపుణ్యముల్."

*పుసులూరి సోమరాజామాత్యుఁడు 'ఇందుదూత' యనునామాంతరము గల 'ఇందుశతకము'(14)ను రచించెను. ఇందు 116 పద్యములు గలవు. ఇతఁడు 200 సంవత్సరములకుఁ బూర్వము విలసిల్లియుండెను. ఇతని యితరకృతులు 'బాలగోపాలశతకము' 'కృష్ణలీలామృతము' 'నందనందనశతకము.' 'ఇందుశతకము' నందలి ప్రథమపద్యతురీయపాదము, శతకమున కంతకు మకుటముగానున్నది.

---

* **12.** ఈవిషయము "శ్రీనాథసూరనలు—పరాశీవర్ణనలు" అను వ. వేంకటశాస్త్రీగారి వ్యాసమున వివరింపఁబడినది. [చూ 14 వ సంవత్సరాదిసంచిక. 160-163 పు; 1923.]

* 13. వీరేశలింగముపంతులుగారి 'ఆంధ్రకవులచరిత్ర' II భా. 183 పు; 3 వ కూర్పు **1898.**

* **14.** 'ఇందుశతకము' శ్రీచెలికాని లచ్చారావుగారు ప్రచురించిన ప్రథమ "శతకసంపుటము"లోఁ బ్రచురింపఁబడినది; దీనినిగూర్చి శ్రీజనమంచి సీతారామస్వామిగారు "కవిత్వము చంద్రదూత" [ఆంధ్రపత్రికసారస్వతానుబంధము—దుర్మతి మాఘ శు ౧౮ శనివారము] అనువ్యాసమునను, "శతకప్రశంస" [ఆంధ్రపరిశోధకమహామండలి—చిత్రాడ—పంచమవార్షికోత్సవసంచిక **26-33 పు; 1922**] యందును, శ్రీవంగూరి సుబ్బారావుగారు "చంద్రదూత" [సారస్వతానుబంధము, దుందుభి, చైత్ర శు ౧౧] యందును, "శతకకవులచరిత్ర" యందును, శ్రీపాన్నాడ కృష్ణమూర్తిగారు "పుసులూరి సోమరాజామాత్యకవి" [సారస్వతానుబంధము. దుర్మతి, ఫాల్గుణ బ ౧౫] యను వ్యాసమునను వివరముగా వ్రాసియున్నారు.* [E. K.]

ఒకానొక కాంత కృష్ణస్వామియందలి యతివేలమోహముచేఁ బరితపిం పుచు, నొకపున్నమనాఁటిరాత్రి చంద్రునింజూచి యాతఁ డప్పుడ బృందార ణ్యమునుండి యరుదెంచినట్టులు భావించి, తనహృదయాధినాథుఁ డగు శ్రీకృ ష్ణుంగూర్చియు, నందయశోదాదులం గూర్చియుఁ గుశలప్రశ్న మొనరించి, తన దుర్భరవిరహవేదనం జెప్పికొని చెప్పికొని, శ్రీకృష్ణుం దోడ్కొని రమ్మని పలుని తములఁ బ్రార్థించుట యీశతకమున నభివర్ణింపఁబడియున్నది. ఇందలి మొదటి పద్యము నుదాహరింతును:-

"శా. బృందారణ్యము సేమమా ? యచటిగోబృందంబులున్ లెస్సలా ?
నందుండున్ సతియున్ సుఖాన్వితులె ? నానాగోపగోపాలికా
సందోహంబులతో హలాయుధుఁడుఁ గృష్ణస్వామి క్రీడింతురా ?
యిందూ ! నందుని మందనుండి కద నీ వేతెంచుటల్ రాకలన్."* (E.R)

జైనకవీశ్వరులు - దూతకావ్యవికాసము.

దూతకావ్యవికాసమునకు జైనకవులసాహాయ్యము నొప్పుకొనక తప్ప దు. మతదార్శనికసిద్ధాంతముల దూతకావ్యములద్వారమున మొదట లోకము నకు బోధించినవారు జైనకవీంద్రులే. క్రీ. శ. 8 వ శతాబ్దములో జినసేనుఁడు కాళిదాసుని 'మేఘదూత' నావేష్టించి 'పార్శ్వాభ్యుదయము'ను రచించిన ట్టులు విదితపూర్వమే. చారిత్రకసిద్ధాంతములవలనఁ బ్రథమజైనాచార్యుఁ డని ప్రసిద్ధిగనిన పార్శ్వనాథునిపవిత్రచరిత్రము, నాతనిబోధనములును సర్వజనసు లభములుగ నిం దభివర్ణింపఁబడియున్నవి. ఈకావ్యమున సమస్యాపూరకపద్ధ తిని గాళిదాసీయ 'మేఘదూత'లోని ప్రతిశ్లోకతురీయపాదమును స్వీకరింపఁబ డెను. ఆయాపాదములు గాళిదాసప్రయుక్తభావము తోడనే 'పార్శ్వాభ్యుద యము'న నుపయోగింపఁబడక, సందర్భోచితి ననుసరించి యించుక భిన్నా ర్థములఁ బ్రయోగింపఁబడి యున్నవి. నేమినాథచరితోపవర్ణనాత్మకమును, జైన కవియగు విక్రమకృతము నగు 'నేమిదూత'యందును బ్రతిశ్లోకాన్తిమపాద మును గాళిదాసకృతినుండియే సమస్యాపద్ధతిని బరిగ్రహింపఁబడియె. ఇట్టిచమ త్కృతి గలకావ్యములం గూర్చి యిదివఱకే యాయాస్థలములందు ముచ్చటించి యుంటిమి. ప్రకృతము మనకు లభించిన (తెలిసిన) 73 దూతకావ్యములలో నధమము 10 కావ్యములైనను జైనకవికృతములు:-

1. ఇందుదూత:—వినయవిజయగణి　[I సంఖ్య]
2. చంద్రదూత:—వినయప్రభువు (?)　XI
3. చేతోదూత:—　XII
4. జైనమేఘదూత:—మేరుతుఙ్గకవి　XIV
5. నేమిదూత: - విక్రమకవి　XVI
6. పవనదూత:—వాదిచన్ద్రసూరి　XIX
7. మనోదూత:—　XXIX
8. మేఘదూత:—మన్త్రివిక్రమకవి　XXXVI
9. మేఘదూతసమస్యాలేఖ: మేఘవిజయకవి　XXXVII
10. శీలదూత:—చారిత్రసున్దరగణి　XLIV

ఇందుఁ గొన్ని కృత్రిమకవితావిలసితములే యైనప్పటికి, నాయాకవులకు గీర్వాణభాషయందుఁ గల ప్రగాఢపాండిత్యమును విశదీకరించుటయే కాక, దూతకావ్యసారస్వ తేతిహాసమున నీకావ్యము లభ్యుదయోన్ముఖ మగునొకదశను సూచించు చున్నవి. ఈ క్రిందికావ్యముల నిందులకు లక్ష్యీకరింపఁదగును:.

1. 'చేతోదూత'.
2. 'నేమిదూత'.
3. 'మేఘదూతసమస్యాలేఖ'.
4. 'శీలదూత'.

వీనిలోని ప్రతిశ్లోకతురీయపాదము నాసంఖ్యగల మేఘదూతశ్లోక తురీయపాదమే. కవితావైభవదరిద్రము లని వీనిని నిరసింపఁ జనదు. ఇవి కేవలము కాల్పనికము లగుటం జేసియు, సమస్యాపద్ధతిని 'మేఘదూత' ననుసరించుటం జేసియు, నప్రయత్నోద్భూత కమనీయకవితాభూషితములు ను, సరళభాషా భాసురములునుగాక, కఠినములుగను, గంభీరములుగను (Terse) గవిపాండితీప్రకర్షప్రకాశక శయ్యాసంపదోపేతములుగ నున్నవి. వీనివలనఁ గాళిదాసుని మేఘదూత కవితారత్నాకరమునందలి రత్నము లీకావ్యకనకమునఁ బొదుగఁబడి యుండుటం జేసి, యాయాకవులకాలమున మేఘదూతమూలమున నెన్ని శ్లోకములు కాళిదాసకృతములుగ నెంచఁబడుచుండెడివో నిర్ణయించుట కవకాశము కలుగుచున్నది. అందుచేఁ గవిసార్వభౌముని సుప్రసిద్ధ గ్రంథరాజములలో నొకటి యగు "మేఘదూత" మూలమును, సాధ్యమైనంత

వఱకుఁ బ్రక్షిప్తశ్లోకరహితముగఁ గాళిదాసమేఘోద్భూత మగుశుద్ధపాఠమును సిద్ధాంతీకరించుటయుం దీకావ్యము లమితోపకారకము లనుట నిశ్చయము.

మతసిద్ధాంతములు దూతకావ్యమూలమున సార్వజనీనము లగుట, యీకావ్యముల కపూర్వశోభాదాయకము. జైనకవికల్పిత దూతకావ్యములు హిందూకవినిర్మితదూతకావ్యములవలె శృంగారరసాత్మకములు గాక, శాంత భక్తిరసప్రధానములై విరాజిల్లుచున్నవి. ఇట 'విజ్ఞప్తిపత్రము'లం గూర్చి ముచ్చటించుట యప్రస్తుతము గాఁ జాలదు. జైనసన్న్యాసులు తమతమ మతాచార్యులకుఁ బర్యుషణపర్వావసరమున వ్రాయులేఖలు 'విజ్ఞప్తి పత్రము'లనఁబడును. దూతకావ్యములవలె నిందును జైనపరివ్రాజకులు చేతోజలదాదుల మూలమునఁ దమమతాచార్యులకు సందేశము నంపుట యభివర్ణింపఁబడియున్నది. ఉదా:—చేతోదూత; ఇన్దుదూత; మేఘదూతసమస్యాలేఖ.]

దూతకావ్యములయందలి భౌగోళికవిషయవిచారము:—అర్వాచీనదూతకావ్యములలో మృగ్యప్రాయమనఁదగు దూతగన్తవ్యమార్గోపవర్ణనము దూతకావ్యములయందు మహావైశిష్ట్య మని యెంచఁదగు. తద్వర్ణనము ప్రాచీనభారతదేశమునందలి యనేకప్రదేశముల, నగరములఁ, బ్రాచీనసంస్థానముల నిరూపించుటకు విశేష మనుకూలించుచున్నది. ఇట్టులు బహుభౌగోళికవిషయద్యోతక మగునీవర్ణనము ప్రత్నతత్త్వగవేషణపరాయణుల దురదృష్టవశమున మనకు లభించిన దూతకావ్యములలోఁ జాలవఱకు గతానుగతికన్యాయమునఁ గవిసమయవిశిష్టమై యున్నది. అందుచే నత్యంతచేతోమోదావహములు నతిమాత్రోపయుక్తములు నగుభౌగోళికవృత్తాంతరత్నము లీకవితాసాగరములో గగనారవిందప్రాయము లైనవి. భౌగోళికవిషయములు భారతసారస్వతములలో మొత్తముమీఁద నత్యంతవిరళముగా నుండుటంజేసి, యీదూతకావ్యములయందు మనకు లభించినస్వల్పభౌగోళికవిషయములతోడనే తృప్తి నందవలసియున్నది. కాళిదాసాభివర్ణితమును, సుకీర్తము నగురామగిర్యలకానగరీమధ్యమార్గమునందలి భౌగోళికవిషయముల ననేకవిద్వాంసులు చర్చించి యుండుట సుప్రసిద్ధమే. ధోయీకవికల్పిత 'పవనదూత'లో మలయాచలప్రాంతమునుండి లక్ష్మణసేనుని రాజధాని యగు (వంగదేశమునందలి) విజయనగరమువఱకుఁ లపథ మభివర్ణింపఁబడియున్నది. ఇందలి భౌగోళికవృత్తాంతము లనేకస్థలము

లం బరిపూర్ణముగఁ జర్చింపఁ బడియున్నవి. (15)కవితార్కికసింహులగు వేదాన్తదేశికులవారి 'హంససందేశము' న మాల్యవద్గిరినుండి లంకాద్వీపమువఱకుఁ గలమార్గము వర్ణింపఁబడియున్నది. లక్ష్మీదాసుని 'శుకసందేశము' లో రామేశ్వరగుణపుర (Gunapura, probably to be identified with Trikkanapuri near Cranganore) మధ్యస్థమార్గమునందలి కౌతుకోత్తేజకములగు పట్టణములు, పుణ్యస్థలములు, నగములు, నదులు మొదలగునవన్నియు వర్ణింపఁబడియున్నవి. "మేఘదూతసమస్యాలేఖ" లో అవరంగాబాద్ Aurangabad or Avrangavadi నుండి ఘూర్జర (Gujarat) దేశములోని ద్వీపపురి (Div Bandar) వఱకుఁ గలమార్గ మతిసూక్ష్మదృష్టితో వివరముగా వర్ణింపఁబడియున్నది. వినయవిజయగణి 'ఇందుదూత'లో యోధాపుర (Jodhpur) సూరత్తుపట్టణమధ్యస్థమార్గము వర్ణింపఁబడెను. జైనకవినిర్మితములగు పూర్వోక్త 'మేఘదూతసమస్యాలేఖ' యందును, 'ఇందుదూత' యందును దూతగన్తవ్యమార్గస్థములగు ననేకపట్టణములుఁ, బుణ్యస్థలములు నుల్లేఖింపఁబడుటం జేసి, యీకావ్యద్వయముయొక్క ప్రాముఖ్యము ద్విగుణీకృత మగుచున్నది. వంగదేశోత్పన్నములగు దూతకావ్యములు చాలవఱకు రాధాకృష్ణుల యనురాగాభివర్ణనాత్మకములే; అయినప్పటికి నీ కావ్యములలో రాధాకృష్ణచరణచారణపవిత్రదేశములగు బృందావనము మథురానగరము (Modern Muttra) గోవర్ధనగిరి, యమునానది మొదలగువానిభౌగోళికవృత్తాంతము లెంతమాత్రము దుల్లేఖితములు గాకపోవుట యాశ్చర్యజనకముగా నున్నది.

దూతకావ్యరసాస్వాదనవ్యగ్రులును, జరిత్రతత్త్వానుశీలనపరాయణులు నగురసికావతంసులును దత్కావ్యపర్యాలోచనావసరమున భౌగోళికవృత్తసంకలనార్థము విశేషాభిముఖ్యము వహింపవలసియున్నది. ఇంతవఱకు నీభౌగోళికవిషయములు బహుపండితులదృష్టి నాకర్షింపకపోవుట విచారణీయము. దూతకావ్యగతములగు సర్వవృత్తాంతములు సమాలోచింపఁబడినచోఁ బ్రాచీన భారతవర్షీయనగరగ్రామాదుల స్థలనిర్ణయవిషయమై, యజ్ఞాతపూర్వములగు ననేకోపయుక్తవిషయములు దృష్టిగోచరములు కాఁగలవని యాశించుచున్నాము.

15. J. A. S. B. 1905 (New Series) Vol. I Pp. 43—45; చిన్తాహరణ చక్రవర్తి కృతమగు 'పవనదూత భూమిక' 19—26 పుటలు.

గణితసూత్రములు.

(చిన్నయసూరిగారి యక్షరగుచ్ఛములోనివి.)

పరుషంబులకు రెండక్షరం బగు
సరళంబులకు హార్ఘుష్నలగు
ఉభయంబులకు సమాంతస్థంబులగు
వర్గసమంబులకు నగు
కతపఖధనఫసలు సాకగు
తాదిపంచకమునకుశ చవర్గములు లేవు
చఛఖమయలు రాకగు
జఝజమయరలవలు జాకగు
టాకు థనలలు లేవు
కగమరషహంబులకు ణకారం బగు
అనునాసికంబులకుస్వస్వవర్గంబులగు
జాకుం దఅచుగా నన్నియు నగు
మాకు నణాంతస్థంబు లగు
ణాకు నమయవలు నగు
నరలకు సర్వంబు నగు
ఛరశలకు నకారంబు లేదు
ఛధలకు మకారంబగు
ఖతధరలకు రేఫంబు లేదు
ఝాకు యకారం బగు
ఫాకు వకారం బగు
యశలకు యలవలగు
కగపఫమయవలహాలు లాకగు
శాకు సమాంతస్థచఛశలగు
కటపఖశఫమయవషలు షాకగు
వాకు నాంతస్థము లగు
హాకు మకారంబు నగు
వికృతిని బుగ్విసర్గ వర్గసమ జఞశషలు లేవు
హల్లు లెల్లం దముకుం దా నగు
హాకు యోగంబు లేదు
సరలలకు సర్వమగు
టకలు వాకు లేవు
సర్వంబునకుం గ్రారయగు
చరణహరలకు లేవు
కగచతపమలపలు డాకగు
టాకు నలలగు
తకారంబు సాకగు
ఉగ్గలి ముత్వ మడ్డిపు చెయ్వలు, చెయ్యి ఎద్దుట, చెద్దుము
అవశిష్టంబు గలిగిన శిష్టప్రయోగంబుల గ్రహించునది
ఇందుం గావ్యవ్యవహార గోచరంబులే నిరూపింపంబడియె.

చపలత కుదాహరణము—

క. నారి హరిఁజూచె మృదుహా, సారూఢతఁ దరలదృగ్విహారము లెసఁగన్
హారములు మట్టి చూచుచు, సారెకుఁ గర్ణోత్పలంబు చక్కఁగఁ జేయున్.

హర్షమున కుదాహరణము—

చ. సరసులఁ బద్మకుట్మలమిషంబునఁ జేసినతొంటిసీతప
శ్చరణఫలంబ యిప్పుడు కుచద్వయమూ యివె పూను మస్మనో
హరుఁ డగుకృష్ణుఁ డిచ్చినిరంతరకల్పలతాప్రసూనసుం
దరవనమాలికామృగమదద్విగుణీకృతగంధబంధురన్.

—। ఆవేగజడతలు ।—

క. క్రమమున నిష్టానిష్టా, గమచేతస్సంభ్రమమ్ముఁ గనుఁగొన నావే
గము; మఱి యిష్టానిష్టా, గమనాప్రతిపత్తినామకము జడత యగున్.

ఆవేగమున కుదాహరణము—

చ. అడరఁగ గోపకృష్ణుని విహారమహోత్సవభేరి మ్రోయఁగాఁ
బడఁతులు చూడ వేడ్కపడి భాసురరత్నవిభూషణాఢ్యము
ల్వడ వెడ సంతరించుచును పీడ్వడఁ బూనుచు సంభ్రమింపుచు
న్వడిఁ జనుదెంచి యెక్కిరి సువర్ణమయోన్నతసౌధశృంగముల్.

జడత కుదాహరణము—

క. పటుగతిఁ గృష్ణుఁడు తనముం, గిటికిం జనుదేరఁ గని సఖీజనులకు ముం
దట నుపచార మొనర్పదు, నటు గదలదు గదలకుండ దతివ ముదమునన్.

—। గర్వవిషాదములు ।—

క. అవిరళమదమున నన్యుల, కవమానముసేఁతవలన నాత్మోత్కర్ష
వ్యవసాయత గర్వ; ముపా,యవిహీనత్వము విషాద మగుఁ జింతింపన్.

గర్వమున కుదాహరణము—

క. పెరుఁగుచు నఱుగుచు నుండును, హరిణాంకుఁడు కాలి గోర నైనను బోలం
డరయఁగ నావదనమునకు, సరి యెట్లగు నంచు నొక వ్రజస్త్రీ పలుకున్.

విషాదమున కుదాహరణము—

క. ఓరమణి నన్ను విడిచి ము,రారిఁ దగిలె మనసు నేనె యనుపఁగఁ జనియో
మూరుఁడు నన్ను విడిచిపోఁ, డేరూపున నైన నింత నెయ్యది తెలఁగే.

—। ఔత్సుక్యనిద్రలు ।—

క. కడువేడుకపడి మనమునఁ, దడవోర్వమి యుత్సుకత్వదశ; ప్రియుఁ గలలోఁ
బొడగనుచింత నిమీలన, మడరఁగ నిద్ర యనుపేర నభినుతి నొందున్.

ఔత్సుక్యమున కుదాహరణము—

క. ఎలమిఁ గైచేసి గోపిక, లలరన్ హరిఁ జూచువేడ్క లంతంతకు నో
త్తిల నెట్టకేల కోర్చిరి, నలినాక్షాగమవిలంబనము హృదయములన్.

నిద్ర కుదాహరణము—

క. ఒడికం బగు హరిఁ గలలోఁ, బొడగని యుపగూహనేచ్ఛఁ బొరయుటఁ జుండీ
వెడమొగిచినకన్నులతోఁ, బడఁతిబయల్పొదువఁదొడఁగెఁ*బాణిపుటములన్

—। అపస్మారసుప్తులు ।—

క. భావింప మోహదుఃఖా, ద్యావేశము తాపకారి యగుచు నపస్మా
రావహ మగు; నేమిటనుం, బోవని సుఖనిద్రపేరు భువి సుప్తియగున్.

అపస్మారమున కుదాహరణము—

చ. అలఘుతరోగ్రవక్త్రుఁ డగు నంగభవుం గలలోనఁ గాంచి తొ
య్యలి తనుఁ గావు కావు మను నస్ఫుట వాక్యము లుగ్గడింపుచుం
బిలుచుఁ బికద్విరేఫములఁ బిల్వదు చేరువ నున్న బోటులం
దలచుచు లేచి త్రిమ్మరు గదాధర కైకొనఁ బంత మిత్తఱిన్.

సుప్తి కుదాహరణము—

క. నలినోదరు మృదులాంకము, తలగడగా నిద్రనొంది తరుణి ప్రభాతం
బొలసిన సుఖపరవశతం, దెలియ దతఁడు మేను నలచి తెలుపుచునుండన్.

—। ప్రబోధామర్షములు ।—

క. తెలిసి కనువిచ్చి గొబ్బున, నలవడఁ జూచుట ప్రబోధ మది; మఱి యపరా
ధులమెదఁ జూచుచుఁ బైకొను, నలుక యమర్ష మని తెలియుఁ డది భావజ్ఞుల్.

ప్రబోధమున కుదాహరణము—

క. నిద్రాపమయంబున బల, భద్రావరజుండు పాణిపంకజముల ను
ద్యద్రాజవదనకుచములు, ముద్రించినఁ దెఱచె నేత్రములు సంప్రీతిన్.

అమర్షమున కుదాహరణము—

క. భానుఁ డపరగిరి దాఁటిన, మీనాంకుఁడు గోపసతులమీఁద నమర్షా
నూనమతి నిక్షుచాపము, తా నంచె ముకుందుఁ డచటఁ దడయుట తగునే.

—। అవహిత్థోగ్రతలు ।—

క. పొడమినహర్షాదులమెయి, నడఁకువ దెచ్చికొని యుండు టవహిత్థ మగున్
వడిఁ బ్రతిపక్షులఁ బొడ గని, యొడఁగూడిన చండభావ ముగ్రత యయ్యెన్.

అవహిత్థ కుదాహరణము—

క. తరుణులు గోష్ఠివశంబున, హరిగుణములు చెప్ప నవనతానన యై తాఁ
జరణాంగుష్ఠంబును గొని, వరవర్ణిని భూతలంబు వ్రాయుచునుండెన్.

ఉగ్రత కుదాహరణము—

క. ఆచెలువకటాక్షోల్కా,గోచర మై మిగులఁ గందెఁ గుముదాప్తుఁ చే
నీచెలువకుఁ దాపత్రప,మోదితముగఁ గూర్పుమా పయోరుహనాభున్.

—। మతివ్యాధులు ।—

క. దీనికి నిది యుక్తం బని, కానుపు తత్పరత చేష్ట గలుగుట మతి; యొం
డేని నొక రోగమున నవ,మానంబునఁ బొడము దప్పనము వ్యాధి యగున్.

మతి కుదాహరణము—

క. నాతి సంశయ మేల మ,హీతలమునఁ జంద్రుఁ డగు నుపేంద్రుఁడు వినుమా
యాతనికరములు సోఁకిన, వ్రేతలు శశికాంతమణులవిధ మై యునికిన్.

వ్యాధి కుదాహరణము—

క. తరుణి హరిఁ బాసి* డెందం, బెరియఁగ శశికాంత సౌధమెక్కిన నచటం
దరుణదళవ్యజనముఁ గ,ప్పురమును బూఁబాన్పుఁ గావిపుట్టము వలసెన్.

—। ఉన్మాదచరమములు ।—

క. ఇది చేతనం బచేతన, మిది యని వివరింపలేని దిల నున్మాదం;
బదయతఁ బరమావస్థోచిత, సముపాయముఁదలఁచెనేని చరమాఖ్య యగున్.

ఉన్మాదమున కుదాహరణము—

క. బృందావనమున కొకవని,తం దోకొని కృష్ణుఁ డరుగఁ దక్కినవనితల్
కందర్పవికృతి నడుగుదు, రందలి తరువులను లతల నాతని త్రోవల్.

చరమమున కుదాహరణము—

క. మురరిపుఁ డరుదేరని తన,శరీర మేటి కని యొక వ్రజస్త్రీ గోరుం
బరిపూర్ణచంద్రుపొడుపును, సురభిసమీరాగమంబుఁ జూతాంకురమున్.

---

* హరిబాసి.

—। త్రాసవితర్కంబులు ।—

క. ఏమఱుపాటునఁ జిత్తము, తా విగులం జెదరెనేని త్రాసం బయ్యెన్;
వేమఱు బహుసంశయములఁ, దా మదిఁ దలఁపోయునది వితర్కం బయ్యెన్.

త్రాసమున కుదాహరణము—

క. ఒకగోపిక లక్ష్మీనా
యకుతోఁ బొలయలుకనుండ సద నెఱిఁగినయ
ట్లొకయుఱు మప్పుడ యుఱిమినఁ
జకితహృదయ యగుచు నతనిఁ జయ్యనఁ బొదివెన్.

వితర్కమున కుదాహరణము—

ఉ. అక్కటనాయనం బతనియందు దృఢంబుగ నిల్పి యెంది యొం
డెక్కడనేనియు న్నొగయ డించుక సేఁపును నాజనార్దనుం
డెక్కడ నామనోరథము లెక్కడ యెక్కడికెక్కు డంచు నే
దిక్కును జేరలేక సుదతీమణి దాఁ దలపోయు నాత్మలోన్.

క. పాలించి యొసర్చితి నీ, పాటిఁ ద్రయస్త్రింశదుదితభావార్థంబుల్
తేటపడఁ ద్రయస్త్రింశత్, కోటిదివిజసేవ్యమానకోమలపాదా.

క. ప్రకటముగాఁ రత్యాది ప్రకరణ మరి యింక నవులఁ బ్రణుతి పనగున్
సుకవు లలర శృంగార, ప్రకరణమును నాయకోత్కర ప్రకరణమున్.

క. నవనీతరసవిలోలుఁడు, భవనీరధితరణకరణపరిణతుఁడు సుధా
ర్ణవతల్పుఁ డనంతుఁడు మా, ధవపురిమందిరుఁడు వ్రజవధూవరుఁ డుర్విన్.

గద్యము—ఇది శ్రీవాణీవరప్రసాదలబ్ధవాగ్వైభవ తిక్కనామాత్యసంభవ సుకవిజనవిధేయ అనంతనామధేయప్రణీతం బైన రసాభరణంబునందు రతిగుణోత్కర్షంబును సజాతీయవిజాతీయనిర్దేశంబును విభావానుభావసాత్త్వికభావసంచారికభావంబుల లక్షణంబులును రత్యాదిప్రకరణము నన్నది

ద్వితీయాశ్వాసము.

శ్రీరస్తు.

రసాభరణము.

తృతీయాశ్వాసము.

క. శ్రీశుఁడు శృంగారరసా, ధీశుఁడు భువనపట్టణేశుఁ డింద్రాదిదిశా
ధీశమనోహరుఁడు హృషీ, కేశుఁడు రక్షించు రుక్మిణీశుఁడు మమ్మున్.

క. మఱి సర్వరసోత్కృష్టత, నరయుచు బహుసంపదలకు నత్యాస్పద మై
మెఱసిన శృంగారరసము, తెఱఁ గంతయు విస్తరింతుఁ దేటపడంగన్.

మ. భువి శృంగారము రెండుచందములు సంభోగంబు నవ్విప్రలం
భవిధంబు న్మఱి విప్రలంభము చతుర్భావంబులై యుండు నె
య్యవి యంటే నభిలాష యీర్ష్య విరహాఖ్యానానువాసంబు లి
ట్లు వివేకింపఁదగు న్విచక్షణులు త్రైలోక్యైకరత్నామణీ.

క. ఆలోకనభాషణములు, నాలింగనచుంబనములు నాదిగ నెన్నం
జాలిన బహురతితంత్ర, శ్రీ లని సంభోగనామశృంగారంబుల్.

అభిలాషాదులు—

ఉ. చూచితి నేత్రపర్వముగ శూరకులాంబుధిచంద్రుని న్సుధా
వీచులకంటెఁ దియ్యనయి వీనుల సోఁకెఁ దదీయవాక్యముల్
నాచనుదోయి కబ్బె జతనంబునఁ దత్పరిరంభసౌఖ్యము
ల్వాచవి చేసె నవ్విభునివాతెఱ ధన్యత నొందితిం జెలీ.

చ. కలయకమున్న రాగ మధికం బగునే నభిలాష యిద్దఱుం
గలసినమీఁదఁ బాయుట తగ న్విరహంబు నిజేశుఁ డొండు తొ
య్యలిఁ గవయంగ నవ్వనిత యల్గుట యీర్ష్య విదేశవాసులై
నిలుచుట దాఁ బ్రవాసము గణింపఁగ నన్నియు విప్రలంభముల్.

వ. అభిలాషహేతుకం బగు విప్రలంభం బెట్టి దనిన.

ఉ. వీనుల కింపొనర్చు నరవిందదళేక్షణు రూపసంపదల్
గానఁగఁ గోరు లోచనయుగం బిదె యిప్పుడు తృప్తిఁబొందె నా
మేనికి ఘ్రాణజిహ్వలకు మేలగుసౌఖ్యము లెప్పు డబ్బునో
మానిని యింతలోన నవమన్మథుఁ డెంత యలంచునో కదే.

వ. ఈర్ష్యహేతుకం బగు విప్రలంభం బెట్టి దనిన-

ఉ. ఏమని యెన్నవచ్చుఁ గమలేక్షణు చేఁతలు నాకు నిచ్చటం
బ్రేమ నటించి పోయి పరభీరుత భీరును నొయ్యఁ జేరి పో
రామి యొనర్పఁ జొచ్చె నుడురాజముఖీ కనుఁగొంటె యింకఁ దా
నా మొగ మెట్లు చూచుఁ*దగునా తన కీకపటప్రయోగముల్.

క. విరహాఖ్యానహేతుకం బగు విప్రలంభం బెట్టి దనిన.

ఉ. తానును నేను గూడి విరిదమ్మికొలఁకులపొంతఁ బుష్పితా
నూనరసాలసాలములచొక్క లతాసదనంబులందు నిం
పూనఁగ సంచరించుగతు లుల్లమునందుఁ దలంపఁ బాడిగా
దే నలినాక్షుఁ డేల చనుదేఁడు సఖీమణి యేమిచేయుదున్.

వ. ప్రవాసహేతుకం బగు విప్రలంభం బెట్టి దనిన-

చ. మధురకు నేగుచుండి మధుమర్దకి నగ్గనిపోనఁ బాపమే
బుధనిధి యిప్డు డేల కొనిపోవు నటంచు మది న్వియోగతో
యధిఁ బడి గోపకాంత భయమందు; ముకుందుఁడు నవ్వధూటియే
విధమునఁ దూలునో వ్రజవీథులనంచుఁ దలంచుఁ గూర్మిమిన్.

క. ఇష్టుల మఱియును నష్టను, తుష్టునఁ గరుణాత్మకాభిధానం బన ర
మ్యస్తనమానాఖ్యవియో, గస్తు నవం గృతుల రెండుగతు లైయుండున్.

క. వనితపరోక్షంబునఁబతి,యును బ్రియుని పరోక్షమునఁ బయోజాక్షియు రో
దన మొనరించుట వర్ణిం, చినఁ గరుణాత్మవియోగశృంగార మగున్.

—। ఉదాహరణము ।—

చ. జగమునఁ బుష్పదామకము చంపెడి దయ్యును నాయురస్థలిం
దగిలి యిదేల చంపదు నితంబిని నేటికిఁ జంపెనో విషం
బగు నమృతంబు నొక్కసమయంబున నావిషము న్సుధారసం
బగు విధిచేత లిట్టివి గదా యని పొక్కు నజుండు నెవ్వఁగన్.

ఉ. ఎక్కడి కేగితే మదన యిందుఁడు గందుఁడు శూలిచేత నిం
కెక్కక నింత పుట్టు నని యేర్పడ నింత రొఱింగి యక్కటా
మక్కన లుప్పతిల్లుటలు మాని శిలాప్రతిమావిమానతన్
బిక్కిరి వాసి గాదె తరుణీతరుణావలి నీవు లేనిచోన్.

క. మానిని పతిమెడ నేమిట, నేని యతని గవియనొల్ల నే నని మిగులం
బూనినయునికికి వర్ణన, మానాఖ్యవియోగ మనఁగ మహిలోఁ జెల్లున్.

---

* దగు వాకని కీ-

ఉ. మానవ యూఁది నేనతని మానితిఁ బొమ్మని పాసియున్నచోఁ
దానను మోసపుచ్చి సతతంబును గృష్ణుని తోడిగోష్ఠికి
న్మానస మేల పోవు తుది నన్నును బాదుగదల్చునో కదా
వానిచలంబె చెల్లు నని వందుఁ దలోదరి సంశయంబునన్.

వ. మఱి ద్వాదశావస్థ లెట్టి వనిన:

క. అరయఁగ శృంగారం బం, కురితము మఱి పల్లవితము కుసుమిత మనఁగాఁ
బరువడి ఫలితంబునునై, పరఁగు నవస్థాంతరములు పండ్రెం డగుచున్.

వ. కొందఱమతంబున దశావస లనియుం జెల్లు నది యట్లుండెఁ గామశాస్త్రా
నుసారంబు లగుద్వాదశావస్థ లెట్టి వనిన చక్షుఃప్రీతి, మనఃసంగంబు, సం
కల్పంబు, ప్రలాపిత, జాగరంబు, కార్శ్యంబు, అరతి, లజ్జాత్యాగంబు, సం
జ్వరము, ఉన్మాదంబు, మూర్ఛనంబు, చరమంబు నాఁ బరగు వీనిలక్షణం
బున కుదాహరణంబులు.

క. ప్రియు నాదరమునఁ జూచుట, నయనప్రీతియగు; మఱిమనఃసంగమగుం
బ్రియుదెసఁ జిత్త మిడుట; ని,శ్చయముగఁ బ్రియువలనికోర్కి సంకల్పమగున్.

చక్షుఃప్రీతి కుదాహరణము—

చ. విమలకపోలభాగముల వెన్నెలనిగ్గులలీల మందహా
సములు నటింపఁ గన్గొనలచాయఁ దటిల్లత లంకురింప దే
హము హరినీలరత్ననివహద్యుతితోఁ దులఁదూఁగ సర్వలో
కము నలరించుశౌరిఁ బొడగంటి సఖీ ద్రువపట్టణాధిపున్.

మనస్సంగతి కుదాహరణము—

చ. భ్రమరము కమ్మదేనియలు పాయలుగ్రోలుచుఁ దత్ప్రసూనగు
చ్ఛములఁ బ్రసక్తమై వెలయుచాడ్పున నాహృదయంబు చూచితే
కమలదళాక్షి యాదవశిఖామణిభవ్యగుణామృతప్రవా
హముననె యోలలాడుచు నొకప్పుడు నన్నుఁ దలంప దేమియున్.

సంకల్పంబున కుదాహరణము—

ఉ. త్రిప్పులఁ బెట్టి నన్నిటు రతిప్రియుబారికిఁ ద్రోచి నెమ్మదిం
గొప్పునఁ గమ్మక్రొవ్విరులకు న్మధుపంబులు సందడింపఁగా
నొప్పులకుప్పయై ధ్రువపురోజ్జ్వలవీథులఁ గ్రాలుశౌరి నే
నెప్పుడు చూతునో క్రొమ్మెఱుఁగెక్కినచూపులు చౌకళింపఁగన్.

క. నెలయఁగఁబతిఁగోనియాడుట,తలఁపఁ బ్రలాపిత;మనోవ్యథంబొరలుచుఁ గో
మలి కనుమూయమి జాగర, మలఁత తనుత్వంబు కార్శ్యమనియెడుపేర్లన్.

ప్రలాపిత కుదాహరణము—

చ. రసికుఁడు దానశోభి మధురప్రియభాషణశాలి సంతతో
ల్లసితముఖారవిందుఁడు కళానిధి సౌమ్యుఁడు యౌవనద్యుతిం
బసగలవన్నెకాఁడు ఘనపట్టణనాయకుఁ డంచు జాణ లిం
పెసఁగఁగఁ బ్రస్తుతింతురు గదే యతఁ డేటికి రాఁడు నెచ్చెలీ.

జాగరమున కుదాహరణము—

చ. గలిచితి నెట్టకేల కరిగెన్ దిన మంచు మదిం దలంపఁగా
నొలసినయీనిశాసమయ ముత్పలబంధునిఁ దెచ్చె వాఁడు వె
న్నెల వలవైచె మీఁద రమణీ మొరసెస్మరువింటినారి య
న్నలినదళాక్షుఁడుం దడసె నా కిటుఁ గంటికి నిద్ర వచ్చునే.

కార్శ్యమున కుదాహరణము—

ఉ. నీదగులీల యద్భుతము నీరజలోచనునంగుళీయకం
బాదట సందిదండ యగునా మహి నెవ్వరికైనఁ గానునుం
జేవ యనంగ దేహమును జేదగిలెం దుది నింక నీమనః
ఖేదము మాను మమ్మ యెఱిఁగించెద నింతయుఁ గైటభారికిన్.

క. వరునిదెస వేడ్క యుడుగుట, యరతి; నిజాచార మెడల నందినప్రేమ
త్తతి లజ్జాత్యాగ; మనా, స్మరపరితాపంబుపేరు సంజ్వర మయ్యెన్.

అరతి కుదాహరణము—

ఉ. కైరవబంధుబంధురవికాసవిలాసము లేల మందసం
చారిత నొప్పు నమ్మలయశైలసమీరము లేల యొప్పునీ
కీరముకుల్కు లేల పరికింపఁగ నవ్వనలీల లేల శృం
గారము లేల నాకుఁ జెలి కంజదళాక్షుఁడు రాక తక్కినన్.

లజ్జాత్యాగమున కుదాహరణము—

చ. అలికులవేణి యేది సమయంబుగఁ జేసిరి మున్ను భూమిలో
లలనలకెల్ల నీవది యలంఘ్యముగాఁగఁ దలంపుమమ్మ పూ
విలుతునిచేతలంగలఁగి వేశ్యలకైనను రోఁతలై యట్లతల
ఖలుమునుపడి చూడుమమ్మ కమలేక్షణుఁ దెచ్చెద నింతలో ఫలన్.

ధర సర్థులకు నన్నదానంబు సేయక యన్నపెండ్లినిమిత్త మాఁచినావొ
వరసువర్ణము భక్తవర్గంబు కీయక పట్టంబు కానికల్ గట్టినావొ
యేమికారణమోయయ్యయిట్టివేళఁ,గరుణచేయవుసీభక్తికలితులందు,శూర.
చకచక మనిపించు సంకొక్క చేతను మొనసి పట్టినశూల మొక్క చేత
సానఁదీఱిన మంచి శక్త్యొక్క చేతను నుక్కైనతోమర మొక్క చేత
డంబైన బల్మిద్గరం బొక్క చేతను నురుభిండిపాలంబు నొక్క చేతఁ
దపనీయరత్నకోదండంబు నొక చేత నొఱపైన బాణంబు లొక్క చేత
నొకటఁబాశంబునంకుశంబొక్క చేత,నభయదరముద్రలగుచేతులమరియుండి
ప్రబలశౌర్యము మదిలోనఁ బట్టలేదొ, సుకవిజనగేయ శ్రీబాలసుబ్బరాయ.
ధరణిలో వర్షంబు గురియక హాలికుల హాహారవంబులే యధికమాయె
గుత్తపల్లియ లెత్తికొని విప్రజనములు కుండాలపోట్లచేఁ గూయుటాయె
సర్వమాన్యము లేక సజ్జనావళులకుఁ బృథివిలోపలఁ గూడు బెల్లమాయెఁ
గవితాప్రసంగముల్ గ్రక్కొని యాలేని పటులోభివర్గంబు ప్రబలమాయె
నిట్టులైనను సీభక్తు లేవిధమున, బ్రతుకనేర్తురు పలుకవే బాహులేయ
నీవెగతిగాని యితరుల నేను డాయ, సుకవిజనగేయ శ్రీబాలసుబ్బరాయ.
అనుదినంబును నిన్నుఁ గొనియాడుభక్తుల కిష్టంబు లీయ నీకేమి కలవొ
పూఁటపూఁటకునిన్ను మొర వెట్టుజనమును బ్రేముడించుటకు నీకేమి కఱవొ
పెనుప్రాపుగను నిన్ను వినుతించుపేదల నిలఁ గటాక్షించుట కేమి కొఱఁత
భద్రాత్మకా నిన్ను భజనచేసెడి కవి స్తోమంబుఁ బ్రోవ నీ కేమి లేదు
సర్వసర్వజ్ఞ సుతుఁడవై సాధుజనుల
జాలిఁబడఁజేయు టది నీకు మేలుగాదు, శూర. ౩౬
ధర గురుద్రోహిని శిరసావహించిన యుగ్రశూలికి నీవు నుదయ మగుట
మర్యాద యని లేక మగనితో నెదురాడి కూతాడు కాళికిఁ గొడుకు గనుక
కువలయంబునఁ బుట్టుగొడ్డుబాఁపనవారి తోడ వే పుట్టినవాఁడు గనుక
దాన మిచ్చినవాని తలమెట్టి నపకారి మేనల్లుఁడైన విన్నాణి గనుక
యెగ్గులేకనునిన్నాశ్రయించుజనుల,జాలిఁబెట్టేవువరములీఁజాలకిపుడు,శూర.
ఈశ్వరా నిను నమ్మి యింతదారిద్ర్యంబుచేత జాలిఁబడంగఁ జేయవలెన
కరుణాకరా నిన్నుఁ గాచియుండియు నింత త్రొక్కటలో నన్నుఁ ద్రోయవలెన

దీనరక్షక నిన్ను వేనోళ్ళఁగొనియాడి దుర్దశ లింకను దొడరవలెన
యార్తశరణ్య నిన్ననుదినంబును గొల్చి పరబుణగ్రస్తుఁడై తిరుగవలెన
స్వామి చేసినద్రోహంబు లేమి నీకు, నించుకైనను దయరాద యిట్టివేళ, శూర.

స్వామి యెప్పుడు మంచిసమయంబు ధనముల నిచ్చిప్రోచుటకు నోయీశతనయ
వేలాయుధా మంచివేళ యెప్పు డభీష్టసిద్ధు లిచ్చుటకును శివకుమార
ఘోరపాతకమహాదారిద్ర్యములు గొట్టి సంపద లీవయ్య శాంభవిసుత
వీరాధివీర మాయూరవాహన సర్వభద్రంబు లీవయ్య బాహులేయ
నామొరాలించునిన్ను నేనమ్మినాఁడ, వరదసుఖపాపదవశిఖివారివాహ, శూర.

నీకు దారిద్ర్యమా నీతల్లి రాజరాజేశ్వరి యై కీర్తి నెసఁగలేద
నీకేమి త్రొక్కట నీతండ్రి యసమానభర్మచాపము చేతఁ బట్టలేద
నీకుఁ బేదటికమా నిరుపమరజతాద్రి యెల్లను సొంతమై యెనయలేద
నీ కేమి లోభమా నిఖిలదేవతలలో నన్న దానయశంబు నందలేద
భక్తసందోహపరితాపభంజనైక
బిరుదు గలిగియు నన్నేల నరకుగొనవు, శూర. ౪౧

లోకభీకరుఁడైనక్రౌంచశైలతనయుని నద్రిక్రింద నణఁచిన హరకుమార

*　　*　　*　　*　　*

*　　*　　*　　*　　*

*　　*　　*　　సంసిక్తవసుమతీచక్రముగను
అట్టహాసంబు చేసి బ్రహ్మాండ మదర, వెడలఁగా రాదె యిటువంటివేళయందు
నూరకున్నాఁడ యాకాలభైరవుండు, శూర. ౪౨

చటులసింధురఘటాపటలచలత్కర్ణవాతాహతైకజీమూతములుగఁ
గింకిణీయుతధనుష్టంకారనినదంబు రోదసీకుహరంబు భేదిలంగఁ
జెంగావిపావడచుంగుకాంతిచ్ఛటల్ కుటిలార్చిచిత్తము ల్పెటిలిపడఁగఁ
గహాకహా మని భూతగణమహారభసంబు విన్నంత శాత్రవు ల్తన్నికొనఁగఁ
బుడమి యొరయంగహారిహారపుత్త్రుఁడొకఁడు, చాలఁడానీచసంతతినన్నంహరింపఁ
బోలుఁబోలేక సెలవిమ్ము బాహులేయ, సుకవిజనగేయ శ్రీబాలసుబ్బరాయ.

సమయంబునకు లేనిజముదాడి యదియేల వేళకుఁ బూననిశూల మేల
తఱిచూడకున్న కోదండబాణములేల జన్యంబుసేయని శక్తియేల
వీరంబులేసి మయూరవాహన మేల శృంగారమునకు వజ్రాంగి యేల

దండిత్తలేకున్న దళవాయితన మేల రోసంబు లేకున్న విూసమేల
కొట్టి గోడించి మ్లేచ్ఛుల గుట్టగూల్చఁ
మట్టుసేయకయుండినమహిమయేల, శూర. ౪౯

వేకుట్లకుళ్లాయి లేకున్న దానికు సీటులైనట్టి కిరీట మేల
ధరనల్లకంబళీ దారముల్తగలవా రమణీయరత్నహారంబు లేల
డంబుక న్పైరయుచోటను గట్టెదొరకదా కరమున సునిశితఖడ్గ మేల
... ... ౫౦

సంగీతరసకావ్యశృంగారములు పట్టి టదియేకి రసనుకుఁ జమవుగాదు
మేలుపాగలు గట్టి మెలఁగుతు రాల్చెక్కి సభఁ గుల్కి శీర్షభూషణము గాదు
... ...
... ...
నిన్నుఁ బూజించి విని మెచ్చి సన్నుతించి
భక్తి మ్రొక్కిన జన్మసాఫల్య మగును, పన్నగసహాయ* ౫౧

కోటివిద్యలు గల్గి కూటిచింతలె కాని ధీశక్తి నిన్నుఁ బ్రార్థింపలేరు
పరధనపరదారబంధుహింసమె కాని మతి తాము చెడిపోవు టరయలేరు
ధనరాసు లార్జించి తా భుజింపక పూర్తు రయ్యయో ఘనదాన మియ్యలేరు
తనయౌవనము రిత్తదాసికిత్తురు గాని కులపాలికలఁ గూడి మెలఁగలేరు
పూర్వజన్మంబులోనిన్నుఁబూజసేయ, లేనిదోషంబుగాకవల్లీహృదీశ, పన్నగ.

సౌందర్యయౌవనసతు లెందఱుండిన మదిలోనితాపంబు మాన్పలేరు
గజతురంగశతాంగఘనభటు లలిగినఁ జిత్తవిభ్రమముఁ బాసింపలేరు
ధ్వజహర్మ్యరత్నసౌధాదులు గలిగిన హృదయంబునను మోద మొదవనీరు
వెండిబంగారు లెంత కొండలైయుండిన నంతరంగభ్రాంతి సణఁగనీరు
నిన్ను సద్భక్తిఁ బూజించిసన్నుతింప, లేనిమనుజులకిలనువల్లీహృదీశ, పన్నగ.

సరసనర్తదీపసామ్రాజ్యమోదంబు బాలభావకు నీదు పట్టఁదగదు
యత్నేశసమ స్తునని క్షేపహర్మ్యంబు బాలభావకు నీకుపట్టరాదు
సుఖదవీణాలాపశుకశారివచనముల్ బాలభావకు నీకు పడయరాదు

* ఇచటినుండి శూరసంహార యనక "పన్నగసహాయ" యనుచున్నాఁడు చరణము పూర్తి యెట్లుచేయవలెనో-

మహిమశర్కరసుధామధురసామోదముల్ బాలభాషకు నీకు పోలరాదు
బాలపుత్త్రులమాట లేవేళవినెడి,జనులభాగ్యంబునీకటాక్షంబుగాదె,పన్నగ.

కరుణించు మనుచు నేకాగ్రచిత్తముతోడ వినుతించుటెల్ల నీ వెఱుఁగలేదా
కావుకావు మటంచు నేవేళ నినుమ్రొక్కుచుండుట లక్ష్యమై చూడలేదా
పాలించు మనుచు నేవేళ నే మొరవెట్ట దేవసేనాధీశ తెలియలేదా
కుక్షింభరంబుకై రక్షించు మనుటెల్ల వీక్షించుటకు నీకు వేళగాదా
యెంతరాజసమైనను నిట్టివేళ,సుంతచూచిన నేభాగ్యవంతుఁడౌదు,పన్నగ.

కాసుకాసుకు వక్షికాంచనం బాసించి కొండపై నెక్కె నీకూర్మిమామ
బిచ్చమెత్తినరూక బేరమాకుటకునై ధనపతిఁ జేరె నీయనుఁగుఁదండ్రి
రాజ్యాభిలాషచే రజతశైలముఁ బాసి పుట్టిని లైడఁ బాయఁ బోదు తల్లి
త్రోవచూచుచు నుండు నేవేళఁ బరులచే మోదకాసక్తిచే సోదరుండు
ఇష్టదేవత లీవేస మెత్తి రనిన,నీమతం బేమొ తెలుపుముసోమతనయ,పన్నగ.

తల్లిగర్భమునుండి ధరఁ బుట్టినదె కాని శివవిష్ణుపూజ నేఁ జేయలేదు
విప్రవంశము నుద్భవించి యుండుటె కాని జపతపానుష్ఠానసరణి యెఱుఁగఁ
దనువెత్తి కుక్షిపోషణకుఁ జుట్టుటె కాని దానధర్మైకపద్ధతి నెఱుంగఁ
గాయమందియుఁ బహుప్రాయమైతినిగాని దాసుఁడైనను భక్తిఁ దలఁప లేదు
నిజము పశ్చితిఁ బాపి దుర్కీతిహరుని
నన్ను మన్నించు లోకైక సన్నుతముగ, పన్నగ. ౯౦

కలలోననైన శంకరసూన నీపాదకమలంబుఁ జూడని కన్ను లేల
వికటంబునకునైన విశ్వేశసుత నిన్ను భజనసేయఁగలేని ప్రజ్ఞయేల
సరసంబునకునైన షణ్ముఖస్వామి నీపూజసేయనికరపుటము లేల
పరిహాసముననైన బాహులేయా నీకు దాస్యంబు సేయని తను వదేల
పొట్టపోసుక పరిగెంటు చుట్టురీతి,నుండ రజ్జులు నీభక్తిఁ జెండి వేయు,పన్న.

శరణాగతత్రాణ కిరిగిరిసంస్థాన యసురసంహారణ యమితబాణ
బృందారకస్తోత్ర మందాకినీపుత్ర శతకోటిమిత్ర తేజాభగాత్ర
పాలితగీర్వాణ బర్హీంద్రకంఖాణ ప్రబలశక్తిధురీణ భర్గసూన
విమలముక్తాహార వేదాంతసంచార యద్భుతప్రణవమంత్రార్థసార
శరణు జెందితి నీపాదసరసిజముల, నన్ను రక్షించు దేవసేనామనోజ్ఞ, ప.

చెలఁగు నీశిఖరంబు చెలువుఁ జూచినయంతఁ బాపము ల్తొలఁగి సంపదలుగలిగె
ప్రాకారగోపురప్రాసాదములు చూచి దేహతాపముదీఱి తెలివి గలిగె
నతిశయం బగునీమహామండపాదులు కనినంత మదిలోనికలవు దీఱె
నీసన్నిధానంబు నేఁజూచినంతనే చిరతరైశ్వర్యంబు చేరఁగలిగె
దేవసేనాధిపతి నీకు దివ్యపాద, పద్మములు చూచి జన్మసాఫల్య మయ్యె,వ.
బ్రహ్మ తా నెఱుఁగఁడా బంధిఖానకుఁ జిక్కి నీకటాక్షముచేత జోకదనరె
హంసాబ్జముఖులు నీయాజ్ఞచేతనుగదా సురగిరి నిత్యంబుఁ జుట్టఁగలరు
ఇంద్రాగ్నిముఖులు నిన్నెంతయుఁ బూజించి హరిదంతరములకు నధిపులైరి
వసుధాదిభూతముల్ వసురుద్రవిష్ణువుల్ నీరూపమే గాని వేఱులేదు
నీవె సామ్రాడ్విరాట్స్వరాట్టుండు నీవెసర్వ,సాక్షి సర్వజ్ఞుఁడవు వేదసారమయుఁడు,వ.
ఓమయూరమ నీవు స్వామితో నామాట చేకొని మనరాదె కేకవేసి
కుక్కుటంబా నీవె కూసి పలుకఁగదె స్వామితో నారీతి చనవుమెఱసి
వీరబాహువ నీవు వేరోజనైనను నిప్పింపు మనరాదె హితముతోడఁ
దల్లియోవల్లి నాదారిద్ర్యములు దీర్చు మనుమన్న నాథుతో నెనరుగలిగి
యనుచు నేవేఁడినది నీకు మనవిసేయ, లేదొసమయంబుచూచివల్లీమనోజ్ఞ-
బ్రహ్మవిద్యయు నేర్చి భాగీరథిని గ్రుంకి కన్యకాదానంబు గరిమఁజేసి
నిత్యనైమిత్తికనియమము ల్తప్పక శివవిష్ణుపూజలు చెలఁగఁజేసి
పంచయజ్ఞాదులుఁ బ్రత్యహంబును జేసి ధర్మశాస్త్రములతగవు దెలిసి
పితృదేవతాతిథిప్రీతి నన్నం బిచ్చి ఘనగుణశమదమఖ్యాతుఁ డగుచు
భువిని వర్తించువాఁడె సద్బ్రాహ్మణుండు
భయముఁ జెందఁడు నీదయాపాత్రుఁ డగుచుఁ, బన్నగ. ౭౪
తల్లిదండ్రులఁబ్రోచు తనయుండె తనయుండు భక్తిగల్గినవాఁడె భాగవతుఁడు
గుణశీలవతి యదె కులమున కిల్లాలు సత్యంబు గలవాఁడె సజ్జనుండు
కామాదులడఁచినఘనుఁడిలజయశాలియన్నమిచ్చినవాఁడెయనుఁగుఁదండ్రి
వర్ణాశ్రమముఁ బ్రోచువాఁడెధాత్రీశుండుహింససేయనివాఁడె యీశ్వరుండు
భక్తియుక్తుల నీపాదపద్మములను, భజనచేసెడివాఁడె సంపాద్యపరుఁడు, వ.
కనులకు శుభమిచ్చి కరుణింపు సద్భక్తపాలనపరతంత్ర బాహులేయ
నేత్రోత్సవం బిచ్చి నిత్యంబు రక్షించు పంచభూతాత్మక బాహులేయ
యాత్మానందంబు నీక్షణంబున నిమ్ము బ్రహ్మాదివందిత బాహులేయ

నయనంబులకు దర్శనం బిచ్చి రక్షించు ప్రణవస్వరూపక బాహులేయ
సకలలోకేశ నీపాదసరసిజముల, నమ్మియున్నాఁడ దేవసేనామనోజ్ఞ, ప.

చతురంగములఁ గూర్చి శాస్త్రావళిఁ గొట్టి బుద్ధిమంత్రులఁ జేర్చి భూమిగూర్చి
యోటింటనోకపాలు హాలికులచేఁ దీసి ధర్మంబుచే యశోధనము నిలిపి
చంద్రునివలె సర్వజనరంజనత గాంచి దేవాలయంబులఁ దెలిసి నడిపి
యుర్వీసురుల కెల్లసర్వమాన్యము లిచ్చి దాతయై కవులచే ఖ్యాతిఁబడసి
నీకు పదభక్తి మదిలోన నిలిపి సౌఖ్య
మందురాజన్యుఁ డభివృద్ధి నొందు ధరను, బన్నగ. ౬౮

రాజును మంత్రియు రాజ్యంబును నీవె చంద్రసూర్యులు దిశల్ జలధి నీవె
పర్వతంబులు నదుల్వస్తాపతి విరించి పరమేశ్వరుఁడును దిక్పతులు నీవె
పంచభూతంబులు పంచాక్షరియుఁ బ్రజల్ నిమిషాదియుగకల్పకములు నీవె
జీవరాసులు శేషజీమూతసస్యము ల్వేదశాస్త్రపురాణవితతి నీవె
నీవె పరమాత్ముఁ డవ్యయనిత్యయశుఁడు
నిన్ను వర్ణింపఁ దరమె ఫణీంద్రుకైన, శూర. ౬౯

పరభామినుల మాతృభావంబుగా నెంచి కొండెగాండ్రను బట్టి కుట్టగూల్చి
బొక్కసంబులనిండ రొక్కంబు లొడఁగూర్చినానాఁటివర్తమానములు దెలిసి
గడిసీమనుర్గభాగములఁ జుట్టము నిల్పి రస్తు ము స్త్రీదుల సిస్తువఱేచి
విప్రవిత్తము కాలవిషముగా మది నెంచి దుష్టచిత్తుల సీమఁ దోలఁగఁ ద్రోసి
లోభగుణముల వర్జించి ప్రాభవమున, నిన్నుమఱవనివాఁడెరాజన్యుఁడిలను-

అష్టాంగయోగంబు లవనిలో మే లంద్రు తుదినభ్యసించుట దుర్ఘటంబు
సాంఖ్యయోగము సర్వశాస్త్రసమ్మతమంద్రు సర్వసాధారణసరణి గాదు
సప్తాంగయోగంబు చంచలప్రాయంబు ధరణిలో బహుపాపదంతురంబు
అద్వంద్వఫలభోగ మతిశయంబు నిజంబు నిర్విఘ్న మసరాదు నియతిదెలిసి
ప్రజకు సులభంబు నీపాదభక్తిరసము
కలిగినంజాలు నితరమార్గంబు లేలఁ, బన్నగస. ౭౦

రుద్రాక్షసరు లెన్ని రూఢి దాల్చిన నేమి గంగెద్దమోయదే గవ్వలన్ని
సరిబార కెంజాయజడలు పెంచిన నేమి మర్రిమ్రాకికి నూడ లుండ లేద
కాషాయవసనముల్ కప్పుకొంటే నేమి బురుఖాలఁ గప్పదే తురకచయము
తెలివిభూతిని బూసి తిరిగితే నేమాయె నూరిలోజంతువు లుండలేద

నిన్ను మదిలోన సద్భక్తినిలుపలేక, వేషములుదాల్చుటదియెల్ల వెఱ్ఱితనము-
శాత్రవపటలంబు సంహరించిన మేటి నేత్రపటలముద్ప నేర్పు లేద
వైద్యనాథేశ్వరవరకుమారుఁడ వయ్యు నేత్రరోగముదీర్ప మాత్ర లేదా
రోహిణీనాథశిరోమణి వై పీతరోహిణివరుదాక్షి రూపుదీర్ప(?)
మహితజగచ్చక్షుమంజులాక్షుఁడ వయ్యు చక్షుసౌఖ్యంబీయ శక్తిలేదొ
యేల యెంచెద వారోగ్యవీక్షణంబు,నిచ్చిపాలించులోకంబుమెచ్చునటులు-
శత్రువర్గముఁ గొట్టఁ జతురంగబలమేల యంతరంగబలంబె యణఁపఁజాలు
జనవశ్యమునకు నౌషధము వెదుకనేల వాఙ్మృదుత్వము సర్వవశ్యమగును
దీర్ఘాయువును బ్రహ్మదేవు నడుగనేల పరహింస లేకున్నఁ బ్రబలమగును
మోక్షంబునకుఁ దపం బూనిచేయఁగనేల వైరాగ్యమేచాలు వసుధలోన
నింతటికిఁ గారణము భూమి నీశతనయ
నిన్నుఁ బూజించినం గల్గు నిఖిలసుఖము, పన్నగస. ౨౩

హరిహరాదులపూజ లనువుగాఁ జేయక యారగించెడువాఁడె యారఁబంది
నిత్యసద్భక్తి నాదిత్య నమస్కృతు ల్గోరిచేయనివాఁడె గుడ్లగూబ
దేవోత్సవంబును దీర్థయాత్రాదులుఁ గాంక్షసేయనివాఁడె గర్దభంబు
అతిథిభక్తిఁ గలకొద్ది యతిథి కన్నంబీక మెసిఁయుండెడువాఁడె ధరఁబిశాచి
నీదుపదములు మదిలోన నిలుపలేక
వసుధ వర్తించువాఁడె జీవన్మృతుండు, పన్నగ. ౨౪

దేశాంతరములు ప్రవేశించి సుందరీమణులఁ దేలేద నీమనసుపొంది
పన్నగంబులఁ బట్టి బహువర్తకులచేత ధనము లార్జింపవా దానములకు
దళవాయివై తంత్రి దారిద్ర్యమడఁచి బంగరుకొండ విలుచేసి మెఱయలేద
దేవుఁడంచును బలుదిక్కులు వెలిఁగించి నిత్యోత్సవంబుచే నెగడలేద
సొంతకార్యంబునందుఁ గొఱంతలేక, చూచురీతిని భక్తులఁ జూడరాద, ప.

కోటిజన్మములైనఁ గొనకు నీకృపచేత మానవాభ్యుదయంబు నూనవలయు
నందులోఁబురుషుఁడౌ టధిక మం దవనీసురాన్వయంబునఁబుట్టుటద్భుతంబు
అటుమీఁద వేదవేదాంతతత్త్వజ్ఞాన సంపన్నుఁ డగుచు విశ్వంబు నీవె
యని కాంచి నీసత్పదాంభోజయుగళనివాస మార్జించెడి వాఁడె యోగి
యితరమగునట్టిజన్మంబు లేల యిలకు, భారమేకాని మఱివేఱుఫలములేదు.

దేవసేనాధీశ దీపితలోకేశ భావుకగుణకోశ భవవినాశ
యద్భుతచారిత్ర యంబికాసత్పుత్ర వల్లీకళత్ర గీర్వాణమిత్ర
విశ్వంభరాధార వేదాంతసంచార క్రౌంచపర్వతదార కలుషదూర
కోటిభాస్కరతేజ గురువిప్రసురపూజ దళితసింహాముఖాదిదైత్యరాజ
మహితసురగణ జేగీయమానవిభవ, నీకు నేవేళ మ్రొక్కి వర్ణింతుఁజెలఁగి-
శక్తిఘంటాఘోషచలితాఖిలాజాండభానుకోపాంతక బాహుదండ
ధృతఖడ్గశూలాదిదీప్తోరుకోదండ మహితౌర్వకీలాసమానకాండ
అతిదేహకాంతిధిక్కృతచండమార్తాండ శూరపద్మాదిసంహారకుండ
వీరరౌద్రరసాదివిస్ఫురితోద్దండ ఘనరత్నకుండలకలితగండ
ఖండపరశుతనూజ లేఖాద్యఖండ, మానసోల్లాస నిన్ను నెమ్మదిని గొలుతు,
కాలంబు దెలిసి బల్హాదంబినీకోటి యిలలోన జీవనం బీయలేద
సమయంబు దప్పక శాఖిలతాదులు బహుఫలంబుల నిచ్చి ప్రబలలేద
జలజాతశుక్తికాజాలంబు తఱియైన ముక్తాఫలము లిచ్చి మొనయలేద
హంసేందుకాంతశిలాదులైనను రూప ప్రతిఫలనం బిచ్చి ప్రౌఢిఁగనవ
యిల నచేతన మీరీతి నీయఁగాను, లోకనాయక నీకింత లోభమేల, ప.
పునుఁగు జవ్వాజెంత పూసికొన్నం గాని పరిమళింపదు దిగ్విభాగములకుఁ
గొండ గోపురము లుద్దండతఁ గలిగినఁ గనిపింప దాశ్చర్యకరముగాను
భేరీమృదంగభాంకారరవము లెంతడంబమైనను మహత్త్వంబుగాదు
ప్రక్కలఁ జక్కని భార్యలు చెలఁగిన ధరణిలోపలఁ బ్రసిద్ధంబుగాదు
చల్లఁగాఁ జూచి భక్తుల జాలిదీర్చి, వరము లిచ్చిన నీవైభవంబు లమరు, ప-
విమతభీషణమైన వేషంబుమాత్రమే తగిలించినావు విస్తారముగను
దివిజసన్నుత నామధేయంబుమాత్రమే ధరియించినావు పెద్దఱికముగను
ఠీవిగాఁ గొండపైఁ దావలం బొక్కటి చూచుకొంటివి భవిష్యోత్తరముకు
మరులు పుట్టించి సమ్మతియైన మగువల పొందుగన్నావు సంభోగమునకు
నింతియే కాని నిను భజియించుజనుల
మనికి యిచ్చితి నని ప్రేలు మఱఁచి చూపు, పన్న. ౮౧
ప్రౌఢి యించుకలేక పందికై పోట్లాడి నడువింటిదెబ్బఁ దిన్నాఁడు తండ్రి
ఘనతఁజూడక పేఁడి కడనుండుగుఱ్ఱాల మేఁపుచుఁ దిరిగెను మేనమామ
పొట్టసాఁగఁగ లేక నెట్టనఁ దనపల్లు తొలి విర్చుకొన్నాఁడు తోడఁబుట్టు

లోకవిఖ్యాతమై చేకొన్నయది మహామాతంగి యనుపేరు చేతఁ దల్లి
యనుచు లాంఛనసేయక ఘనసుఖంబు
పొందు దేవర మమ్మేమి ప్రోతు విభుఁడు, పన్నగ. ౮౨

నారదమునిగాన సారలోలాహీన భూషణామితదాన భూనిదాన
పాలితసురసేన భక్తాళిసంతాన శరకాననస్థాన శంభుసూన
వేదశాస్త్రాధీన విదళితాసురసేన ప్రణవాభిధాన శుభాపదాన
పరమతత్త్వస్థాన పంచాక్షరీధ్యాన భావనాతీతవిభాజమాన
దీనమునిమానసాంబుజదీప్యమాన, భానురూపకదివిజవితానవంద్య, పన్నగ.

చిన్మయాకార యాశ్రితభక్తమందార గురురూపజితశతకోటిమార
మునిచిత్తసంచార యనుపమితోదార మహనీయనిలయ కుమారధార
క్రౌంచగోత్రవిదార కాద్రవేయకహార ధరణీసురాధార ధర్మసార
సర్వలోకవిహార చంద్రమౌళికుమార యమితశృంగార విశ్వావతార
భూరికరుణామహోదార వైరివీర
శూరసంహార ననుఁ బ్రోవు శుభవిచార, పన్నగ. ౮౪

శతకోటిదివసేశసామ్యగాత్రప్రకాశ పాలితాశాధీశ భవవినాశ
దివ్యసద్గుణకోశ దేవసేనాధీశ విజయశైలనివేశ విమతనాశ
మఘవద్బలేశ సన్ముఖజితతారేశ నుతరాజచోళేశ నతసురేశ
శరణాగతాహీశ కరుణారసావేశ యానందరసభరితాశ్రయాశ
వరద లోకేశముఖవంద్యచరణపద్మ
పద్మజోద్భవసంస్తుత్య బాహులేయ, పన్నగ. ౮౫

కుజచంద్రపద్భోగిగురుబుధధ్వజసూర్యకవిశనైశ్చరులను ఘనత నెంచి
ధిషణసౌమ్యధ్వజాదిత్యశుక్రాచార్యశనికుజేందురగుల సమత నిలిపి
రవికవిశనిభౌమకువలయాప్తోరగగురుబుధధ్వజులను గూర్చి మ్రొక్కి
రాహుమంగళచంద్రరథకేతుగురుసౌమ్యశనిభానుశుక్రుల మొనయ వ్రాసి
ధరకేతుగురుసౌమ్యవరమందరవిశుక్రసర్వభూజాబ్జుల సరణిఁ దెలిసి
శనిహంసకావ్యాహిఘునకుజేందుధ్వజసురమంత్రిబుధులను జూచి వేఁడి
చంద్రాహికుజసౌమ్యసాంద్రధ్వజాచార్యకావ్యమందాదిత్యకాంక్షఁ జూచి
వరబుధధ్వజమంత్రిసురవైరిగురుమందసూర్యాబ్జరాహుభూసురులఁ బిలిచి
భార్గవరవిసూనుభానుచంద్రాహీంద్రకుజబుధధ్వజగురుల్ హానఁగఁ బలికి

రాజవీథులఁ దడలేక ప్రాఁకి మెఱసి, మూలమూలలఁ దడయక ముదముఁ జెంది
వరుస లిఖియించువాఁడ సర్వజ్ఞుఁ డరయఁ, బన్నగసహాయ- ౮౬

వైద్యనాథేశ్వరవరకుమారుం డనుప్రఖ్యాతి యెంతయుఁ బడసినావు
ప్రబలభాగీరథీప్రభవుం డనెడు పేరు లోకంబులోపలఁ జోఁకఁ దనరె
మనువద్బలాధ్యక్షమహిమ చతుర్దశభువనంబులం దెల్లఁ బొగడు గనియె
మహిమఁ జతుర్వేదమయుఁడవై ధాతను ధిక్కరించిన దేవదేవుఁ డనఁగ
నుండువాఁడవు భక్తుల నొగిని బ్రోవ
మాత్ర తీర్థంబు మణి మంత్ర మత్తలేదె, పన్నగ. ౮౭

కన్నతండ్రికిఁ జేతఁ గప్పెరయిచ్చి బల్ జోగినై తిరుగంగఁ జూచినావు
ఒక్కతల్లిని నింటనుండనీయక యేటిత్రోవ సముద్రంబుఁ బోవఁ జేసి
యింకొకతల్లిని నిలలోన దయ్యాలఁ ద్రోలి బ్రదుకుమంచుఁ ద్రోసినావు
తోడఁబుట్టినవానిఁ ద్రోవలో నిలిపితి వింతెగాని ప్రతిష్ఠ యింత లేదు
యేటిప్రాభవ మోయయ్య యేమిరోఁగ
మేమి దొరతన మింతైన నెగ్గులేద, పన్నగ. ౮౮

హంసస్వరూపమై యాచక్రవాళాంతరం బెల్ల స్వప్రకాశంబు చేసి
యజ్ఞుఁడై యమరుల కమృతంబు నౌషధిజాలంబు పాలించి సమతి మెఱసి
తక్కినగ్రహములై ధరజనసుకృతదుష్కృతమానములను సంగతిగ నడపి
రాశిచక్రంబనై వాసికెక్కి త్రిలోక మంతయు లోఁగొని మహిమఁ దనరి
యుండు జగదీశ్వరా నీవు నొక్కభక్తు
నొనరఁ బాలించు టది యెంతఘనము నీకు, పన్నగ. ౮౯

జిష్ణుఁ డిచ్చిన బహుశ్రీధనంబుల నెల్ల నవనిలో నేమూల నణఁచినావొ
భోగీంద్రుఁ డిచ్చిన నాగరత్నంబులు భొక్కసంబున వెలిఁ బొరయనీవొ
జనసంఘ మిచ్చిన ఘనమైనకానుక లెవ్వరిచే వడ్డికిచ్చినావొ
దిక్పాలకాదులు తెచ్చిచ్చుకప్పముల్ యేధర్మకృతికినై యిచ్చినావొ
యింతయుండియు భక్తుల కేల యీవు
లోభమై లేని నీదేమిప్రాభవంబు, పన్నగ. ౯౦

భూతనాథుఁ డగుచుఁ బొరుగింటిలోపల నవనిధు లుప్పడిచినాఁడు తండ్రి
సామ్రాజ్య మేలుచు సంపాద్యధనములు తామరకొలనిలో దాఁచెఁ దల్లి
కణవాయికోటలు గట్టి నిక్షేపంబు నణఁచుకొన్నాఁడు నీయనుజవరుఁడు

దండెత్తి శూరసంస్థానము ల్చహు కొళ్ళపెట్టి సంపద హెచ్చు పడసినావు
ఇంతగల్గియు భక్తుల కిచ్చుటకును
సంకటం బేమి దేవతాసార్వభౌమ, పన్నగ. ౯౧

శ్రీమేరుకార్ముకచిత్తహర్షాకర సామగానామోద సత్స్వరూప
భక్తార్తిభంజన బహులోకరంజన కరధృతాద్భుతశూల కనకచేల
నిగమాంతసంచార నిరుపమభుజసార నిస్తులాహవశౌర్య నిహతశూర
దివిజనాయకమిత్ర తేజోహతామిత్ర శ్రీకరామోద వల్లీకళత్ర
నిన్నుఁ గొనియాడుటకు ధాత నేరఁ డనిన
మనుజు లేపాటి గంగాకుమారవర్య, పన్నగ. ౯౨

దేవసేనాధీశ దివ్యసద్గుణకోశ పాలితాశాధీశ భవవినాశ
మానిచిత్తనిశాంత మహితదివ్యస్వాంత దేవసేనాకాంత దితిజహంత
క్రౌంచశైలవిదార కవిదోషసంహార తురగీకృతమయూర యురగహార
నిజశౌర్యచారిత్ర ద్విజరాజసమవక్త్ర దివ్యమంగళగాత్ర దీనమిత్ర
మిత్రశతతేజ సమరజృంభితబిడౌజ
కరుణఁ జూడుము సద్భక్తకలుషహరణ, పన్నగ. ౯౩

వేదంబులు న్నీవె వేదాంగములు నీవె వేద్యుండవు న్నీవె విధియు నీవె
శాస్త్రంబులు న్నీవె సత్క్రతువులు నీవె క్రతుభోక్తయును నీవె కర్తవీవె
విబుధవర్యులు నీవె విప్రజాలము నీవె పర్వతంబులు నీవె ప్రభువు నీవె
సాగరంబులు నీవె భోగీంద్రుఁడు న్నీవె దిక్పాలకులు నీవె దిశలు నీవె
సకలవిద్యావిలాససంజాతనిత్య, శుద్ధవిజ్ఞానమయపరంజ్యోతి వీవె, పన్నగ.

షణ్ముఖస్వామి నీ స్మరణగల్గినయంత బహుపాపసంఘము ల్బాఱిపోవు
బ్రహ్మణ్యమూర్తి సుబ్రహ్మణ్య యనినంత భవ్యపుత్రకళత్రభాగ్య మమరు
తారకుమారక నిన్ను దరిసించినంతనె ఘనమైన యలచిరజ్ఞాన మబ్బుఁ
బార్వతీపుత్ర నిన్భక్తిఁ గొల్చినయంతఁ జిరతరైశ్వర్యంబుఁ జెందఁగలుగు
నీకు దాసుండనై యున్న నిస్తులైక
ముక్తిసామ్రాజ్యమమరంగ మోస మేమి, పన్నగ. ౯౫

పంచభూతంబులు బ్రహ్మాదులు న్నీవె యాదికూర్మము నీవె హరియు నీవె
రంజిల్లు సామ్రాడ్విరాట్టులు ను న్నీవె పర్జన్యుఁడు న్నీవె ఫలము నీవె
ప్రణవమంత్రము నీవె ప్రాణికోటియు నీవె శాశ్వతుండవు నీవె చదువు నీవె

పగలు రాత్రియు నీవె యుగములంతయు నీవె యాదిపురుషుఁడీవె హరుఁడవీవె
భక్తపాలక నిన్నాత్మఁ బడయలేని
మూఢుజన్మంబు నదియేల మునిశరణ్య, పన్నగ. ౯౬

సర్వసర్వంసహాచక్రతాపముదీఱ వర్షంబు చల్లఁగా వలయుఁ గురియ
హాలికావళి యెల్ల నానందమందఁగా వర్షంబు చల్లఁగా వలయుఁ గురియఁ
జెఱువుకాల్వలునిండఁబరివాహములు పాఱ వర్షంబుచల్లఁగావలయుఁగురియ
భద్రవత్తై భూమి పంటపైరు చెలంగ వర్షంబు చల్లఁగా వలయుఁ గురియ
మెఱుపు లుఱుములతోఁ గూడి మేఘబృంద
మల్లి జడివాన గురిసియు నఖిలదిశల, పన్నగ. ౯౭

వర్షంబు లేకున్న వరుసతో షట్కాలపూజ లేరీతిగాఁ బొందఁగలవు
వర్షంబు లేకున్న వసుధలో వసుధామరులచేత వినుతు లెత్తఱని గలుగు
వర్షంబు లేకున్న మహి జీవకోట్లను చెలు... ... ...
... ...

---

* రెండు ప్రతులును శిథిలమై యసంపూర్తిగా నుండుటచే నింతమాత్రమే సంగ్రహించి ప్రకటింపవలసివచ్చినది.

ఒకప్రతిలో "బ్రిహాత్తటాక మనే గ్రామాన్కి యజమానుడైన రాజమాన్యరాజశ్రీ జాగాళోస్తుల్లగారి కవిత్వం" అని కలదు.

శ్రీరస్తు.

మీనాక్షీశతకము.

—: తూములూరి వేంకటరంగకవి :—

సీ. శ్రీగణాధిప నిన్ను సేవించి యే నిచ్చ ముకుళితహస్తుఁడై మ్రోల నిల్చి
యనుదినంబును నాత్మయందును బ్రార్థించి కరమొప్పనీయనుగ్రహమువలన
వరకవిత్వంబుగాఁ బరఁగఁ జెప్పెద సీసశతకంబు శ్రీపరాశక్తిపైని
*సఫల మాటకు సదా శుభవాక్కుగా సరస్వతివిలాసము నాకొసంగవయ్య
సులభతర మగు కడకంటఁ జూచి నాదు,కోర్కు లీడేర్పు విఘ్నేశ కొదవలేక
వేంకటేశునిచెల్లెలై వెలయుగౌరి, వరకుమారక గజవక్త్ర శరణు శరణు. ౧

ఖ్యాతిగా సత్యలోకమునఁ దాతకుఁ బెండ్లిసలుపనేర్చినయట్టి శారదాంబ
తలవాకిటను మెచ్చఁ దగినగ్రామణ్యంబు సలుపనేర్చినయట్టి శారదాంబ
యఖిలరాజద్వారమందుఁ బెద్దతనంబు సలుపనేర్చినయట్టి శారదాంబ
కవిజనంబులనోటఁ గాఁపురం బేవేళఁ జలుపనేర్చినయట్టి శారదాంబ
నిన్ను నేవేళ భజియింతు నిక్కముగను, నాదుజిహ్వనువసియింపునయముమీఱి
వేంకటేశునికోడలై వెలయువాణి, శరణు పుస్తకపాణి నీశరణుశరణు. ౨

శ్రీమీనలోచనా శివమనఃప్రియకాంత వీనుల విను నాదువిన్నపంబు
నీమహత్త్వములు నానేర్చినట్లుగ సీసశతకంబుఁ జేసెద శాశ్వతముగ
శబ్దాదిభేదము ల్వ్రాలఁ దప్పిత మున్ననోర్పుచే రక్షించి యొప్పుకొనుము
బాగుగా నన్ను లీపద్యము ల్పఠియించి మది మెచ్చఁ జేయుము మధురవాణి
యజ్ఞుఁడను నాకుఁ బ్రీతితో నభయ మిచ్చి,విశదమైనట్టి సుజ్ఞానవిధము దెల్పు
వేంకటేశునిచెల్లెలై వెలయుగౌరి,కరుణగలయమ్మ మీనమ్మ వరము లిమ్మ. ౩

శివకాంత నీవు నాజిహ్వయందును సరస్వతివిలాసము తోడు సలిపినట్లు
నీకు నర్పితముగా నేను గల్పించిన శృంగారశతకంబు శ్రీకరముగ
వీనులవిందుగా వినికిచేసెద వేడ్క మిగులంగ ముదమంది మెచ్చి యిపుడు
ప్రత్యక్షమై నాదుపాపదారిద్ర్యంబు లెడఁబాపి యెలమితో నెప్పటికిని
చింతితార్థంబు లీడేర్చు చింతదీర్చి, యాదరింపుచుఁ గావవే యాదిశక్తి
వేంకటేశునిచెల్లెలై వెలయుగౌరి, కరుణగలయమ్మ మీనమ్మ వరము లిమ్మ. ౪

---

*ఫభలకుఁ బ్రాసమైత్రి.

పూర్వజన్మాంతరంబునఁ జేయుపుణ్యంబు ఫలియించియుండె నాప్రాప్తి యిపుడు
కౌతూహలముగ మంగళమైనకోరికల్ సఫలమాటకు సారెసారె కిపుడు
అంబికా నీకటాక్షంబుచే నిను సన్నుతులు చేయఁగా నాకు దొరికె నిపుడు
తలిదండ్రి గురువును దైవంబు నాత్మబాంధవసుహృత్తులుప్రాపుదాపు నిపుడు
నీలకంఠుని ప్రియకాంత నీవె యిపుడు
భూషణముగాను సత్కీర్తిఁ బొందియిపుడు, వేంక. ౫
శివకామసుందరి శివయోగినీ జగత్తారిణి చంద్రశేఖరునిరాణి
శక్తిస్వరూపిణి సంభవస్థితిలయకారణి చంద్రశేఖరునిరాణి
కైలాసవాసిని కాత్యాయనీ భవ్యకారిణి చంద్రశేఖరునిరాణి
కౌమారి పరశుభాకారిణి దనుజధిక్కారిణి చంద్రశేఖరునిరాణి
శరణు వేఁడితిఁ జంద్రశేఖరునిరాణి
యంబ యీరీతి నినుఁగొనియాడనేర్తు, వేంక. ౬
ఎల్లలోకములందు నెక్కువై మెలఁగెడు సారంగధరురాణి శరణుశరణు
మాతంగి ననుఁ బ్రోవు మదిని వంచనలేక శాంభవి గీర్వాణి శరణుశరణు
జనని నీకడకంటఁ జల్లఁగా ననుఁ జూడు శాంకరీ శర్వాణి శరణుశరణు
పరమేశ్వరీ నీదుభక్తిమంతుఁడ నైతి శ్యామ పుస్తకపాణి శరణుశరణు
దీనజనతాపహారిణి దేవి శరణ,టనుచు వందన మొనరింతుననుదినంబు, వేంక.
పరదేవి పరమేశుపట్టంపురాణి శ్రీపార్వతీ నీపాదభక్తిసేతు
గట్టరాయనిపట్టి గణనాథుగనతల్లి పార్వతీ నీపాదభక్తి సేతు
మఱపు లేకను సదా మదిలోను గొనియాడి పార్వతీ నీపాదభక్తి సేతుఁ
బ్రతిదినంబును నిన్నుఁ బ్రార్థింతు నుతిచేసి పార్వతీ నీపాదభక్తి సేతు
నెల్లకాలము భజియింతు నివ్విధముగ
నేవిధంబున దయవచ్చు నిపుడు నీకు, వేంక. ౮
పార్వతి రుద్రాణి పరమపావని నిన్ను నానందముగఁ గొల్తు ననుదినంబు
చొక్కనాథునికొమ్మ శూలిని సతి నిన్ను నాత్మయందునఁ గొల్తు ననుదినంబు
మంగళావతి నీదు మహిమల నెన్నుచు హస్తమ్ములను గొల్తు ననుదినంబు
సుగుణాకరీ దేవి సురసేవితాంఘ్రి నిన్నాత్మలోపలఁ గొల్తు ననుదినంబు
ఇన్నివిధములఁ గొల్తు నిన్నెప్పటికిని
సమయ మిది కావవే నన్ను శ్యామలాంబ, వేంక. ౯

రాజరాజేశ్వరీ రాట్పరమేశ్వరి తల్లి నీనామంబుఁ దలఁచి మ్రొక్కి
యఖిలాండకోటి బ్రహ్మాండనాయిక యైన తల్లి నీనామంబుఁ దలఁచి మ్రొక్కి
కైలాసగిరియందు ఘనతతోఁ గొలువున్న తల్లి నీనామంబుఁ దలఁచి మ్రొక్కి
చంద్రశేఖరురాణి చంద్రికాదరహాస తల్లి నీనామంబుఁ దలఁచి మ్రొక్కి
నిశ్చయముగాను మున్నాఱు నిన్ను నమ్మి
దినదినంబును నేను ప్రార్థించినాఁడ, వేంక. ౧౦

బటువుగానున్న డెబ్బదిరెండుకోట్ల శక్తులకోటలోను శ్రీ వెలఁగి యుండ
బ్రహ్మాలయంబు లుప్పరిగమందిరములంగళులు క్షత్రియ వైశ్య* గృహములుండ
వన్నె సద్మకంబు లందందు దేవళంబులు పుష్పవనసరోజలము లుండ
వేశంబులును మాళివీథి యాపణి పూలవీథి చైత్రమునాటి వీథులుండ
మహిమ నుత్తరక్షమునఁ బాండ్యమండలమున
రాజధాని మధురాపురంబులోను, వేంక. ౧౧

ఘనతరం బైనట్టి కనకధ్వజస్తంభములు దివ్యరత్నకాంతుల మెలంగ
గగనసముల్లిఖత్కాంచనోత్తుంగగోపురచిత్రమండపంబులు మెలంగఁ
జెలువందముగ హేమశిఖరంబు లరకట్టడలుఁ జుట్టుప్రాకారములు మెలంగ
స్వర్ణపద్మిని సప్తసాగరంబును దురగ కృతమాలనది వేగవతి మెలంగ
భూతలమునందుఁ బ్రఖ్యాతిఁ బొంది యిట్లు
రమ్యమగుచున్న మధురాపురంబులోను, వేంక. ౧౨

పట్టణంబు లవెన్ని ప్రబలమై యున్న నీమధురాపురముజోడు మహిని లేవు
శివదేవళము లెన్ని క్షితినున్న నీద్వాదశాంతసలముసకు సమము లేవు
గుడివిమానము లెన్ని కొమరొప్పుచున్న నీహాలాస్యశిఖరంబుఁ బోల లేవు
ఖ్యాతి స్వయంభులింగము లెన్నియున్న నీ సుందరేశుని సాటి యొందు లేవు
అనుచుఁ గొనియాడుకొనుచు నీయవనిలోని
జనులు సేవింపఁగాఁ బరాశక్తి వగుచు, వేంక. ౧౩

ఆదికాలంబునాఁ డమరేంద్రునాజ్ఞను విశ్వకర్మునిచేత విహిత మయ్యె
హాలాస్యపురమధ్యమందు హేమాబ్జినీతటమునం దతివినోదంబుగాను
అష్టదిక్కుల నిల్చి యైరావతంబులు భరియింపఁగా మనోహరమునైన

---

*వైశ్య శబ్దము గృహమనివాడెను. ౧౯ వ పద్యములోఁగూడఁగలదు.

నింద్రవిమానముం దెలమి నుండఁగ చతుఃషష్టిలీలలు ప్రకాశంబుసేయ
ద్వాదశాంతేశ్వరులతోడ మోదమొప్ప
భువనములతోడ నర్చనఁ బొందుకొనుచు, వేంక. ౧౪

ఇలలోను గైలాసమే యిది యనవచ్చుఁ గర మొప్పు హాలాస్యపురము మహిమ
గాత్రోన్నతములై నగజములెన్నిదిమోయుఁ గంగాధరునిగర్భగ్రహముమహిమ
భయముచే జను మహాపాతకం బభిషేకసలిలసంప్రోక్షణఫలముమహిమ
కైవల్యమును బొందఁగలుగుకల్యాణసుందరమూర్తిపాదార్చనంబుమహిమ
యిష్టకామ్యంబు లన్నియు నిహమునందు
సిద్ధమా శ్యామలా నీదుసేవమహిమ, వేంక. ౧౫

నీకటాక్షంబుతోఁ జెఱియించి జయమంగళము సదా ముఖవిలాసము నొసంగు
బహుమానభోగంబుబహుయోగక్షేమవశ్యము ధైర్యదివ్యతేజమునొసంగు
గలుషముల్జన్మరోగముల్ క్షుద్రభయదుఃఖచిత్తభ్రమలుమాన్పి శ్రేయమొసఁగు
నజ్ఞానతిమిరమోహాబ్ధిసంసారబంధము వీడ్చి ముక్తిసాధన మొసంగు
నీదు విభూతి పరిమళనీతిదంబు
పొగడవల శేషుఁడే నరు ల్పొగడఁదరమె, వేంక. ౧౬

మహిమతో మెలఁగు నీమధురాపురీద్విజుల్ సకలవేదపురాణశాస్త్రములను
జదివి సంపన్నులై సంతానములు గల్గి సక్షేమధర్మముల్ సలుపుకొనుచు
శుభము లందుచును శ్రీసుందరేశ్వరినీదుకమనీయమగుకటాక్షంబుమహిమ
సకలాగమాచారసర్వజ్ఞు లగుచును సంతుష్టి గలిగి శ్రీమంతు లగుచు
భక్తి మిగులంగ మేల్మిగాఁ బ్రబలియుండి
యర్చకులు పూజసేయుంగ హర్ష మొదవ, వేంక. ౧౭

అజ్ఞానులకు నెల్ల సుజ్ఞానములు గల్గ మీనాక్షి నీనామమే జపంబు
ఆరోగ్యపుత్రాయురైశ్వర్యములు గల్గ మీనాక్షి నీనామమే జపంబు
సర్వకాలము సరస్వతి విలాసము గల్గ మీనాక్షి నీనామమే జపంబు
ధరను జన్మములేక పరలోకగతి గల్గ మీనాక్షి నీనామమే జపంబు
సకలసామ్రాజ్యములు పొంది జయము గల్గి
మెఱయ మీనాక్షి నీనామమే జపంబు, వేంక. ౧౮

కొండె మాడెడువారు గుణవిహీను లసత్యభాషకుల్ పరజనదూషకులును
దత్తాపహారనిర్దయులు పాషండవంచకులు క్రూరులు దురాచారపరులు

క. ఆయేనుఁగుఁడొక్కను బాహాయుగమునఁ బట్టి యెక్కి యగ్రమునందే
నాయతరంధముగాంచి యు, పాయంబున లోనఁ జొచ్చియచలాంగుఁడనై.

వ. కొంతతడవునకు సేదదేఱి యున్నంత నాదంతికళేబరంబు నదీవేగంబున నంబునిధానంబు సొచ్చిన- ౧౫౬

ఉ. ఒక్కమహాఖగం బెచటనుండియొ యచ్చటి కేగుదెంచి యా
డొక్క నిజాననాయతపుఁ దోంపుఁజంచువున న్వహించికొం
చెక్కుడు వీకఁ జంక్రమణ మెంతయుఁ దోఁపఁగ నేగెన త్రితిక
త్తక్కలు నీచమైగ్రాలల నెఱింగితి దాని మహాఖగంబుగన్. ౧౫౭

వ. అంత నమ్మహాఖగంబు లంకాద్వీపంబునకుం బోయె నప్పు డక్కరికళేబరంబు ప్రిదిలి ధరం బడిన నేనుచు బోరున నందువెడలి తలచీర యలవరించుకొని యన్నెలవువాసి నలుదిక్కులుం జూచుచు నరుగ నత్యంత శాంతులగు దైత్యులు కొంద ఱరుగుదెంచి నన్నుం గాంచి నీవు నరుండ విది లంకానగరం బిచ్చటికి నీవు వచ్చుట యచ్చెరు వని పలికి మమ్మునేలిన కరుణావిభూషణు విభీషణుం గానుపించెదము ర మ్మని తోడుకొని పోయి సముఖంబు చేసిన నాపౌలస్త్యుండు చాలం గరుణించి సన్నతుండనైన నన్నుఁ బ్రసన్నావలోకనంబున నిరీక్షించి యెక్కడనుండి వచ్చితని యడిగిన నంతలోనన యొక్కయుక్తిం బొడగాంచి కరంబుల మొగిడ్చి. ౧౫౮

సీ. అనఘ జంబూద్వీపమున మదనోల్లాస మనఁగ నింపొందు మహాపురంబు
నెలసి యందుల రమాధీశుండు నుద్భక్తవరదనామమున సేవకుల కెల్ల
వరము లిచ్చుచు నున్నవాఁ డమ్ముకుందుని నత్యంతభక్తి నేనాశ్రయించి
దేవ విభీషణదేవరఁ గాంచుపుణ్యంబు నాకిమ్మని యర్థివేఁడ
దేవసన్నిధి నిద్రింప దివ్యమహిమ, నెవ్వరో నన్నుఁగొనివచ్చి యిచటనిడిరి
నిఖలభాగవతాగ్రణి నిన్నుఁ గంటిఁ, బరమపుణ్యునిగాంచిన ఫలముఁగంటి.

వ. అనిన నెంతయు సంతసిల్లి కనకరత్నమయంబు లగు శంఖచక్రంబులును గదాంబుజంబులును దెప్పించి యవి యద్దేవునకు సమర్పింపు మని యిచ్చి నాకు దివ్యాంబరాభరణ మాల్యంబులు నపరిమితకనకంబును నొసంగి యిరువురుదైత్యుల రావించి వీని నీవస్తుసంతానంబును భరియించి మదనోల్లాసపురంబు సమీపంబున నునిచి రండని పనిచిన వారు నన్నుం గొనివచ్చి యన్నగరంబు చేరువ నునిచి మగుడ నరుగ నత్యంతమోదాయత్తచిత్తుండనై నాకిచ్చినధనంబు నొక్కకడువ దాఁచి తత్క్షణంబ- ౧౬౦

చ. కరముల శంఖచక్రములు గైకొని కాంచనరత్నభూషణో
త్కరములు దాల్చి నూతనవికాసమున న్నెయి నివ్వటిల్లఁగా
సరసిజనాభుఁబోలి నిని నిశాసమయంబున నేను రూపిణీ
నరసదనంబు సొచ్చుటయు వారవివేక్షలు నివ్వటిల్లఁగన్. ౧౬౧
క. వనజాక్షుఁడు వచ్చె నటం, చనుమోదముతోడ నిదియు నమ్మయు సాష్టాం
గనమస్కృతు లొనరించినఁ, గని నాచేఁ జిక్కెననుచుఁ గౌతుక మెసఁగన్.
గీ. నేఁడు మొదలుగ వరియింతు నిన్ను నింక
నొరులఁ జేరంగనీ నన నుల్లసిల్లి
పుష్పకోమల యనురక్తిఁ బొందియుండ
మకరదంష్ట్రయుఁ జిక్కె నామాయఁ దగిలి. ౧౬౩
వ. ఇట్లుండ నంత నొక్కనాఁడు దనకూఁతును వేఁడికొని యది యిట్లనియె-
క. ఓకాంత నిన్ను వేఁడెద, నాకమునకు బొందెతోన నను నంపఁగదే
నీకాంతుఁడు శ్రీకాంతుని, నేకాంతమునందు వేఁడి యేక్రియ నైనన్.
గీ. అనుచుఁ బ్రార్థించుటయుఁ దనయమ్మమాట
నాకుఁ జెప్పిన నే నెమ్మనమున నగుచు
నమ్మకరదంష్ట్రఁ గాకు సేయంగఁ దలఁచి
దానిఁ బిలిచి యే నిట్లంటి మానవేంద్ర. ౧౬౫
సీ. ఎల్లి యేకాదశి నెంతయు నిష్ఠను స్నానదానంబు లొనర్చి నీవు
పెడతలం జెంపల నడునెత్తి ముందట నైదుకూఁక ట్లుండునట్లు గాఁగఁ
దల బోడ గావించి తనువులో సాముని సిందూరము నలంది చేత నొక్క
యడిదంబుఁ బూని దిగంబరవై రాత్రి నిచ్చెనఁ దెప్పించి నెమ్మితోడ
నామగుడిపొంతఁ జాల నున్నతిఁ దనర్చు
తోరణస్తంభ మెక్కి యెవ్వారు నెఱుఁగ
కుండ నిచ్చెన ద్రిప్పించి యుండు మువిద
యట్టు లైనను నేగెద వమరపురికి. ౧౬౬
వ. అనుచుం జెప్పినయప్పలుకులు నిజంబుగా మనంబున నిశ్చయించి మఱు
నాఁడు మద్వచనప్రకారంబున నన్నియుం జేసి నాఁటినిశాసమయంబునఁ
దోరణస్తంభంబున కరుగునప్పు డంతకుమున్న యేనును నతిరయంబునం
జని హరిమందిరం బెక్కి యేకాదశీవ్రతపరాయణులై యున్న విప్రులు విన

నేఁడు మహామారీపతనం బగు నేమఱకుండుం డని పలికి వారు గానకుండ
నేను సురిఁగి యరిగితి వారు వెడలి వచ్చి చూచి యరసి యెవ్వరిం గానక
యది యాకాశవాణిపలుకుగా నిశ్చయించి- ౧౬౮

క. హస్తములు మోడ్చి శాంతి, స్వస్తికమంత్రములు నెరయ వారందఱు లో
కస్తవోక్తుల దుర్గం, బ్రస్తుతి సేయంగ నర్ధరాత్ర మగుటయుఁ. ౧౬౯

వ. అంతకమున్న యెవ్వరు నెఱుఁగకుండఁ దోరణస్తంభం బెక్కి యున్న మక
రదంష్ట్ర యయ్యవసరంబున- ౧౭౦

క. స్తంభాగ్రతలమునను సం, స్తంభమ్మునఁ బవనుచేతఁ దల్లడపడుచుం
గుంభినిపై నుఱుకుదునా, యంభోరుహనయన యనుచు నతిరావమునన్.

వ. ఎలుఁగిడిన నయ్యెలుంగు విని యిది యా మహామారీభాషణం బనుచు
నమ్మహీపురులు మస్తకన్యస్తహస్తులై ప్రస్తుతింపుచు నోదేవీ! మాకీర్తనం
బు లుల్లంఘింపక మామీఁద లంఘింపక మమ్ము మన్నింపు మనుచు నుం
డ సైరింపలేక మకరదంష్ట్ర కంపంబుకొంకుచు మఱియును, ౧౭౨

క. పడుదుం బడుదు ననంగాఁ, బడకు పడకు మనుచు వారు ప్రార్థింపంగా
నెడపనిపలుకులనెత్తఁతయు,గుడిఁ బ్రతిరావమును శ్రవణఘోరంబయ్యెన్.

క. తెలతెలవాఱినఁ బౌరులుఁ, గలవారందఱును జూచి కలకల నగఁగా
బలునగుఁబాటుల కోర్వక, యిలపై నా జంత కూలి యీల్గె రయమునన్.

వ. ఏ ని ట్లాగోరంపుజఱభి యభిమానంబును బ్రాణంబునుం గొని సమాధా
నంబున రూపినితో నభిమతసుఖంబు లనుభవించుచు నున్నంత- ౧౭౫

క. కమలాకరుఁ డనుపతి చి, త్రముగాఁ దనమంత్రివరుఁడు వ్రాసిన నిజమై
నమహాపురి నున్నాఁ డ, త్యమితోన్నతి ననుచుజగము లాడఁదొడఁగినన్.

క. ఆవార్తలు విని తత్పతి, పీవని మది నిశ్చయించి యిచ్చయలరఁగా
నావనితారత్నమునకు, నావృత్తాంతంబు చెప్పినం బ్రియ మెసఁగన్.

క. ఏనును నీవుఁ గదలి య, మ్మానవపతిపురికిఁ బోదమా యనవుఁడు న
మ్మానినివచనంబుల క, త్యానందముఁ బొంది సకలధనములుఁ గొనుచున్.

ఉ. దేవరఁ గాన నర్థిఁ జనుదేరఁగ నొక్కవనంబులోఁ గిరా
తావలి నన్నుఁ దాఁకిన నుదగ్రత నందఱ కన్నిరూపులై
చేవ దలిర్ప ఖడ్గమునఁ జెండఁదొడంగిన బంధుల న్వెస
న్వేవురఁ గూర్చి తెచ్చి కడు వీఁక దలిర్పఁగఁ జుట్టుముట్టినన్. ౧౭౯

శ్రీరస్తు.

షోడశకుమారచరిత్రము

పంచమాశ్వాసము.*

క. శ్రీచరణాంబుజసేవా, ప్రాభిక్షితవితత శిష్యవర్గమహా శ్రీ
ప్రాదుర్భావాలంకరణా, సాధితమాహాత్మ్య యన్నసూరామాత్యా. ౧

వ. అద్ధరిత్రీపాలునితో బేతాళుం డొక్కకథ వినుమని యిట్లనియె. ౨

— (౧) భోజనవనితాశయ్యాచంగులకథ —

మ. సురపాత్ర ప్రగుణాంగదేశమున విష్ణుస్వామి యనువ్యాఘ్రపురం
గలధర్మజ్ఞుండు శ్రోత్రియుండు మఖదీక్షాయుక్తుఁ డై సోమపా
న్రతులన్ యాగపరమ్ములం దనరుఁ బుత్త్రు ల్మువ్వురం జూచి త
జ్జ్యోతిష్కృత్యంబున కొక్కకచ్ఛపముఁ దేరం బంచె వారాశికిన్. 3

క. చనిచనిఁ జని వార్ధితటం, బున నారసి యొక్కకూర్మముం గని పాలకం
పుఱు బిబ్బిలంబు పగుక, త్తనువంటఁగఁ గోసి తనుగుతాగర్వమునన్. ౪

మ. వనితాచంగుఁడ దీనికంపుఁగఱు నోర్వంజాలఁ జెక్కట్ట నే
నని యుం డొక్కఁడు పల్కె; నొక్కఁడు శయ్యాచంగుఁడన్ దీనిపై
ఘనదుర్గంధము దుస్సహం బగుచు నోఁకించెడి; నొక్కండు భో
జనచంగుండను దీని ముట్ట నని యిట్లాడె నొక్కండరా.

మ. ఘనగర్వాంధమనస్కులై యిటులు దీర్ఘాంగదోషంబులన్
జనకుం డుంచనధోగతిం దలఁప శాస్త్రాంబు ధర్మక్రమం
బుదు నూహింపక కచ్ఛపంబుఁ జోరమూపుల్ సూచి వేయంట శే
విపగర్వంబున సేగి దుష్టులకు నిష్టించునే ధర్మముల్. ౬

వ. అని యామువ్వురుం దమలోన నామమాత్రకి తమతారతమ్యంబులం దగు
వారి నడిగి తెలిసికొందమని కడంక విటంకాధీశుండైన సేనజిత్పాలికి నరిగి,

క. సంగడిన నిలిచి భోజన, చంగుండను నేను యువతిచంగుఁడ శయ్యా
చంగుఁడనే మువ్వరలో, నంగము పెంపుగ పెద్ద నవకుతుకముగన్.

క. అని యిట్లు పలుకఁగ, నారసిదట భూభాగమగు దనంతరమునుచు
న్వారల నెంతయు నాదర, మారంగా నిలిపి నృపతి యాదివసమునన్.

* ద్వితీయ చతుర్థాశ్వాసములు లభింపలేదు.

క. రాజమృగనాభిపరిమళ, రాజితకలితోపచందనరసయుతగంధ
భ్రాజితశాల్యోదనమును, భోజనచంగునకు మోదమునఁ బెట్టుటయున్.
క. అన్నంబు కమరుపలచుచు, నున్నది భోజనముసేయ నొల్లఁ డనుచుఁ దా
నున్ననఁ దొలంగి వచ్చిన, నన్నరపతి కారణంబు నరయించుటయున్.
వ. శీతృపనక్షేత్రంబునం బండినధాన్యంబున నైనయన్నం బిది యన్నిలవు
శ్రేతనూమావృతం బగుటచేసి కమరుపలచెని నిర్ణయించుకొని యని కొని
యాడి వాని భోజనచంగుంగా నిశ్చయించి. ౧౭
గీ. బిచ్చ గలుగుదాని నొక్కతెఁ జందన, మాల్యవస్త్రముఖసముల
జెలువు మీఱుకట్ల చేసి వారిచంగు, పాలనుంచుమనుచుఁ బంచుటయును.
వ. అది దగ్గఱిన నాసుభగుండు దానిమేనఁ బలు మేఁకగడుపు వలపుటయు ను
నాక్షణంబ. ౧౮
గీ. ముక్కుమూసికొనుచు మునుకొని రోయుచుఁ, జాల నేవపడుచుఁ జయ్యనిగ్గ
యిట్టిదుష్టగంధ మెందును గానము, వెదకి యునిన మనుజపతియుఁ జెలంగి.
వ. ఆదాసిం బిలిపించి యిట్టికంపు వచ్చుటకుం గారణం బేమి యని యడిగించి.
గీ. జనని కనుచిన నత్యంతదుర్గంధమున, గోతె నటిమొక్క మేఁకచ దగ్గఱిచిపెరుఁగు
దుఃఖేఁగివా(ఁడదిదొఱఁ)గుటయిట్టి పుట్టి,యది పుడతని వారి చంగుఁ దనినలించె
క. సంగతవస్త్రాస్తరణో, త్తుంగంబగు పాన్పు మీఁదయముతోనిడి చయ్యా
చంగు శయనింపఁబనిచిన, నంగం బౌశయ్యఁ జేర్చి యాక్షణమాత్రన్. ౧౯
క. ఒకలోస్త నచుచు వాఁ డెలుఁగ, గడురఁగ నాపోవ్రముసు రయం బున నాయి
ల్వాపలి చనుదేర భూపతి,యనుగుచు నాశ్చర్యమందియుంగ నునయఁగాఁ.
వ. ఏడుపఱుపులక్రింద నున్నవెండ్రుక యొత్తిన, ౨౦
క. ఒకల వలయంబులాంఘన, మదరఁగ నొకరోమ మొత్తి యదుణచ్ఛవినే
ర్పటి యునికి నూప వచ్చెరు,వటి చయ్యాచంగుఁడనుచుఁ బ్రస్తుతిచేసెన్.
క. ఈవిధమున నతిస్వర్థుఁ డా, మూవురయంతరము వరసి మోదంబున సం
భావించి యిష్టధనములు, భావ ముబర నిచ్చుటయును బరమప్రీతిన్. ౨౨
వ. భోగపరాయణులై యానగరంబుననుండి రంత నక్కడ ౨౩
క. తపయోగము మానినఁ దపశ్శరుఁడు భార్యయును దానుఁ జాల నియతిగాను
ననళనదీనాభఫలతం, దనువు దొరఁగి సురనికేతనంబున కరిగెన్. ౨౪

వ. అని కథ చెప్పి యామునిగురుఁడు జనకుమారుణ్ణి యిట్లని యడిగెను. ౨౭

సీ. ప్రకటంబుగా నేమఘములపుల క్రిందట సుస్నాత్ని జేసిన యుత్తినట్టి
యుర్వింతభోగి శయ్యాపదంగః జొందను కమలంబుఁ బట్టినకేతిలయునును
మేలుఁ గీసు నెఱుఁగఁజాలెడునట్టి శక్తులుగాని మెంతయు సుఖులుగారు
గాన భోజనచంగ కామినీ సంగుల యోగవిఘ్నంబున నైనయునుఁ
దల్లిదండ్రులు గడచిన శక్తులైనను, పొందు సలిన నద్యృష్యుఁ డై భూజమునకు
దీని శెకాసించెడిగిన వెంటనరిగి, బలమునిరాజఁగఁబట్టి భూపాలసుతుఁడు.

వ. మఱియుఁ జనఁ దొడఁగిన నింక నొక్కకథ వినుమని వేతాళుం డిట్లనియె.

— (౮) జ్ఞానవిజ్ఞానశూరులకథ —

సీ. సురపురిజయిని నాఁ బరఁగునుజ్జయిని యను న్యుగ్యసేనుం డను భూవిభునకుఁ
జాల నిష్టుండు హారిస్వామి యన్వపుండు వినుతచరిత్రుఁడై యొనుపునొందు
నతనికి వేదవేదాంగపారగుఁడు దేవస్వామి యనియెడు వరసుతుండు
భువనసమ్మత యనఁ బొల్చు సోమప్రభ యనుకన్యయును గల్గె రామ్యగాత్రి
జ్ఞాని కొండెను నన్ను విజ్ఞాని కొండె, నధిక శూరున కొండె నీ మన్యనొల్ల
నిదియ నిశ్చయమనుటయు నిచ్చయలర, నతఁడు నట్టులచేసెదనని చెనంతి.

మ. అవసరంబు దగురాజ శత్రుసమూహ నేతెంచినం జాను మా
ర్గానఁగా నొకర పుణ్యసేనమును తేంద్రుం డాహారిస్వామి న
జ్జననాథాగ్రణిపాలికిం బనుప నుత్సాహంబుతో నేగి యో
యుసకార్యంబు ఘటింపఁజేసి పురికై యేతేరఁగా నయ్యెడన్. ౨౯

క. (శ్రీ)స దనసమభావుఁడు, భూనందితుఁ డొక్క విప్రపుత్రుఁడు నాకు
న్నీనందన నిమ్మని సుఖ, నానందచరితుని నతని వర్ణి నడిగినన్. ౩౦

క. జ్ఞానివో శూరుండవో విజ్ఞానివో నాతనయ యిట్టిచందము వానిం
గాని వరియింప దని విజ్ఞాని నని పరీక్ష నేర్పునఁగఁ జెప్పుటయున్. ౩౧

క. ప్రమదంబునొంది విప్రో, త్తము నాసుత నీకు నిచ్చెద న్నేఁటికి న
ప్తమ మగుదినసమున వివాహము చేసెద ననుచు నిశ్చయంబుగఁ బలికెన్

గీ. సదభులబ్జాని రెయిని రుంథు సదనమునకు, వచ్చుటయుఁ గన్నతల్లి భావంబెలర్పఁ
దనయ నిచ్చితి నేఁడువదినమునందు, నీకుఁ బెండ్లిచేసెద నని నిశ్చయించె.

క. అతనిసుతుఁ డొక్కఁ డొకఁడొక, సుతుఁ బ్రమదమున జనిన నతనిఁ గని సాహసబలా
న్వితుఁడౌ విక్రమసుతుఁడు న,న్నుతిచరితా నాకు నీయనుజ నిమ్మనెనన్.
క. జ్ఞానివో శూరుండవో వి,జ్ఞానివొ నాయనుజ యుక్తిచెప్పెదము వానిం
గాని వరియింప దన్నను, నే నట శూరుండ ననుచు నెంతయు గడఁకన్.
వ. ధనుర్విద్యాకౌశలంబును మల్లవిద్యాపాటవంబుఁ బ్రకటించిన. ౩౮
క. ప్రమదంబునొంది విప్రో,త్తము నాయనుజాత నిచ్చెద న్నేఁటికి న
స్తమయమగు దివసమున వివా,హము చేసెద ననుచు నిశ్చయంబుగఁ బలికెన్.
వ. ఇవ్విధంబున బ్రతిజ్ఞానిశ్చయంబులు చేసికొని హరిస్వామియు దేవస్వామి
యు సదనంబునకు వచ్చి యొండొరువులతోడం దమతమ నిశ్చయంబులు
చెప్పిరి కన్యతల్లి నాఁటివివాహదినంబునకు వలయుపదార్థంబు లొనరించి రంత.
క. జ్ఞానియు శూరుండును వి,జ్ఞానియు నాలగ్నవేళ సంభ్రమ మెసఁగం
గా నరుగుదెంచి రత్తఱిఁ, గానఁబడక పోయె విప్రకన్య యరుదుగన్. ౩౯
ఉ. దానికిఁ దల్లిదండ్రి వసుధామరవర్యులు జ్ఞానిఁ జూచి యే
మైనది నాతనూజ యని యడ్గిన నంతయు స్వదృష్టి కెక్కఁగా
దానవుఁ డొక్కఁ డింతిఁగొని తద్దయు వేఁకను వింధ్యభూమిభృ
త్కాననభూమిసొచ్చె ననఁగా విని యెంతయు సంభ్రమంబునన్. ౪౦
మ. తెలివార న్వెసనేగుచే రొకటి యావిజ్ఞాని గావింప సు
స్థిరశౌర్యం బెసఁగంగ శూరవరుఁ డాతేరెక్కి వింధ్యావనీ
ధరకాంతారము సొచ్చి యుగ్రగతి నాదైత్యేంద్రునిం దాఁకి తీ
వ్రశరాణంబుల వానిఁ ద్రుంచి వడి నాకన్యామణిం దెచ్చినన్. ౪౧
గీ. తరముముదమందిపుత్త్రికఁ గౌఁగిలించి, తగినపెండ్లికొడుకులమువురఁ గాంచి
మువ్వురునునుపకారులిమువురయందుఁ, దగినవరుఁ డెవ్వఁ డని చింతఁ దగిలియుండె.
క. అని కథ చెప్పి నరేంద్రా, ఘనులామువురందు విప్రకన్యావరణం
బున కెవ్వఁ డర్హుఁ డనుటయు, జననాయకుఁ డిట్టులనియె సరసత మెఱయన్.
ఉ. ఆరసి జ్ఞానదృష్టిఁ గమలాసన యున్నదిఁ జెప్పినాతఁడుం
దేరు ఘటించినాతఁడు మదిం బరికింపఁగఁ గన్యరాకకుం
గారణమాత్రముల్ దనుజఘస్మరుఁడై వరవర్తిఁ దెచ్చె నే
ర్పారఁగఁ గాన శూరుఁడె మహార్హుఁడు కన్యవరింప నావుడున్. ౪౨
క. ఘనవరయమున భేతాళుఁడు, చని తరువెక్కుటయు వెంటఁజని పతి మగుడం
గొని తేరఁగ నింకొకకథ, వినుమని యాతనికి వింతవేడుక దనరన్. ౪౩